Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

**విలేకరులు కావలెను**

సత్య మేవ జయతే తెలుగు దినపత్రికలో పనిచేయుటకువిలేకరులు కావలెను..వికారాబాద్.జిల్లా వ్యాప్తంగా వికారాబాద్ మండలం దారుర్, పరిగి, నియోజకవర్గం. పూడూర్. నవాబ్ పేట్. మర్పల్లి. కొడంగల్. కోట్ పల్లి. బంటారం.తాండూర్. నియోజకవర్గం. ప్రతి మండలంలో పనిచేయుటకు యువతి యువకులు కావలెను. కొత్త వారికీ మరియు. అనుభవం ఉన్న వారికీ అవకాశం ఇవ్వబడును. టైమ్ పాస్ కోసం ఫోన్ చేయవద్దు.. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్.

1.జె. భాస్కర్. సత్యమేవ జయతే తెలుగు దినపత్రిక మేనేజింగ్ డైరెక్టర్.

2.వికారాబాద్ జిల్లా. స్టాఫ్ రిపోర్టర్ కిందొడ్డి. అంజయ్య ఫోన్ నెంబర్ 9573042872...

సంపుటి : 01 సంచిక : 206 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ బుధవారం 20-08-2025 పేజీలు :12 వెల :2/-

హస్తిన రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి.. ఎన్డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా అధికార పార్టీ తమిళనాడుకు చెందిన సిపి రాధాకృష్ణన్ ను ప్రకటించింది. ఈ క్రమంలోనే.. ఇండియా కూటమి కీలక నిర్ణయం తీసకుంది.. తెలంగాణకు చెందిన సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి సుదర్శన్ రెడ్డి బరిలోకి దించనున్నట్లు ప్రకటించింది. దీంతో సెప్టెంబర్ 9న భారత 17వ ఉపరాష్ట్రపతి ఎన్నిక జరగనుంది. రం జరిగింది.. కానీ.. అనూహ్యంగా ఇండియా కూటమి అభ్యర్థిని రంగంలోకి దింపింది. అధికార విపక్ష పార్టీలు దక్షిణాది రాష్ట్రాల నుంచి తమ అభ్యర్ధులను ప్రకటించడంతో.. హస్తిన రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి.. ఎన్డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా అధికార పార్టీ తమిళనాడుకు చెందిన సిపి రాధాకృష్ణన్ ను ప్రకటించింది. ఈ క్రమంలోనే.. ఇండియా కూటమి కీలక నిర్ణయం తీసకుంది.. తెలంగాణకు చెందిన సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి సుదర్శన్ రెడ్డి బరిలోకి దించనున్నట్లు ప్రకటించింది. దీంతో సెప్టెంబర్ 9న భారత 17వ ఉపరాష్ట్రపతి ఎన్నిక జరగనుంది.

# ఎవరి వ్యూహం వారిదే..

## ఇండియా కూటమి వ్యూహం అదేనా..





- వ్యూహాత్మకంగా తెలుగు వ్యక్తి ఎంపిక..
- ఎవరి వ్యూహం వారిదే..
- చంద్రబాబుతో సాన్నిహిత్యం..
- ఎన్డీఏకు మద్దతు ప్రకటించిన టీడీపీ-జనసేన
- సెప్టెంబర్ 9న భారత 17వ ఉపరాష్ట్రపతి ఎన్నిక..

బీజేపీ పార్లమెంటరీ సమావేశం అనంతరం ఎన్డీఏ తమ అభ్యర్థిని ప్రకటించింది. బీజేపీ సీనియర్ నేత.. మహారాష్ట్ర గవర్నర్, ఆర్ఎస్ఎస్ భావజాలం గల సీపీ రాధాకృష్ణన్ ను ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా ప్రకటించింది. కాగా.. ఉప రాష్ట్రపతి ఎన్నిక అభ్యర్థి ఎంపిక విషయంలో విపక్షాలు వ్యూహాత్మకంగా వ్యవహరించాయి. రాజకీయాలకు సంబంధం లేని సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి సుదర్శన్ రెడ్డిని ఇండి కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా ప్రకటించింది. ఈ ప్రకటనని అస్థిరపరిచేందుకు.. అలాగే.. ఇతర ప్రాంతీయ పార్టీలను ఇరుకున పెట్టడానికి తీసుకున్న చర్యగా కనిపిస్తుంది.. ఎన్డీఏ ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా సిపి రాధాకృష్ణన్ దక్షిణాది రాష్ట్రం తమిళ నాడు నుంచి ఎంపికైన తరువాత.. ఇండియా కూటమి అభ్యర్థి ఎక్కడి నుంచి ఎంపిక చేస్తారనేది.. ఉత్కంఠగా మారింది. ఈ క్రమంలో మరో తమిళుడికి

మిగితా 2లో

# టెక్నాలజీని అన్ని విధాలుగా ఉపయోగించుకోవాలి



**అమరావతి:** సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు అని దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ అన్నారని సిఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. గతంలో వెలుగు అనే కార్యక్రమాన్ని తీసుకొచ్చామని అన్నారు. ఈ సందర్భంగా సిఎం మీడియాతో మాట్లాడుతూ.. పేదరిక నిర్మూలనే లక్ష్యంగా వెలుగు కార్యక్రమం నడిచిందని అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల్లో భారత్ 4 వ స్థానానికి వచ్చిందని తెలియజేశారు. రాబోయే రోజుల్లో ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో 3వ స్థానానికి రానుందని, చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా 64 లక్షల మందికి పెన్షన్లు అందిస్తున్నామని అన్నారు. ప్రతీ ఏడాది రైతులకు రూ. 20 వేలు చొప్పున పెట్టుబడి సహాయం చేస్తున్నామని, కుటుంబంలో ఎంత మందికి పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం ఇస్తున్నామని పేర్కొన్నారు. ఆడబిడ్డలకు ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నామని, ధరలు పెరిగాయని మళ్లీ కొందరు కట్టెల పొయ్యి వాడారని చెప్పారు. అందుకే మహిళ కోసం ఉచితంగా గ్యాస్

మిగితా 2లో

# మోదీ అంటే భయమా లేక భక్తా?..

- పార్లమెంట్‌లో బీఆర్ఎస్ ఎంపీలు పత్తా లేకుండా పోయారు
- తెలంగాణకు యూరియాను మోదీ అడ్డుకుంటున్నారన్న రేవంత్ రెడ్డి
- ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా కేంద్రం స్పందించడం లేదని ఆవేదన
- మోదీ భజనలో తెలంగాణ కేంద్ర మంత్రులు బిజీ అని విమర్శ



**హైదరాబాద్ :** తెలంగాణ రైతాంగం విషయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర స్థాయిలో ఆరోపించారు. రాష్ట్రానికి అవసరమైన యూరియా సరఫరాను ప్రధాని మోదీ ఉద్దేశపూర్వకంగానే అడ్డుకుంటున్నారని, ఇది తెలంగాణపై ఆయనకున్న వివక్షకు నిదర్శనమని విమర్శించారు. రాష్ట్ర రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని, సరిపడా యూరియాను పంపించాలని లేఖలు, విజ్ఞప్తుల రూపంలో ఎన్నిసార్లు కోరినా కేంద్రం నుంచి స్పందన రావడం లేదని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ ఈ మొండి వైఖరిని తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు పార్లమెంటులో గట్టిగా

మిగితా 2లో



# సింధు జలాల ఒప్పందం

- నెహ్రూపై మరోసారి విరుచుకుపడ్డ ప్రధాని మోదీ
- సింధు జలాల ఒప్పందం నెహ్రూ చేసిన చారిత్రక తప్పిదం అన్న ప్రధాని మోదీ
- దేశాన్ని నెహ్రూ రెండుసార్లు విభజించారని తీవ్ర విమర్శలు ఒప్పందం వల్ల రైతులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆరోపణ మోదీ వ్యాఖ్యలను
- తీవ్రంగా ఖండించిన ప్రియాంక గాంధీ గతాన్ని వదిలి ప్రస్తుత సమస్యలపై మాట్లాడాలని కాంగ్రెస్ డిమాండ్

**న్యూఢిల్లీ :** భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మరోసారి తీవ్ర విమర్శలు గుప్పించారు. సింధు నదీ జలాల ఒప్పందం విషయంలో నెహ్రూ చారిత్రక తప్పిదానికి పాల్పడ్డారని, తద్వారా దేశ రైతాంగానికి తీరని అన్యాయం చేశారని ఆరోపించారు. మంగళవారం జరిగిన ఎన్డీఏ పార్లమెంటరీ సమావేశంలో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. పార్లమెంట్ లైబ్రరీ భవనంలో జరిగిన ఈ సమావేశంలో మోదీ మాట్లాడుతూ, "నెహ్రూ దేశాన్ని ఒకసారి కాదు, రెండుసార్లు విభజించారు. మొదట రాడ్‌క్లిఫ్ లైన్‌తో, ఆ తర్వాత సింధు జలాల ఒప్పందంతో దేశానికి నష్టం చేకూర్చారు" అని వ్యాఖ్యానించారు. ఈ ఒప్పందం కింద సింధు నది జలాల్లో 80 శాతం నీటిని పాకిస్థాన్‌కు ధారాదత్తం చేశారని ఆయన మండిపడ్డారు. ఆ తర్వాత తన కార్యదర్శి వద్ద ఈ ఒప్పందం వల్ల ఎలాంటి ప్రయోజనం కలగలేదని నెహ్రూ స్వయంగా తన తప్పును అంగీకరించారని మోదీ తెలిపారు. ఈ ఒప్పందం పూర్తిగా రైతు వ్యతిరేకమని ఆయన

మిగితా 2లో

# శాంతి చర్చల్లో కీలక ముందడుగు.. పుతిన్, జెలెన్‌స్కీ మీటింగ్‌కు ట్రంప్ యత్నం!

- పుతిన్, జెలెన్‌స్కీ మధ్య భేటీకి ట్రంప్ చొరవ
- రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు నేరుగా ఫోన్ చేసిన ట్రంప్
- నాలుగేళ్లుగా సాగుతున్న యుద్ధానికి ముగింపు దిశగా తొలి అడుగు
- వైట్‌హౌస్‌లో ఐరోపా నేతలతో ట్రంప్ కీలక సమావేశం
- ఇద్దరి భేటీ తర్వాత త్రైపాక్షిక సమావేశానికి ప్రణాళిక
- ట్రంప్‌తో 40 నిమిషాల పాటు మాట్లాడినట్లు క్రెమ్లిన్ వెల్లడి



2

# భారత్‌కు చైనా గుడ్ న్యూస్.. ఎరువుల సరఫరాకు గ్రీన్ సిగ్నల్!



2లో

- ఏడాదిగా నిలిచిపోయిన ఎగుమతులపై కీలక హామీ
- రేర్ ఎర్త్ మినరల్స్, టన్నెల్ బోరింగ్ మెషీన్ల సరఫరాకు కూడా అంగీకారం
- విదేశాంగ మంత్రి జైశంకర్‌తో భేటీలో స్పష్టం చేసిన చైనా మంత్రి వాంగ్ యీ
- అమెరికా విధానాల వల్లే రెండు దేశాలు దగ్గరవుతున్నాయన్న విశ్లేషణలు
- సరిహద్దు అంశాలపై జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ ప్రత్యేక చర్చలు

## కిషన్ రెడ్డి, బండి సంజయ్‌పై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

# ఆగ్రహం

- తెలంగాణకు రావాల్సిన యూరియా వాటాను ఇవ్వడం లేదని విమర్శ
- యూరియాను తీసుకువచ్చే బాధ్యతను కేంద్రమంత్రులు తీసుకోవాలని డిమాండ్
- బీజేపీ, బీఆర్ఎస్ లోపాయికారి ఒప్పందంతో యూరియాను అడ్డుకుంటున్నాయని ఆరోపణ



2లో



2లో

# భారీ వర్షాలతో ముంబై అతలాకుతలం..

- మునిగిన రోడ్లు.. 250కిపైగా విమానాల ఆలస్యం ముంబై నగరాన్ని ముంచెత్తిన భారీ వర్షాలు
- నగరానికి రెడ్ అలర్ట్ జారీ చేసిన ఐఎండీ
- స్కూళ్లు, ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు ప్రకటన వందలాది విమానాల రాకపోకలు ఆలస్యం
- రైళ్ల సర్వీసులపై తీవ్ర ప్రభావం.. పలు రైళ్లు ఆలస్యం పలు ప్రాంతాలు నీట మునక

# ఎవరి వ్యూహం వారిదే..

అవకాశం ఇవ్వాలని.. రాజకీయాలతో సంబంధం లేని వ్యక్తికి ఇవ్వాలని ఇండియా కూటమిలో చర్చ జరిగింది. త్వరలో ఎన్నికలున్న తమిళనాడు, బీహార్, బెంగాల్ నుంచి అభ్యర్థిని ఎంపిక చేసే అవకాశాలను ఇండియా కూటమి నేతలు పరిశీలించారు..

ఈ క్రమంలోనే.. అందరి నుంచి అభిప్రాయాలను తీసుకుని.. వ్యూహాత్మకంగా వ్యవహరించింది ఇండియా కూటమి.. చివరకు.. ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా తెలుగు రాష్ట్రానికి చెందిన.. రాజకీయాలకు ఎటువంటి సంబంధం లేని వ్యక్తి జస్టిస్ బి సుదర్శన్ రెడ్డి(79) ని ఎంపిక చేసింది. సుదర్శన్ రెడ్డిని ఎంపిక చేయడంతోపాటు.. పలు పార్టీల మద్దతు కూడట్టేలా వ్యూహాత్మకంగా వ్యవహరించింది. ఎన్డీఏ కీలక భాగస్వామిగా ఉన్న టీడీపీ, న్యూట్రల్‌గా ఉన్న వైసీపీ, బిఆర్ఎస్, బీజేడీ పార్టీల మద్దతు కూడగట్టే ప్రయత్నం చేస్తోంది ఇండియా కూటమి.. సుదర్శన్ రెడ్డికి టిడిపితో సుదీర్ఘ కాలం అనుబంధం ఉంది. 1980, 1990లలో తన న్యాయవాద జీవితంలో, ఆయన అప్పటి టిడిపి ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడుతో సన్నిహితంగా ఉండేవారు. టిడిపికి న్యాయపరమైన, చట్టపరమైన విషయాలలో సుదర్శన్ రెడ్డి సాయం అందించారు. ఇలా ఉమ్మడి రాష్ట్రంలోని రాజకీయాలతో సుదర్శన్ రెడ్డికి సాన్నిహిత్యం ఉంది. సుదర్శన్ రెడ్డి ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా ప్రకటించడంతో ఎన్డీఏ మిత్రపక్షమైన చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని టీడీపీ ఇప్పుడు క్లిష్ట పరిస్థితిని ఎదుర్కోవాల్సి ఉంటుంది. టీడీపీ రాధాకృష్ణన్‌కు మద్దతు ఇచ్చినప్పటికీ, సుదర్శన్ రెడ్డికి పార్టీతో చారిత్రాత్మక సంబంధం కారణంగా టీడీపీ ఎలా వ్యవహరిస్తుందనేది చర్చనీయాంశంగా మారింది. మరోపక్క సుదర్శన్ రెడ్డికి మద్దతు కూడగట్టడానికి కాంగ్రెస్ ఇతర ప్రతిపక్ష పార్టీలు ఇప్పటికే , వంటి తటస్థ పార్టీలతో పాటుని సంప్రదిస్తున్నట్లు సమాచారం.. ఇప్పటికే టీడీపీ – జనసేన ఎన్డీఏ అభ్యర్థి సిపి రాధాకృష్ణన్‌కు అధికారికంగా మద్దతు ప్రకటించాయి.. వైసీపీ అధినేత జగన్‌తో రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడారు. బిఆర్ఎస్ తమ నిర్ణయాన్ని కేసీఆర్ కి వదిలేసింది. తెలుగు రాష్ట్రాల్లో రెడ్డి సామాజిక వర్గం కీలకం కావడం, వెంకయ్య నాయుడు తర్వాత మరో తెలుగు వాడికి ఉప రాష్ట్రపతి అయ్యే అవకాశం దక్కినట్లుగా కాంగ్రెస్ తోపాటు.. పలు ప్రతిపక్షాలు చెబుతున్న నేపథ్యంలో తెలుగు రాష్ట్రాల ఎంపీలు ఎవరివైపు మొగ్గు చూపుతారనేది వేచిచూడాల్సి ఉంది.

**జస్టిస్ సుదర్శన్ రెడ్డి**

జస్టిస్ సుదర్శన్‌రెడ్డి స్వస్థలం తెలంగాణ రాష్ట్రం రంగారెడ్డి జిల్లా ఆకుల మైలారం.. వ్యవసాయ కుటుంబంలో జన్మించారు.. ఉస్మానియా యూనివర్సిటీలో(1971లో) చదివారు. 1993లో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2005లో గౌహతి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పదవీ బాధ్యతలు చేపట్టారు. 2007 జనవరి 12న సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. నాలుగున్నరేళ్లు సుప్రీం కోర్టులో పని చేశారు. రిటైర్డ్ అయ్యాక.. గోవాకు మొట్టమొదటి లోకాయుక్త చైర్మన్‌గా పని చేశారు. 2024 డిసెంబర్‌లో హైదరాబాద్ అంతర్జాతీయ ఆర్బిట్రేషన్ మీడియేషన్ సెంటర్ శాశ్వత ట్రస్టీగా బాధ్యతలు చేపట్టారు. 17వ భారత ఉపరాష్ట్రపతి ఎన్నిక పోలింగ్ సెప్టెంబర్ 9న జరగనుంది.. అదే రోజు ఫలితాలు వెలువడనున్నాయి.. ఇప్పటికే ఆగస్టు 7 న కేంద్ర ఎన్నికల సంఘం ఉపరాష్ట్రపతి ఎన్నిక నోటిఫికేషన్ జారి చేసింది.

ఆగస్టు 21వరకు నామినేషన్ దాఖలుకు అవకాశం ఉంది.. ఆగస్టు 22 నామినేషన్ల పరిశీలన, ఆగస్టు 25 నామినేషన్ల ఉపసంహరణ గడువుగా ప్రకటించారు. సెప్టెంబర్ 9న పార్లమెంట్‌లో ఉదయం 10 నుంచి సాయంత్రం 5 వరకు రహస్య బ్యాలెట్ విధానంలో పోలింగ్ జరుగుతుంది.. అదే రోజు ఫలితాలు వెలువడనున్నాయి

# టెక్నాలజీని అన్ని విధాలుగా ఉపయోగించుకోవాలి

సిలిండర్లు అందిస్తున్నామని, టెక్నాలజీని అన్ని విధాలుగా ఉపయోగించుకోవాలని చంద్రబాబు సూచించారు. ఆనాడు విజన్ 2020 లో అన్నానని, తాను ఆ రోజు ఏం చెప్పానో ఇప్పుడు అది జరుగుతోందని అన్నారు. ఇప్పుడు విజన్ 2047 అంటున్నానని, 2047 పెద్ద దూరం లేదని, 22 ఏళ్లు మాత్రమే ఉందని తెలిపారు. ఒకప్పుడు తాను సెల్ ఫోన్ అంటే చాలా మంది ఎగతాళి చేశారని, ఇప్పుడు సెల్ ఫోన్ లేకపోతే ఉండలేని పరిస్థితి ఏర్పడిందని చంద్రబాబు స్పష్టం చేశారు.

# మోదీ అంటే భయమా లేక భక్తా?..

ఎండగట్టారని ఆయన ప్రశంసించారు. ఈ విషయంలో తెలంగాణ ఎంపీలకు మద్దతుగా నిలిచి, రైతుల పక్షాన గొంతు విప్పిన ఎంపీ ప్రియాంక గాంధీకి ఆయన 'ఎక్స్' వేదికగా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రం నుంచి కేంద్రంలో మంత్రులుగా ఉన్న కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లపైనా రేవంత్ రెడ్డి విమర్శలు గుప్పించారు. రాష్ట్ర రైతాంగానికి అండగా నిలవాల్సిన వారు, తమ బాధ్యతను మరిచి కేవలం మోదీ భజనకే పరిమితమయ్యారని దుయ్యబట్టారు. మరోవైపు, బీఆర్ఎస్ ఎంపీల తీరుపైనా ఆయన వ్యంగ్యాస్త్రాలు సంధించారు. "గల్లీలో లొల్లి చేసే బీఆర్ఎస్ నేతలు, ఢిల్లీలో రైతుల సమస్యలపై మోదీని ప్రశ్నించడానికి ఎందుకు ముందుకు రావడం లేదు? మోదీ అంటే భయమా లేక భక్తా?" అని సీఎం నిలదీశారు.

రైతుల కోసం కేంద్రంపై ఒత్తిడి తేవాల్సిన సమయంలో పార్లమెంటులో బీఆర్ఎస్ ఎంపీలు కనిపించకుండా పోయారని ఆయన ఎద్దేవా చేశారు. సమస్యలు పరిష్కరించే శక్తి ఉన్నా మోడీ, కిషన్ రెడ్డి అడ్డుపడుతున్నారని అన్నారు. ఈ సందర్భంగా రవీంద్రభారతిలో వేదికగా సిఎం మీడియాతో మాట్లాడుతూ.. ప్రాదిపదికన రిజర్వేషన్లకు తావులేదని రాజ్యాంగంలోనే ప్రొవిజన్ ఉందని, బిసి రిజర్వేషన్లలో మత ప్రాదికన రిజర్వేషన్లు ఉంటే చూపాలని సూచించారు. అబద్ధాలతో బడుగు, బలహీన వర్గాలకు అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. గుజరాత్ లో ముస్లింలకు బిసి రిజర్వేషన్లను మోడీ తొలగించగలరా అని ప్రశ్నించారు. ముస్లిం వెనుకబడిన వర్గాలకు రాష్ట్రంలోనూ బిసి రిజర్వేషన్లు ఉన్నాయని అన్నారు. ముస్లిం ముసుగుతో బహుజనులకు అన్యాయం చేయాలని చూస్తున్నారని రేవంత్ రెడ్డి ధ్వజమెత్తారు.

# సింధు జలాల ఒప్పందం

అభివర్ణించారు. రాజ్యాంగం కల్పించిన వాక్ స్వాతంత్ర్యపు హక్కును కాలరాసేందుకు నెహ్రూ హయాంలో రాజ్యాంగ సవరణ చేశారని మోదీ మండిపడ్డారు. ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతో 42వ రాజ్యాంగ సవరణ ద్వారా నియోజకవర్గాల సంఖ్యను పెంచారని విమర్శించారు. వెనుకబడిన వర్గాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ కృషి చేయలేదని, తమ ప్రభుత్వం వచ్చాకే వారి అభివృద్ధి మొదలైందని అన్నారు. ఎన్డీయే హయాంలో దేశం మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగే దిశగా అడుగులు వేస్తోందని అన్నారు.

**నెహ్రూను నిందించడం అలవాటుగా మారింది: ప్రియాంక**

ప్రధాని మోదీ వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీ తీవ్రంగా స్పందించారు. 11 ఏళ్లుగా అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం, తమ బాధ్యతల నుంచి తప్పించుకోవడానికే పదేపదే నెహ్రూను నిందిస్తోందని ఆమె విమర్శించారు. "గతాన్ని పదేపదే తవ్వడం మానేసి, వర్తమానంలో జరుగుతున్న విషయాలపై సమాధానం చెప్పాలి. ఓట్ల దొంగతనం ఆరోపణలపై ఎందుకు మౌనంగా ఉన్నారు? ప్రజలకు జవాబుదారీగా ఉండాలి" అని పార్లమెంట్ వెలుపల మీడియాతో మాట్లాడుతూ ప్రియాంక డిమాండ్ చేశారు. ఉపరాష్ట్రపతి పవికి పదవికి జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామా చేశాక.. ఆ పదవిలో ఎవరు భర్తీ చేస్తారన విషయంలో ఆసక్తి నెలకొంది. తాజాగా ఎన్డిఎ.. మహారాష్ట్ర గవర్నర్‌గా పని చేస్తున్న సిపి రాధాకృష్ణన్‌ను తమ ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా ప్రకటించింది.

అయితే తాజాగా ప్రధాని మోదీ (%ూవీ వీశీ౧ఱ%) రాధాకృష్ణను ఉప రాష్ట్రపతిగా చేసేందుకు ప్రతిపక్షాలు మద్ధతు ఇవ్వాలని కోరారు. ఎన్నిక లేకుండా ఉప రాష్ట్రపతిని ఏకగ్రీవంగా ఎంపిక చేసేందుకు అన్ని ప్రతిపక్షపార్టీలు సహకరించాలని మోదీ కోరికనట్లు కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు వెల్లడించారు. పార్లమెంట్‌లోని బాలయోగి ఆడిటోరియంలో ఎన్డిఎ ఎంపిల సమావేశం జరిగింది. ఉపరాష్ట్రపతి అభ్యర్థి సిపి రాధాకృష్ణన్‌ను మ్గోదీ ఎంపిలకు పరిచయం చేశారు. ఆనంతరం ఆయనను ప్రధాని, కేంద్ర మంత్రలు సన్మానించారు.

# కిషన్ రెడ్డి, బండి సంజయ్‌పై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆగ్రహం

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అప్రతిష్ఠపాలు చేసేందుకు బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు కుట్రలు పన్నుతున్నాయని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ విమర్శించారు. తెలంగాణకు రావాల్సిన యూరియా వాటాను కేంద్ర ప్రభుత్వం ఇవ్వడం లేదని ఆయన ఆరోపించారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ యూరియాను రాష్ట్రానికి తీసుకువచ్చే బాధ్యత తీసుకోవాలని డిమాండ్ చేశారు. యూరియా కోసం రైతులు ఇక్కడ ఆందోళన చేస్తుంటే కిషన్ రెడ్డి ఢిల్లీలో నిద్రపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ విషయంలో కిషన్ రెడ్డి, బండి సంజయ్ వ్యవహరిస్తున్న తీరు సరికాదని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు యూరియా కోసం కేంద్రానికి లేఖలు రాశారని గుర్తు చేశారు. బీజేపీ, బీఆర్ఎస్ లు లోపాయికారి ఒప్పందంతో యూరియాను అడ్డుకుంటున్నాయని ఆరోపించారు. రాష్ట్రానికి రావాల్సిన యూరియాను కేంద్రం తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా మహేశ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ..యూరియా కోసం రైతులు ఆందోళన చేస్తుంటే బిజెపి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఢిల్లీలో ఉన్నారని విమర్శించారు. కిషన్ రెడ్డి బండి సంజయ్ కి ఇది మంచి పద్ధతి కాదని సూచించారు. యూరియా కోసం (%ఖీశీ బఙ౧ఱ%) సిఎం రేవంత్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు కేంద్రానికి లేఖ రాశారని తెలియజేశారు. బిజెపి, బిఆర్ఎస్ లో లోపాకారి ఒప్పందంతో యూరియాను అడ్డుకుంటున్నాయని, కాంగ్రెస్ అబాసుపాలు చేయాలని బిజెపి, బిఆర్ఎస్ కుట్రలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రజాస్వామ్యంలో ఇది మంచి పద్ధతి కాదని మహేశ్ కుమార్ గౌడ్ హెచ్చరించారు.

# శాంతి చర్చల్లో కీలక ముందడుగు.. పుతిన్, జెలెన్‌స్కీ మీటింగ్‌కు ట్రంప్ యత్నం!

రష్యా, ఉక్రెయిన్ మధ్య కొనసాగుతున్న భీకర యుద్ధానికి ముగింపు పలికే దిశగా కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇరు దేశాల అధ్యక్షులు వ్లాదిమిర్ పుతిన్, వొలోదిమిర్ జెలెన్‌స్కీ మధ్య ముఖాముఖి సమావేశం ఏర్పాటు చేసేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చొరవ తీసుకున్నారు.

ఇది శాంతి దిశగా వేసిన చాలా మంచి, తొలి అడుగు అని ఆయన అభివర్ణించారు. నిన్న వైట్‌హౌస్‌లో ఐరోపా దేశాల అధినేతలు, నాటో అధికారులతో జరిగిన ఉన్నత స్థాయి సమావేశం అనంతరం ట్రంప్ ఈ సంచలన విషయాన్ని వెల్లడించారు. ఈ భేటీలో ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్, ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీ, బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్, జర్మన్ చాన్సలర్ ఫ్రెడరిక్ మెర్జ్, యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయెన్, నాటో సెక్రటరీ జనరల్ మార్క్ రుట్టే తదితరులు పాల్గొన్నారు. ఉక్రెయిన్‌కు భద్రతా హామీలపై ప్రధానంగా చర్చించినట్లు తెలిసింది.

ఈ సమావేశం ముగిసిన వెంటనే తాను నేరుగా పుతిన్‌కు ఫోన్ చేసినట్లు ట్రంప్ తన ట్రూత్ సోషల్ ఖాతాలో తెలిపారు. "నేను అధ్యక్షుడు పుతిన్‌కు ఫోన్ చేశాను. పుతిన్, జెలెన్‌స్కీ మధ్య ఒక సమావేశానికి ఏర్పాట్లు ప్రారంభించాం. ఆ సమావేశం జరిగిన తర్వాత, ఇద్దరు అధ్యక్షులతో పాటు నేను కూడా పాల్గొనే త్రైపాక్షిక సమావేశం ఉంటుంది" అని ఆయన పేర్కొన్నారు. ఈ భేటీకి సంబంధించిన ఏర్పాట్లను ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, విదేశాంగ మంత్రి మార్కో రూబియో, ప్రత్యేక ప్రతినిధి స్టీవ్ విట్కాఫ్ మాస్కో, కీవ్‌లతో కలిసి పర్యవేక్షిస్తున్నారని ట్రంప్ వివరించారు. మరోవైపు, ట్రంప్‌తో పుతిన్ 40 నిమిషాల పాటు ఫోన్‌లో మాట్లాడినట్లు క్రెమ్లిన్ వర్గాలు ధ్రువీకరించాయి. రష్యా, ఉక్రెయిన్ ప్రతినిధుల మధ్య ప్రత్యక్ష చర్చలు కొనసాగించేందుకు ఇద్దరు నేతలు అంగీకరించినట్లు రష్యా వార్తా సంస్థలు తెలిపాయి. ఉక్రెయిన్ సంక్షోభంపై నిరంతరం సంప్రదింపులు జరపాలని కూడా వారు నిర్ణయించుకున్నారు.

# భారీ వర్షాలతో ముంబై అతలాకుతలం..

**ముంబై :** దేశ ఆర్థిక రాజధాని ముంబైని భారీ వర్షాలు ముంచెత్తాయి. ఈ తెల్లవారుజాము నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న కుండపోత వానలతో నగరం అతలాకుతలమైంది. జనజీవనం పూర్తిగా స్తంభించిపోగా, భారత వాతావరణ శాఖ (ఐఎండీ) ముంబై నగరానికి, శివారు ప్రాంతాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఈ నేపథ్యంలో బృహన్ ముంబై మున్సిపల్ కార్పొరేషన్ (బీఎంసీ) కీలక నిర్ణయం తీసుకుంది. అత్యవసర సేవలు మినహా అన్ని ప్రభుత్వ, సెమీ-ప్రభుత్వ, బీఎంసీ కార్యాలయాలకు నేడు సెలవు ప్రకటించింది. ప్రైవేట్ సంస్థలు కూడా తమ ఉద్యోగులకు వీలైనంత వరకు వర్క్ ఫ్రం హోం సదుపాయం కల్పించాలని, అనవసర ప్రయాణాలు చేయవద్దని బీఎంసీ గట్టిగా సూచించింది. భారీ వర్షాల కారణంగా ముంబైలోని పాఠశాలలు, కళాశాలలకు కూడా సెలవు ప్రకటించారు. భారీ వర్షాల ప్రభావం రవాణా వ్యవస్థపై తీవ్రంగా పడింది. సెంట్రల్ రైల్వే లైన్‌లో రైళ్లు 20 నుంచి 30 నిమిషాలకు పైగా ఆలస్యంగా నడుస్తున్నాయి. ముంబై విమానాశ్రయం నుంచి బయలుదేరాల్సిన 155 విమానాలు, నగరానికి రావాల్సిన 102 విమానాలు ఆలస్యమైనట్లు ఫ్లైట్ రాడార్ డేటా వెల్లడించింది. వర్షాల కారణంగా కార్యకలాపాలకు ఆటంకం కలుగుతోందని, విమానాల రాకపోకల్లో జాప్యం జరుగుతోందని ఇండిగో సంస్థ కూడా ఓ ప్రకటనలో తెలిపింది. నగరంలోని అనేక ప్రాంతాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. అంధేరి వెస్ట్‌లోని ఎస్వీ రోడ్డులో వాహనాల రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి.

సియాన్‌లోని గాంధీ మార్కెట్, దాదర్ టీటీ, ముంబై సెంట్రల్ వంటి ప్రాంతాల్లో రోడ్లు చెరువులను తలపిస్తున్నాయి. వసాయిలోని మిథాఘర్ ప్రాంతంలో వరద నీటిలో దాదాపు 200 నుంచి 400 మంది చిక్కుకున్నట్లు సమాచారం. నేటి ఉదయం 8 గంటలతో ముగిసిన 24 గంటల వ్యవధిలో విఖ్రోలిలో అత్యధికంగా 255.5 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కాగా, బైకుల్లాలో 241.0 మి.మీ., శాంతాక్రూజ్‌లో 238.2 మి.మీ. వర్షం కురిసింది.

# భారత్‌కు చైనా గుడ్ న్యూస్.. ఎరువుల సరఫరాకు గ్రీన్ సిగ్నల్!

భారత్-చైనా ద్వైపాక్షిక సంబంధాలలో కీలక పరిణామం చోటుచేసుకుంది. దాదాపు ఏడాది కాలంగా నిలిపివేసిన కీలకమైన వస్తువుల సరఫరాను పునరుద్ధరించేందుకు చైనా అంగీకరించింది. ముఖ్యంగా వ్యవసాయ రంగానికి అత్యంత అవసరమైన ఎరువులు, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు వాడే టన్నెల్ బోరింగ్ మెషీన్లు (టీబీఎం), ఆటోమొబైల్ రంగానికి అవసరమైన రేర్ ఎర్త్ మినరల్స్ ఎగుమతులను తిరిగి ప్రారంభించనున్నట్లు స్పష్టం చేసింది.

భారత్ పర్యటనలో ఉన్న చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ సోమవారం మన విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఈ హామీ ఇచ్చారు. గత నెలలో జైశంకర్ చైనా పర్యటనకు వెళ్లినప్పుడు యూరియా, ఎన్‌పీకే, డీఏపీ వంటి ఎరువులతో పాటు ఇతర కీలక వస్తువుల సరఫరా నిలిచిపోయిన విషయాన్ని లేవనెత్తారు. దీనికి సానుకూలంగా స్పందించిన చైనా, తాజాగా ఈ నిర్ణయం తీసుకోవడం ఇరు దేశాల మధ్య సంబంధాలు తిరిగి సాధారణ స్థితికి వస్తున్నాయనడానికి సంకేతంగా భావిస్తున్నారు. భారత్ తన ఎరువుల అవసరాల్లో దాదాపు 30 శాతం చైనా నుంచే దిగుమతి చేసుకుంటున్న నేపథ్యంలో ఈ పరిణామం మన దేశానికి ఎంతో ఊరటనిచ్చే అంశం.

ఈ భేటీలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనుసరిస్తున్న విధానాలపై పరోక్షంగా చర్చ జరిగినట్లు తెలుస్తోంది. వాషింగ్టన్ తీసుకుంటున్న నిర్ణయాలు భారత్, చైనా రెండింటినీ లక్ష్యంగా చేసుకుంటున్నాయని, ఈ అనిశ్చిత పరిస్థితులను ఎదుర్కోవాలంటే ఇరు దేశాలు పరస్పరం చర్చించుకుంటూ దగ్గరగా మెలగడం అవసరమని ఇరుపక్షాలు అభిప్రాయపడినట్లు సమాచారం.

అయితే, జైశంకర్-వాంగ్ యీ సమావేశంలో కేవలం వాణిజ్య అంశాలపైనే దృష్టి సారించారు. సరిహద్దు వివాదాల ప్రస్తావన రాలేదు. ఈ సున్నితమైన అంశంపై జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ నేడు చైనా ప్రత్యేక ప్రతినిధులతో చర్చలు జరపనున్నారు. 3,488 కిలోమీటర్ల వాస్తవాధీన రేఖ (ఎల్ఏసీ) వెంబడి బలగాల ఉపసంహరణే ఈ చర్చల్లో ప్రధాన అజెండాగా ఉండనుంది. తైవాన్ విషయంలో మాత్రం భారత్ వైఖరిలో ఎలాంటి మార్పు లేదని, కేవలం ఆర్థిక, సాంస్కృతిక సంబంధాల కోసమే దౌత్యపరమైన కార్యకలాపాలు కొనసాగిస్తున్నామని జైశంకర్ స్పష్టం చేశారు. ఈ సాయంత్రం చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో కూడా భేటీ కానున్నారు.

## ప్రతి పది మంది భారతీయ మహిళల్లో ఆరుగురు ప్రమాదంలో..!


# అనీమియా పెరుగుతుండడంపై నిపుణుల ఆందోళన..!

**ప్రపంచవ్యాప్తంగా అనీమియా పెద్ద సమస్యగా మారింది. ప్రత్యేకంగా భారతీయ మహిళల్లో ఈ సమస్య మరింత ఎక్కువగా కనిపిస్తోంది. నేషనల్ ఫ్యామిలీ అండ్ హెల్త్ సర్వే 2019-21 నివేదిక ప్రకారం.. 15-49 ఏళ్ల వయస్సున్న భారతీయ మహిళలలో సుమారు 57 శాతం అనీమియాతో బాధపడుతున్నారని తెలుస్తోంది. అంటే ప్రతి 10 మహిళల్లో 6 మంది ఈ సమస్యతో బాధపడుతున్నారు. గర్భిణుల్లో ఈ సంఖ్య సుమారు 52 శాతంగా ఉంది. అదేవిధంగా 15-19 ఏళ్ల యువతిలోనూ సగటున సగానికిపైగానే ఈ సమస్యతో బాధపడుతున్నట్లుగా గణాంకాలు పేర్కొంటున్నాయి.**

**అనీమియా అంటే ఏంటీ..?**

అనీమియా అంటే రక్తంలో హిమోగ్లోబిన్ తక్కువగా ఉండటం. హిమోగ్లోబిన్ మన శరీరంలోని ప్రతి భాగానికి ఆక్సిజన్‌ను పంపే ముఖ్యమైన ప్రోటీన్. హిమోగ్లోబిన్ తక్కువగా ఉంటే శరీరం అలసటగా, బలహీనంగా మారుతుంది. పనిలో ఆసక్తి తగ్గిపోతుంది. గర్భిణుల్లో అయితే ఇది గర్భస్రావం, తొందరపుట్టే ప్రమాదం పెరుగుతుంది. ఆరోగ్య నిపుణులు భారతీయ మహిళలలో అనీమియా చాలా సాధారణమై ఉందని, ఇది రోజురోజుకు పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనికి ప్రధాన కారణం ఐరన్ లోపమేనని పేర్కొంటున్నారు. జీవనశైలిలో వస్తున్న మార్పులు, దురాలవాట్లు, సామాజిక కారణాలు కూడా ఉంటాయని హెచ్చరిస్తున్నారు. సరైన ఆహారం తీసుకోవడం, వైద్యుల సూచనల మేరకు సప్లిమెంట్స్ తీసుకోవడం, అనీమియా గురించి సరైన అవగాహన ఉంటే సమస్యకు అడ్డుకట్ట వేయొచ్చని చెబుతున్నారు.





**అనీమియాపై ఉన్న అపోహలు.. వాస్తవాలు..**

అనీమియాపై ఉన్న అపోహలను తొలగించాలని వైద్యులు పేర్కొంటున్నారు. చాలామంది అనీమియా ఐరన్ కొరత వల్లే కలుగుతుందని అపోహ ఉన్నది. అయితే, అనీమియా అంటే ఐరన్ శరీరంలో ఐరన్ లెవల్స్ తగ్గిపోవడమేనని చాలామంది అనుకుంటారు. కానీ, ఇది పూర్తిగా నిజం కాదు. అనీమియా అంటే రక్తంలో హిమోగ్లోబిన్ తక్కువగా ఉండడం. ఐరన్ కొరత అనేది ప్రధాన కారణాల్లో ఒకటి. ఫోలిక్ ఆసిడ్, విటమిన్ 12 లాంటి పోషకాల కొరత కూడా కారణం అవుతుంది. అదేవిధంగా మలేరియా, తలసేమియా వంటి వ్యాధులూ సైతం అనీమియాకు దారి తీస్తాయి.

ఐరన్ కొరత వల్ల ఏర్పడే అనీమియా మొత్తం కేసుల్లో సుమారు 50 శాతమే అని అధ్యయనాలు సూచిస్తున్నాయి. మాంసహారులు కాకపోవడం వల్ల అనీమియా వచ్చే ప్రమాదం ఉంటుందనే అపోహ కూడా ఉంది. మాంసాహారంలో ఐరన్ ఎక్కువగా ఉండడంతో, మాంసాహారం తినని వారంతా తప్పనిసరిగా అనీమియా బారినపడుతుంటారని చాలామందిలో అభిప్రాయం ఉంది. ఇది పూర్తిగా నిజం కాదు. మాంసహారం తింటే ఐరన్ లభిస్తుంది. మాంసం, చేపలు తినని వారిలో లోపం ఖచ్చితంగా ఉంటుందని తరచుగా నమ్ముతారు. ఇందులో సగం మాత్రమే నిజం ఉంది. మాంసాహారం తినడం వల్ల అవసరాలు తీరుతాయి. కానీ శాకాహారులకు రక్తహీనత




ఖచ్చితంగా వస్తుందని కాదు. శాకాహారంతోనూ రక్తహీనతను తగ్గించొచ్చు, బజ్రా, రాగి, పప్పులు, సోయా, పచ్చి కూరగాయలు, బెల్లం, నువ్వులు, డ్రై ఫ్రూట్స్‌లో ఐరన్ పుష్కలంగా ఉంటుంది.అలాగే, రక్తంలో హిమోగ్లోబిన్ తక్కువగా ఉండడం వల్లే అనీమియా వస్తుందని మరో అపోహ సైతం ఉంది. ఇదేం పెద్ద సమస్య కాదని భావిస్తుంటారు. దాంతో అనీమియాను చాలా తక్కువగా అంచనా వేస్తుంటారు. కానీ, ఇలాంటి ఆలోచనలు పూర్తిగా తప్పని నిపుణులు పేర్కొంటున్నారు. అనీమియా శరీరంలో అలసట, తలనొప్పి, దృష్టి సమస్య, పనితీరు తగ్గడం తదితర సమస్యలకు కారణమవుతుంది. గర్భిణుల్లో దీని ప్రభావం మరింత తీవ్రంగా ఉంటుంది. బిడ్డ తక్కువ బరువుతో పుట్టే ప్రమాదం.. ముందస్తుగానే పిల్లలు జన్మించడం, ఇతర సమస్యలు వచ్చే అవకాశాలుంటాయి. అందుకే ఏదైనా స్థాయిలో అనీమియా ఉన్నట్లయితే వెంటనే గుర్తించి చికిత్స తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. అనీమియా పెరుగుతున్న ప్రమాదాన్ని దృష్టిలో ఉంచుకుని, సమాజంలో ఉన్న అపోహలను తొలగించి సరైన ఆహారం, వైద్య సహాయం తీసుకోవడంతో పాటు అవగాహన పెంచుకోవడం వల్ల సమస్య నుంచి బయటపడే అవకాశాలుంటాయని పేర్కొంటున్నారు.

సత్యమేవ జయతే



# స్థానిక సంస్థల ఎన్నికలలో సత్తా చాటాలి





**అధికారంలోకి వచ్చిన వెంటనే వికారాబాద్ జిల్లా పేరును అనంతగిరిగా మారుస్తాం**

**భవిష్యత్తులో తెలంగాణలో డబల్ ఇంజన్ సర్కార్ ఏర్పడడం ఖాయం**

**బిజెపి నాయకులు, కార్యకర్తలు స్థానిక సంస్థల ఎన్నికల్లో సైనికులుగా పనిచేయాలి**

**బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు**

సత్యమేవ జయతే వికారాబాద్ టౌన్ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వం ఏర్పడడం తథ్యమని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు అన్నారు. మంగళవారం భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు రామ్ చందర్ రావు వికారాబాద్ జిల్లా కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఈ రోజు వర్షం పడుతున్నందున సమావేశాన్ని వాయిదా వేయాలని కొందరు నాయకులు కోరారని, వర్షం వచ్చినా, సునామీ వచ్చినా సమావేశం నిర్వహించి తీరాలని అనుకున్నామని అన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి అత్యధిక స్థానాలు గెలుచుకుని రాష్ట్రంలో అధికారంలోకి బిజెపి రావడం ఖాయమన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన వెంటనే వికారాబాద్ జిల్లా పేరును అనంతగిరి జిల్లాగా మారుస్తామన్నారు. అనంత పద్మనాభ స్వామి ఆశీస్సులతో ఈ జిల్లాను పర్యాటక పరంగా అభివృద్ధి పరుస్తామని తెలిపారు. తెలంగాణ ప్రజలు ప్రత్యామ్నాయం కోసం ఎదురు చూస్తున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం 12 లక్షల కోట్ల రూపాయలతో అనేక అభివృద్ధి పనులు చేపట్టిందన్నారు. బిజెపి కార్యకర్తలు మోడీ చేపడుతున్న సంక్షేమ పథకాల గురించి ప్రతి ఇంటింటికి వెళ్లి వివరించాలని సూచించారు. స్థానిక సంస్థ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలుచుకోనేలా నాయకులు కృషి చేయాలని సూచించారు. రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇస్తామని ప్రజలను మోసం చేసి అధికారం కోల్పోయి బిఆర్ఎస్ ఇంట్లో కూర్చుందని, ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని చెప్పి అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ పేద ప్రజలకు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. నిజమైన అర్హులైన పేద ప్రజలకు ఇవ్వకుండా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తే బిజెపి కార్యకర్తలు చూస్తూ ఊరుకోరని ఆయన హెచ్చరించారు. వర్షాలు విపరీతంగా కురువడం వలన పంట నష్ట పోయిన రైతులకు బిజెపి నాయకులు, కార్యకర్తలు కలిసి పంట నష్ట వివరాలు తెలుసుకుని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు పోవాలని ఆయన సూచించారు. బిసిలకు కాంగ్రెస్ పార్టీ 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని మోసం చేస్తుందన్నారు. రాష్ట్ర రైతులకు అవసరమైన యూరియాను కేంద్ర ప్రభుత్వం పంపినీ చేయడం లేదని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆరోపిస్తూ తెలంగాణ ప్రజలకు తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు కె.రాజశేఖర్‌రెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షులు కరుణం ప్రహ్లాదరావు, టి.సదానందరెడ్డి, కె.మాధవరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు రాజేందర్ రెడ్డి, నియోజకవర్గ కోఆర్డినేటర్ వడ్ల నందు, కె.శివరాజ్, రమేష్, పి.నవీన్‌కుమార్, మిట్ట పరమేశ్వర్‌రెడ్డి , కెపి రాజు, మోహన్ రెడ్డి, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# వికారాబాద్ జిల్లా తాండూర్ లో మున్సిపల్ కార్యాలయం లో ఏసీబీ దాడులు.













నెలలో రెండు సార్లు వికారాబాద్ జిల్లా లో ఏసీబీ

**అవినీతి అధికారులపై డేగ కన్ను వేసిన ఏసీబీ. వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం రెవిన్యూ అధికారి సుజాతను మరవకముందే మరొక అవినీతి చేప తాండూర్ లో మున్సిపల్ కార్యాలయం రమేష్..ఇంటి నెంబర్ కోసం 15000 డిమాండ్ చేసిన సీనియర్ అసిస్టెంట్ రమేష్. విలేకరులకు వివరాలు వెల్లడించిన డిఎస్పి ఆనంద్ కుమార్..........**

.సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా..... ఇంటి నెంబర్ కోసం డబ్బులు డిమాండ్ చేసిన తాండూర్ మున్సిపల్ అధికారి సీనియర్ అసిస్టెంట్ రమేష్ ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. తాండూర్ మున్సిపల్ లో సీనియర్ అసిస్టెంట్ నిర్వహిస్తున్న బెజ్జ రమేష్ ని సంప్రదించి దరఖాస్తు చేసుకున్నాడు దరఖాస్తు తీసుకున్న అధికారి రమేష్ ఇంటి నెంబర్ కోసం పదిహేను 15000 వేల రూపాయలు డిమాండ్ చేశారు. అంత ఇచ్చుకోలేని అని అంటే మీరు లోకల్ కాబట్టి 15,000 అని ఫిక్స్ చెప్పారు. అంత పెద్ద మొత్తం ఇచ్చుకోవడం ఇష్టం లేక దరఖాస్తుదారుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. మంగళవారం రంగారెడ్డి జిల్లా ఏసిబి డిఎస్పి ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయంలో సోదాలు నిర్వహించారు. 15000 తీసుకుంటూ రమేష్ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండ్ గా పట్టుబడ్డాడు. రమేష్ ని అదుపులోకి తీసుకొని విచారణ చేశారు..ఏసీబీ డిఎస్పి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ ఎవరైనా మిమ్ములను డబ్బులు అడిగితే మాకు సమాచారం ఇవ్వండి అని ఆయన అన్నారు. మరోసారి తాండూర్ లో ఏసీబీకి పట్టుబడడంతో అధికారులు భయాందోళనకు గురవుతున్నారు. తాండూర్ పట్టణం లోసర్వే నెంబర్ షెడ్ నిర్మాణం ఇంటి నెంబర్ కోసం డిమాండ్ చేయడం జరిగింది.. సీనియర్ అసిస్టెంట్ రమేష్ ఏసీబీ కోర్టు లో ప్రవేశ పెట్టి రిమాండ్ తరలిస్తామని ఆయన తెలిపారు.

**భారీ వర్షాల సందర్భంగా ప్రజలు అప్రమతంగా ఉండాలి : జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి..**



సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా..వికారాబాద్ జిల్లా ఎస్పి నారాయణ రెడ్డి మంగళవారం కస్తాబాద్ చెరువు (నందివాగు ప్రాజెక్టు) వద్ద ప్రస్తుత పరిస్థితిని సమీక్షించారు. ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల కారణంగా చెరువులో నీటి మట్టం గణనీయంగా పెరిగింది. ఈ నేపథ్యంలో, ఎస్పీ స్వయంగా చెరువు కట్టను, ఉ ధృతంగా ప్రవహిస్తున్న నీటిని మరియు చుట్టుపక్కల ప్రాంతాలను పరిశీలించారు.. ఈ సందర్భంలో, ఎస్పీ అక్కడి పరిస్థితులపై సంబంధిత అధికారులతో చర్చించారు. ప్రజల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ, ఆయన కొన్ని కీలక సూచనలు జారీ చేశారు.. అనవసర ప్రయాణాలు మానుకోండి:లి చెరువు పరిసర ప్రాంతాలకు అవసరం లేని పక్షంలో ప్రజలు వెళ్లకూడదు. అపరిచితులు, పర్యాటకులు ఈ ప్రాంతానికి దూరంగా ఉండాలని సూచించారు.. పిల్లలు, వృద్ధుల భద్రత ముఖ్యం:చెరువులో నీటి మట్టం పెరిగినందున, తల్లిదండ్రులు తమ పిల్లలను, అలాగే వృద్ధులను చెరువు దగ్గరకి వెళ్లనివ్వకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.. రాత్రి వేళల్లో కార్యకలాపాలు వద్దు:లి మత్స్యకారులు మరియు రైతులు రాత్రి వేళల్లో చెరువు దగ్గర కార్యకలాపాలు చేయకూడదని ఎస్పీ స్పష్టం చేశారు..

**రామంతపూర్ యాదవ సంఘం విద్యుత్ఘాతం ద్వారా చనిపోయిన కుటుంబ సభ్యులకు వెంటనే పరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచంద్ర యాదవ్**



సత్యమేవ జయతే - రామంతపూర్ రామంతపూర్ : రాత్రి రామంతపూర్ యాదవ సంఘం ఆధ్వర్యంలో జరిగిన శ్రీ కృష్ణాష్టమి శోభాయాత్ర వేడుకల్లో విద్యుత్ షాక్ తో ఆరుగురు మృతి చెందారు. వారిలో పింజర్ల కృష్ణ యాదవ్, చిట్టబోయిన సురేష్ యాదవ్ మరణించారు హాస్పటల్లో చికిత్స పొందుతున్న వారికి కూడా ప్రభుత్వం అన్ని రకాల సహాయ సహకారాలు అందించాలి విద్యుత్ శాఖ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంది వారి వలన ఇంత మంది ప్రాణాలు పోయాయి తగిన చర్యలు తీసుకోవాలి ప్రభుత్వానికి డిమాండ్ చేసిన బీసీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. - అఖిల భారత యాదవ మహాసభ, గ్రేటర్ హైదరాబాద్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబాలకు మద్దతుగా బంధుమిత్రులతో కలిసి ప్రభుత్వానికి వ్యతిరేకంగా రోడ్డుపై అందోళనకు దిగి రాస్తారోకో చేయడం జరిగింది. ప్రతి ఒక్క బాధిత కుటుంబంలో ఒక్కరికి ప్రభుత్వ ఉద్యోగం మరియు కోటి రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. దాంతోపాటు విద్యుత్ అధికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో ఇలాంటి అవాంచనీయ సంఘటనలు జరగడం దురదృష్టకరమని చనిపోయిన వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మరణించిన వారికి న్యాయం..

## హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు



సత్యమేవ జయతే/హత్నూరా:సంగారెడ్డి జిల్లా హత్నూర మండల పరిధిలోని మల్లాపూర్ గ్రామంలో శ్రావణమాసం పురస్కరించుకొని గౌడ సంఘం కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో హనుమాన్ ఆలయంలో విగ్రహానికి చంద్రం తమలపాకులు పూలదండలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ శ్రావణమాసంలో ప్రతి సంవత్సరం గౌడ సంఘం ఆధ్వర్యంలో ఏదో ఒక కార్యక్రమం చేస్తూ భగవంతునికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు జరిపించుకోవడం జరుగుతుందన్నారు. మండలంలోని ప్రజలు సుఖ సంతోషాలతో ఉంటూ పాడిపంట పిల్లాపాలలతో ఆనంద జీవితం గడపాలని మనస్ఫూర్తిగా కోరుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం సభ్యులు శ్రీనివాస్ గౌడ్, రాజు గౌడ్,వీరేశం గౌడ్, శ్రీనివాస్ గౌడ్, నరేందర్ గౌడ్,ఆంజనేయులు గౌడ్, కిషోర్ గౌడ్, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బుంగబడ్డ దుబ్బ చెరువును పూడ్చిన గ్రామస్తులు పరిశీలించిన తహశీల్దార్





సత్యమేవ జయతే/హత్నూరా:గత కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని చీక్ మద్దూర్ గ్రామంలో దుబ్బ చెరువు గండిపడి నీరంతా వృధాగా పోవడంతో గ్రామస్తులు జెసిపి ట్రాక్టర్ల సహాయంతో బుంగపడ్డ తూమును పూడ్చి తాత్కాలిక మరమ్మతు చేపట్టారు.చెరువు ప్రాంతానికి తహశీల్దార్ ఫర్హిన్ షేక్ నీటిపారుదల అధికారులు ఏ ఈ చక్రవర్తి చేరుకొని అనంతరం వారు మాట్లాడుతూ చెరువు కట్ట తూము మరమ్మత్తులు చేయడానికి ఇప్పటికే టెండర్లను పిలవడం జరిగిందని కాంట్రాక్టర్ నిర్లక్ష్యం మూలంగా పనులలో జాప్యం జరిగింది అన్నారు. ఏదేమైనా మరొక గుత్తేదారులు పిలిచి పనులు అప్పగిస్తామని ఈ బాధ్యత నీటిపారుల శాఖ అధికారులు వెంటనే మరమ్మతులు చేసే విధంగా చర్యలు చేపట్టాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో హత్నూర ఎస్ఐ శ్రీధర్ రెడ్డి, గ్రామ కార్యదర్శి రాజేందర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

%H2:43 గ్రావీ, 8/19/2025Ð% ం91 99498 48911: హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు

సత్యమేవ జయతే/హత్నూరా:

సంగారెడ్డి జిల్లా హత్నూర మండల పరిధిలోని మల్లాపూర్ గ్రామంలో శ్రావణమాసం పురస్కరించుకొని గౌడ సంఘం కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో హనుమాన్ ఆలయంలో విగ్రహానికి చంద్రం తమలపాకులు పూలదండలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ శ్రావణమాసంలో ప్రతి సంవత్సరం గౌడ సంఘం ఆధ్వర్యంలో ఏదో ఒక కార్యక్రమం చేస్తూ భగవంతునికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు జరిపించుకోవడం జరుగుతుందన్నారు. మండలంలోని ప్రజలు సుఖ సంతోషాలతో ఉంటూ పాడిపంట పిల్లాపాలలతో ఆనంద జీవితం గడపాలని మనస్ఫూర్తిగా కోరుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం సభ్యులు శ్రీనివాస్ గౌడ్, రాజు గౌడ్,వీరేశం గౌడ్, శ్రీనివాస్ గౌడ్, నరేందర్ గౌడ్,ఆంజనేయులు గౌడ్, కిషోర్ గౌడ్, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పోలీసుల అదుపులో పేకాట రాయుళ్లు నగదు,మొబైల్ ఫోన్లు,కారు స్వాధీనం

సత్యమేవ జయతే/హత్నూరా:సంగారెడ్డి జిల్లా హత్నూర గ్రామ శివారులోని సాగర్ రావు ఫామ్ హౌస్ లో పేకాట ఆడుతున్న వ్యక్తులను సోమవారం రాత్రి పోలీసులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.విశ్వసనీయ సమాచారం అందుకున్న పోలీసులు అందాజ రాత్రి 8 గంటలకు ఫామ్ హౌస్ పై దాడి చేసి పేకాట ఆడుతున్న 14 మంది వ్యక్తులను పట్టుకున్నారు.వారి వద్ద నుంచి రూ.180650 నగదు, 13 మొబైల్ ఫోన్లు,మూడు కార్లు,ఒక బైక్ ను స్వాధీనం చేసుకున్నామని ఎస్ఐ శ్రీధర్ రెడ్డి తెలిపారు.చట్ట విరుద్ధంగా నిషేధిత పేకాట ఆడుతున్న యాదుల్లా, హనుమంతు,మల్లేష్,మహేందర్,వెంకట్ రెడ్డి,ఉపేందర్, ఖాసీం,గోపాల్,సతీష్,రాములు ,లక్ష్మణ్,నరేష్,రాజేందర్, నరేష్ లను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరుగుతుందని పోలీసులు తెలిపారు

**అపోలో హెూమ్ హెల్త్ కేర్ నర్సెస్ ఉద్యోగాల కొరకు దరఖాస్తు**

**నిరుద్యోగ యువత ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

**జిల్లా ఉపాధి కల్పనా అధికారిషేక్ అబ్బుస్ సుభాన్**



సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా ప్రతినిధి...:అపోలో హెూమ్ హెల్త్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్ నందు హెూమ్ కేర్ నర్సస్ ఉద్యోగాల కొరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఉపాధి కల్పనా అధికారి షేక్ అబ్బుస్ సుభాన్ ఒక ప్రకటన తెలిపారు.జిల్లా ఎంప్లాయిమెంట్ కార్యాలయము, బిటిబి క్యాంపస్ వికారాబాద్ నందు ఆగష్టు 21 గురువారం ఉదయము 10:30 గంటలకు " జాబ్ మేళా " ను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అపోలో హెూమ్ హెల్త్ కేర్ నందు సుమారు "50ం" (హెూమ్ కేర్ నర్సస్ /హెూమ్ కేర్ నర్సింగ్ అసిస్టెంట్స్ /పేషెంట్ కేర్ అసిస్టెంట్స్) పోస్టులు ఉన్నాయని వీటికి కనీస వయస్సు 18 నుంచి 40 సంవత్సరం లోపు నిరుద్యోగ యువతి యువకులు అందరూ అర్హులని ఆయన తెలిపారు. ఇట్టి ఉ ద్యోగానికి %+బా, ఫ్రీంజె,-బాచీవీ, +బీవీ, ఉ దీ.రజ%. (నర్సింగ్), %ౖతాం దీ.రజ%. నర్సింగ్, %దీ.రజ%. నర్సింగ్. విద్యా అర్హత కలిగి ఉండాలని ఆయన అన్నారు. నెలసరి వేతనం 10,000 %-%40,000/- వరకు ఉంటుందని అన్నారు. ఇట్టి ఉద్యోగాలు హైదరాబాద్ లో ఉ న్నాయని ఈ జాబ్ మేళ ద్వారా ఎంపిక అయినా వారికి నేరుగా ఉద్యోగం కల్పించబడును అని ఆయన అన్నారు. ఇట్టి అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఇతర వివరములకు జాబ్ మేళా నిర్వాహకుడు మియా సాబ్ 9676047444 ద్వారా సంప్రదించవచ్చునని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.

సత్యమేవ జయతే



# ప్రజల భద్రత, బందోబస్తు కోసమే గణేష్ ఆన్ లైన్ విధానం....

**పోలీస్ శాఖ రూపొందించిన ఆన్ లైన్ పోర్టల్ లో వివరాల నమోదు చేయాలి..**

**జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి..**

సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా ప్రతినిధి : వికారాబాద్ జిల్లాలో ప్రజల భద్రత, బందోబస్తు కొరకే గణేష్ ఆన్‌లైన్ నమోదు విధానం అని వికారాబాద్ జిల్లా ఎస్పీ కే. నారాయణ రెడ్డి అన్నారు. గణేష్ ఉత్సవాల సందర్భంగా ప్రజల భద్రత మరియు శాంతిభద్రతల పరిరక్షణ కోసం, గణేష్ మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా పోలీసు శాఖ రూపొందించిన ఆన్‌లైన్ పోర్టల్‌లో తమ వివరాలను నమోదు చేసుకోవాలని వికారాబాద్ జిల్లా ఎస్పీ కే. నారాయణ రెడ్డి కోరారు. ఈ ఆన్‌లైన్ నమోదు కేవలం భద్రత, బందోబస్తు ఏర్పాట్ల కోసం మాత్రమేనని, దీనికి ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని, ప్రతి మండపం యొక్క సమాచారం అందుబాటులో ఉంటే, అత్యవసర పరిస్థితుల్లో లేదా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా భద్రతా చర్యలు తీసుకోవడానికి పోలీసులకు సులభంగా ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపినారు. మండప నిర్వాహకులు తమ కంప్యూటర్లు లేదా మొబైల్ ఫోన్‌ల ద్వారా %https://policeportal.tspolice.gov.in/index.htm% అనే లింక్‌ను ఉపయోగించి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇది గణేష్ విగ్రహాల ఏర్పాటుకు పోలీసు శాఖ అనుమతి కోసం ఒక సరళమైన ప్రక్రియ అని వివరించారు.
గణేష్ మండప నిర్వాహకులకు ఎస్పీ సూచించిన ముఖ్య



నిబంధనలు జాగ్రత్తలు:

విద్యుత్ భద్రత: షార్ట్ సర్క్యూట్‌లు జరగకుండా నివారించడానికి, మండపంలో మంచి నాణ్యత గల వైర్లు మరియు విద్యుత్ పరికరాలను మాత్రమే ఉపయోగించాలి. విద్యుత్ సరఫరా జాగ్రత్తగా ఉండేలా చూడాలి.
మండపం వివరాలు: మండపం కమిటీ వివరాలు, బాధ్యత వహించే వారి పేర్లు, ఫోన్ నెంబర్లను మండపం వద్ద సులభంగా కనిపించేలా ప్రదర్శించాలి. అలాగే, స్థానిక పోలీస్ స్టేషన్ మరియు పోలీసు అధికారుల ఫోన్ నెంబర్లను కూడా అందుబాటులో ఉంచుకోవాలి.
డీజేలు నిషేధం: మండపాల్లో డిజేలను, అధిక శబ్దం చేసే సౌండ్ సిస్టమ్‌లను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపయోగించరాదు.
షెడ్ నిర్మాణం: విగ్రహం ప్రతిష్టించే ప్రదేశంలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా, నాణ్యమైన, పటిష్టమైన షెడ్ ఏర్పాటు చేయాలి.
నిఘా: మండపంలో 24 గంటలు ఒక వాలంటీర్ ఉండేలా చూసుకోవాలి. ఇది అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరోధించడానికి తోడ్పడుతుంది.
క్యూలైన్లు: భక్తుల సందర్శనను దృష్టిలో ఉంచుకొని, క్యూలైన్లను ఏర్పాటు చేసి, భక్తులకు ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు తీసుకోవాలి.
అగ్నిమాపక జాగ్రత్తలు: అగ్నిప్రమాదాలను నివారించడానికి మండపం వద్ద ఇసుక బకెట్లు, నీరు లేదా చిన్న అగ్నిమాపక యంత్రాన్ని అందుబాటులో ఉంచుకోవాలి.
పాయింట్ పుస్తకం: నిర్వాహకులు తప్పనిసరిగా ఒక పాయింట్ పుస్తకాన్ని నిర్వహించాలి. పోలీసులు తనిఖీకి వచ్చినప్పుడు అందులో వివరాలు నమోదు చేసి సంతకం చేస్తారు.
అనుమానాస్పద వస్తువులు/వ్యక్తులు మండపం వద్ద ఏదైనా అనుమానాస్పద బ్యాగులు, వస్తువులు లేదా వ్యక్తులు కనిపిస్తే వెంటనే డయల్ 100కు లేదా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలి.
వదంతులను నమ్మవద్దు సామాజిక మాధ్యమాలలో వచ్చే ఎలాంటి తప్పుడు సమాచారాన్ని, వదంతులను నమ్మవద్దని ఆయన సూచించారు. ఏవైనా సందేహాలు ఉంటే వెంటనే సంబంధిత పోలీసు అధికారులను లేదా డయల్ 100కు, లేదా జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712670056కు కాల్ చేసి సమాచారం పొందాలని ఎస్పీ తెలిపారు. పైన సూచించిన విధంగా నిబంధనలను ప్రతి మండపం నిర్వాకులు పాటించాలని జిల్లా ఎస్పీ కోరారు..

# 24,25న బ్రహ్మకుమారి ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం

**తల సేమియా బాధితులకు ఆసరాగా రక్తదాన శిబిరం**

**దేశవ్యాప్తంగా లక్ష యూనిట్ల సేకరణ కు శిబిరాల ఏర్పాటు**

**విలేకరుల సమావేశంలో బ్రహ్మకుమారి అరుణ**

సత్యమేవ జయతే – ఖమ్మం ఖమ్మం : ఖమ్మం జిల్లా తలసేమియా బాధితులకు అండగా నిలిచేందుకు తమవంతు కర్తవ్యంగా ఈనెల 24, 25న ఖమ్మంలో బ్రహ్మకుమారి సంస్థ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినట్లు రాజయోగిని బ్రహ్మకుమారి అధిపతి ఖమ్మం ఇన్చార్జి బి. కె. అరుణ తెలిపారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో బ్రహ్మకుమారి అరుణ మాట్లాడుతూ,దేశవ్యాప్తంగా బ్రహ్మకుమారి ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నామని, లక్ష యూనిట్ల రక్తాన్ని సేకరించి ఆపదలో ఉన్న బాధితులకు వినియోగించేలా మానవ సేవయే మాధవ సేవగా భావించి, తమవంతు కర్తవ్యంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటుచేసినట్లు తెలిపారు,




ఖమ్మంలోని కస్పాబజార్ రామాలయం టెంపుల్, కెఎల్ఎమ్ షోరూం సమీపంలో ఉన్న బ్రహ్మకుమారి సంస్థ కార్యాలయంలో ఈనెల 24, 25న మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. సేకరించిన రక్తాన్ని తలసేమియా బాధితులకు, అదేవిధంగా ఆపదలో ఉన్న పేషెంట్లకు ఉపయోగపడే విధంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. రక్తదానం చేసే దాతలకు ఈ సందర్భంగా సర్టిఫికెట్లు అందించటం జరుగుతుందన్నారు. మానవత దృక్పథంతో చేసే ఈ సామాజిక కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని, రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారికి ప్రాణదానం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో బ్రహ్మకుమారి గీత, బ్రహ్మకుమారి రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ్ కుమార్ రెడ్డి - రిజర్వాయర్ల, వరద నష్టం, సాగునీటి సరఫరాపై కఠిన పర్యవేక్షణకు ఆదేశాలు

**- చిన్న నీటిపారుదల చెరువులు అన్నింటినీ నింపి, ఏడాది పొడవునా నీటి సరిపోక తప్పకుండ చూడాలి: ఉత్తమ్**

సత్యమేవ జయతే – హైదరాబాద్ హైదరాబాద్ : నీటిపారుదల, ఆహార %ఒ% పౌర సరఫరాల శాఖ మంత్రి కేప్టెన్ నూతలపాటి ఉత్తమ్ కుమార్ రెడ్డి మంగళవారం నీటిపారుదల అధికారులను రిజర్వాయర్లలో పెరుగుతున్న వరద నీటి ప్రవాహాలపై కఠిన పర్యవేక్షణ చేయాలని, వరద నష్టాలను నివారించే చర్యలు చేపట్టాలని, ప్రస్తుత పంట సీజన్‌లో రైతులకు తగిన విధంగా సాగునీరు అందించాల్సిందిగా ఆదేశించారు.
ఇంజినీరింగ్ చీఫ్‌లు, చీఫ్ ఇంజినీర్లు, సూపరింటెండింగ్ ఇంజినీర్లు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు తమ తమ ప్రాంతాల నుండి పాల్గొన్న వీడియో కాన్ఫరెన్స్‌లో అధ్యక్షత వహించిన మంత్రి, వరద నియంత్రణ మరియు సాగునీటి అవసరాలను సమతూకం చేయడం తెలంగాణ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని స్పష్టం చేశారు.
ప్రధాన రిజర్వాయర్ల పరిస్థితిని సమీక్షించిన మంత్రి, కృష్ణా నదీప్రాంతంలో నీటి ప్రవాహాలు గణనీయమైన స్థాయికి చేరుకున్నాయని తెలిపారు. జూరాల వద్ద 2.18 లక్షల క్యూసెక్కుల నీరు వస్తోందని, నాగార్జున అన్నారు.
రాష్ట్ర మంత్రి ఉత్తమకుమార్ రెడ్డి గారు నీటిపారుదల మరియు పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు..
మీ సేవలో కంకణాల పుల్లయ్య గోవిందపురం.%జుఇ%.కౌన్సిలర్ హుజూర్నగర్ నియోజకవర్గం..



# అంగన్‌వాడీ కేంద్రాల్లో పూర్వ ప్రాథమిక విద్య బోధనకు ప్రభుత్వ ప్రత్యేక చర్యలు

**- జీరో ఎన్రోల్మెంట్ పాఠశాలలను వినియోగించుకోవాలని మంత్రి సీతక్క ఆదేశాలు**

**- అంగన్‌వాడీల కోసం పైలట్‌గా 34 పాఠశాలలు గుర్తింపు**

**- ప్రాథమిక విద్యకు బలమైన పునాది వేస్తున్నాం %-% మంత్రి సీతక్క**

సత్యమేవ జయతే – హైదరాబాద్ హైదరాబాద్ : రాష్ట్రంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో పూర్వ ప్రాథమిక విద్యను బలోపేతం చేయడానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క ఆదేశాలతో అధికారులు ఇప్పటికే రంగంలోకి దిగారు. ప్రస్తుతం అనేక అంగన్‌వాడీ కేంద్రాలు ఒకే గదిలో నడుస్తున్నందున ప్రీ–ప్రైమరీ తరగతులు నిర్వహించడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దీనికి ప్రత్యామ్నాయంగా, జీరో ఎన్రోల్మెంట్ ఉన్న ప్రభుత్వ పాఠశాల భవనాలను వినియోగించుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ



క్రమంలో 21 జిల్లాల్లో 61 ప్రభుత్వ పాఠశాలలను గుర్తించారు. అందులో 34 పాఠశాలలు అంగన్‌వాడీ కేంద్రాలకు సమీపంలో ఉన్నందున అక్కడికి అంగన్‌వాడీ కేంద్రాలను మార్చి, పూర్వ ప్రాథమిక విద్యా తరగతులను ప్రారంభించాలని మంత్రి సీతక్క ఆదేశించారు. అనుగుణంగా మహిళా శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ జీ. సృజన జిల్లా అధికారులకు మార్గదర్శకాలు జారీ చేశారు. పాఠశాలల ప్రస్తుత పరిస్థితులను తక్షణమే పరిశీలించి, అనువుగా ఉంటే జిల్లా విద్యా అధికారులతో సమన్వయం చేసి భవనాలను అంగన్‌వాడీ కేంద్రాల కోసం కేటాయించాలని ఆదేశాలు జారీ చేశారు. సెప్టెంబర్ 1 లోపు ఈ ప్రక్రియ పూర్తి చేసి పూర్వ ప్రాథమిక విద్యా బోధనను ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.
– దేశానికి ఆదర్శంగా తెలంగాణ అంగన్‌వాడీలు– సీతక్క
ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, దేశంలో ఎక్కడా లేని విధంగా అంగన్‌వాడీ కేంద్రాల్లోనే పూర్వ ప్రాథమిక విద్యను అందిస్తున్నామని తెలిపారు. ప్రైవేటు ప్లే స్కూల్లకు ఏమాత్రం తీసిపోకుండా అంగన్‌వాడీలు ఇప్పటికే పిల్లలకు నాణ్యమైన విద్య, సంరక్షణ అందిస్తున్నాయని గుర్తుచేశారు.
“ఇప్పుడు మరో అడుగు ముందుకు వేసి, అంగన్‌వాడీల్లో ప్రీ–ప్రైమరీ సామర్థ్యాన్ని పెంపొందించి పిల్లలను ప్రాథమిక విద్యకు సిద్ధం చేస్తున్నాం. చిన్నారి జీవితంలో ప్రారంభ దశలో ఇచ్చే సరైన సంరక్షణ, విద్య వారికి జీవితాంతం సానుకూల ఫలితాలు ఇస్తాయని అనేక అధ్యయనాలు చెబుతున్నాయి. అందుకే పూర్వ ప్రాథమిక విద్యను అంగన్‌వాడీల ద్వారా అందిస్తూ వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తున్నాం” అని మంత్రి స్పష్టం చేశారు. అంతేకాక, జీరో ఎన్రోల్మెంట్ పాఠశాలలను వినియోగించడం ద్వారా ఈ పథకాన్ని మరింత విస్తృతం చేసి, రాష్ట్రంలోని ప్రతి చిన్నారికి నాణ్యమైన ప్రారంభ విద్య అందించే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని మంత్రి తెలిపారు.

## విద్యార్థుల భవిష్యత్తుకై ఉచిత సెమినార్

**(బి.ఎఫ్.ఎస్.ఐ) రంగంలో ఉపాధి ఉద్యోగావకాశాలపై సదస్సు నిర్వహణ**

**టెక్స్ అకాడమీ కార్పొరేట్ కమ్యూనికేషన్స్ మేనేజర్ మోహన్ దాస్**



సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా... ప్రతినిధి :బ్యాంకింగ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ అండ్ ఇన్సూరెన్స్ (బి.ఎఫ్.ఎస్.ఐ) రంగంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాల పై టెక్స్ అకాడమీ వారిచే మంగళవారం విశ్వభారతి డిగ్రీ కాలేజ్ లో ఉచిత సెమినార్ నిర్వహించడం జరిగిందని టెక్స్ అకాడమీ కార్పొరేట్ కమ్యూనికేషన్స్ మేనేజర్ మోహన్ దాస్ తెలియజేశారు. ఈ ఉచిత సెమినార్ లో బాగంగా విశ్వభారతి డిగ్రీ కాలేజ్ బి. కాం, బి. బి. ఎ, బి.ఎ, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. టెక్స్ అకాడమీ విద్యార్థులకు (బి.ఎఫ్.ఎస్.ఐ) ఉచిత సెమినార్ లో బ్యాంకింగ్ సేవలు, ఆర్థిక సేవలు మరియు బీమా సేవలను. వాణిజ్య బ్యాంకులు, బీమా కంపెనీలు, బ్యాంకింగేతర ఆర్థిక సంస్థలు, సహకార సంస్థలు, పెన్షన్ నిధులు, మ్యూచువల్ ఫండ్‌లు మరియు ఇతర సారూప్య సంస్థల గురించి ఉచిత అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ గచ్చుమల్లె సుధాకర్ రెడ్డి గారు మాట్లాడుతూ ఈ ఉచిత సెమినార్ విద్యార్థుల భవిష్యత్తుకు ఉపాధి అవకాశాల కొరకు ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. డైరెక్టర్ మట్టం బసవరాజ్ గారు ఉచిత సెమినార్ నిర్వహించినందుకు టెక్స్ అకాడమీకు ధన్యవాదాలు తెలియ జేసారు. అనంతరం కార్పొరేట్ కమ్యూనికేషన్ మేనేజర్ మోహన్ దాస్, మాట్లాడుతూ..ఈ ఉచిత సెమినార్ లో బ్యాంకింగ్, ఫైనాన్స్, ఇన్సూరెన్స్ రంగాలలో ఉన్న ఉద్యోగాలు, అవకాశాల గురించి తెలియజేశామన్నారు. ట్రైనర్ షేక్ షాహెన్షా విద్యార్థులు విద్యార్థినిలు ఈ సదవకాశాన్ని వినియోగించుకొని జీవితంలో స్థిర పడాలని కోరారు. ఈ కార్యక్రమంలోటెక్స్ అకాడమీ సిబ్బంది,కళాశాల అధ్యాపకులు ,సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు..

# ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా జహీరాబాద్‌లో ఘనంగా వేడుకలు




సత్యమేవ జయతే జహీరాబాద్, ఆగస్టు 19:ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా జహీరాబాద్‌లో ఘనంగా వేడుకలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమం లక్కీ ఫంక్షనల్ హాల్, నేషనల్ హైవే 65 వద్ద జరిగింది.
ఈ వేడుకలో అధ్యక్షులు హన్మంత్ రావు (రాజు), ఉపాధ్యక్షులు ఏల్యా, నవీన్‌కుమార్, మస్తానలి, కార్యదర్శి నర్సింలు,కోశాధికారి నర్సింలు, రాష్ట్ర సభ్యులు చన్నశేఖర్, మోహన్, నాగరాజు మరియు ఇతర ఫోటోగ్రాఫర్లు పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, ప్రతి క్షణాన్ని శాశ్వత జ్ఞాపకంగా నిలుపగలిగేది ఫోటోగ్రఫీ మాత్రమేనని, అది కేవలం ఒక కళ మాత్రమే కాకుండా సమాజాన్ని ప్రతిబింబించే అద్దమని అన్నారు. ఫోటో ఒక మధుర జ్ఞాపకాన్ని భవిష్యత్తుకు అందించే అద్భుత సాధనం అని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక నియోజకవర్గం ఫోటోగ్రాఫర్లు పాల్గొన్న వారందరి నుంచి విశేష అభినందనలు అందుకున్నారు. ఈ వేడుకలో రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు, స్థానిక ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహాన్ని నింపారు.

## రాజగోపాల్ రెడ్డి ఎల్బీ నగర్ నుంచి పోటీ చేస్తే మునుగోడుకు పట్టిన దరిద్రం పోతుంది: బీఆర్ఎస్ నేతలు

**- మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్లను విమర్శిస్తే నాలుక చీరేస్తామన్న బీఆర్ఎస్ నేతలు**

**- ఒకప్పుడు కూసుకుంట్ల బూట్లు నాకిన వారే ఇప్పుడు విమర్శిస్తున్నారని ఆరోపణ**

**- నిధులు తేలేక రాజగోపాల్ రెడ్డి రాజీనామా నాటకాలు ఆడుతున్నారని విమర్శ**



సత్యమేవ జయతే – మునుగోడు మునుగోడు : మునుగోడు నియోజకవర్గంలో రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని విమర్శించే స్థాయి స్థానిక కాంగ్రెస్ నాయకులకు లేదని, మరోసారి ఆయన గురించి మాట్లాడితే నాలుక చీరేస్తామంటూ బీఆర్ఎస్ నాయకులు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. సంస్థాన్ నారాయణపురంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నర్రి నరసింహ ఈ వ్యాఖ్యలు చేశారు.
గతంలో కూసుకుంట్ల బూట్లు నాకిన కొందరు నాయకులే ఇప్పుడు అధికార పార్టీలో చేరి, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మూటలు మోస్తున్నారంటూ ఆయన విమర్శించారు. సొంత అన్నకు మంత్రి పదవి వస్తేనే తట్టుకోలేని వ్యక్తి రాజగోపాల్ రెడ్డి అని నర్రి నరసింహ మండిపడ్డారు. ముఖ్యమంత్రిని, మంత్రులను కలిసి మునుగోడుకు నిధులు తీసుకురావడం చేతకాకే ఆయన రాజీనామా డ్రామాలకు తెరలేపుతున్నారని ఆరోపించారు. “మంత్రి పదవి వస్తుందనే ఆశతో రాజగోపాల్ రెడ్డి ఎల్బీనగర్ నుంచి పోటీ చేయాలని చూస్తున్నారు. ఆయన అక్కడి నుంచే పోటీ చేస్తే మునుగోడు ప్రజలకు పట్టిన దరిద్రం పోతుంది” అని అన్నారు. రాజగోపాల్ రెడ్డి స్థానికుడు కాకపోవడంతో ఆయనకు నియోజకవర్గ అభివృద్ధిపై ఏమాత్రం ప్రేమ లేదని, కేవలం పదవులపైనే ఆయన దృష్టి ఉందని దుయ్యబట్టారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీకి వెన్నుపోటు పొడిచిన వారికి ప్రజలు, కార్యకర్తలు తగిన బుద్ధి చెబుతారని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ హయాంలో కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి చేసిన అభివృద్ధి తప్ప, రాజగోపాల్ రెడ్డి ఎమ్మెల్యేగా ఒక్క అభివృద్ధి పని కూడా చేయలేదని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు శివరాత్రి కవిత విద్యాసాగర్, జక్కిడి, ధనవంత్ రెడ్డి, అంతోజు శంకరాచారి, ఇతర నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# సంచార విజ్ఞాన ప్రయోగశాల



%సత్య మేవ జయతే,. నారాయణ ఖేడ్
విద్యార్థుల్లో దాగి ఉన్న శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడం కోసం ప్రయోగాలు ఎంతగానో దోహదపడతాయి అందులో భాగంగా సంగారెడ్డి జిల్లా యందు సంచార విజ్ఞాన ప్రయోగశాల ఏర్పాటు చేయడం జరిగినది.ప్రతి విద్యార్థి ఏదైనా అంశాన్ని చూస్తూ, చేస్తూ నేర్చుకున్నచో ఎక్కువ రోజులు గుర్తుండే అవకాశం ఉంది .అదేవిధంగా తను నేర్చుకున్న ప్రతి అంశాన్ని నిజ జీవితానికి అనుసంధానం చేస్తూ, విద్యార్థులకు నాణ్యమైన విలువలతో కూడిన విద్యను అందించడం, ప్రభుత్వ పాఠశాలలను ఇంకా బలోపేతం చేయడం ఉద్దేశంతో ఏర్పాటు చేయడం జరిగింది. ఇది సంగారెడ్డి జిల్లాలో గల అన్ని ప్రభుత్వ పాఠశాలలో ప్రతిరోజు ఒక్కొక్క పాఠశాలకు వెళ్లి ఉదయం నుండి సాయంత్రం వరకు అక్కడే ఉంటూ విషయ నిపుణులతో విద్యార్థులు తో హ్యాండ్స్ ఆన్ ఎక్స్పీరియన్స్ (%ఖుఅంం శీఅ జుఇజువతీఅవఅఫవ%) కలిగిస్తూ, వారి పరిసరాల్లో ఉన్న వస్తువులతో వీలైనన్నీ ప్రయోగాలను చేయించడమే ఈ మొబైల్ సైన్స్ ల్యాబ్ యొక్క ఉద్దేశం.

జిల్లాలోని మారుమూల పాఠశాలల్లో అన్ని రకాల సైన్స్ పరికరాలు అన్ని పాఠశాలలో లభ్యం కాకపోవచ్చు కావున విద్యార్థులు పరిశోధన చేయడానికి అనువుగా ఉండడానికి వీలుగా మొబైల్ సైన్స్ ల్యాబ్ అన్ని పాఠశాలలకు వెళుతూ, అందరు విద్యార్థులకు శాస్త్రీయ దృక్పథాన్ని కలిగించడానికి పరిశీలన, ప్రయోగాలు చేయడానికి అనుగుణంగా మొబైల్ సైన్స్ ల్యాబ్ ఏర్పాటు చేయడం జరిగినది. దీని ద్వారా జిల్లాలోని వెనుకబడిన మారుమూల ప్రాంతాల విద్యార్థులకు కూడా ప్రయోజనం కలుగుతున్నది.
దీనిద్వార్ జిల్లాలోని 239 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు, 55,000 మంది విద్యార్థులకు మరియు సుమారు 2500 ఉపాధ్యాయులకు ప్రయోజనం చేకూరుతుంది.

ఈ మొబైల్ సైన్స్ ల్యాబ్ నందు సుమారుగా 260 ప్రయోగాలను చేసే విధంగా ఏర్పాటు చేస్తున్నాము. దీనిలో భౌతిక శాస్త్రం(50), రసాయన శాస్త్రం(30), జీవశాస్త్రం (70),గణితశాస్త్రం(60), మరియు సాంఘిక శాస్త్రానికి(50) సంబంధించిన వాటితోపాటు వినోదంతో పాటు విజ్ఞానాన్ని నేర్చుకునే విధంగా ఈ మొబైల్ సైన్స్ ల్యాబ్ ను రూపొందించడం జరిగింది. మా %గ్ధాఆ చీఖణ% పాఠశాలలో
" సంచార విజ్ఞాన ప్రయోగశాల " కార్యక్రమాన్ని ప్రారంభించిన గౌరవ శాసనసభ్యులు పట్లోళ్ల సంజీవరెడ్డి గారు, కార్యక్రమాన్ని పరిశీలించిన సబ్ కలెక్టర్ గౌరవ శ్రీ ఉమా హారతి గారు, గౌరవ శ్రీ %వా%. వెంకటేశ్వర్లు %ఐజూ ా=ఐ%, జిల్లా సైన్స్ అధికారి సిద్ధారెడ్డి గారు, %వీజూ% విశ్వనాథ్ గారు, %+ఎవీ% మన్మధ కిషోర్ గారు ఉపాధ్యాయులు యాదగిరి, , రాజ శేఖర్, వెంకట్రావు, చంద్రశేఖర్ ఆచార్య ధన్సింగ్ తదితరులు పాలుగోన్నారు

# హైదరాబాద్ లో కరెంటు మరణాలు.. మొన్న ఐదుగురు.. నిన్న ముగ్గురు

సత్యమేవ జయతే – హైదరాబాద్ హైదరాబాద్ : హైదరాబాద్‌లో విద్యుత్ తీగల కారణంగా వరుసగా ప్రమాదాలు చోటుచేసుకోవడం అందరిని కలచివేస్తోంది. పాతబస్తీ బండ్లగూడలో గణేశ్ విగ్రహాన్ని తరలిస్తుండగా విద్యుదాఘాతానికి గురై ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. అదే విధంగా అంబర్‌పేట్‌లో రామ్‌చరణ్ అనే యువకుడు విద్యుత్ తీగలను తొలగించే క్రమంలో షాక్ తగిలి ప్రాణాలు కోల్పోయాడు.
కేవలం రెండు రోజుల వ్యవధిలో మూడు వేర్వేరు ప్రదేశాల్లో విద్యుదాఘాత ఘటనలు జరగడం కలకలం రేపుతోంది. ఇంతకుముందు ఆదివారం రాత్రి రామంతాపూర్‌లో జరిగిన కృష్ణాష్టమి ఉరేగింపులో రథం విద్యుత్ తీగలకు తగలడంతో ఐదుగురు అక్కడికక్కడే మృతి చెందారు. మరో నలుగురికి గాయాలు కావడంతో దవాఖానకు తరలించారు. ఈ సంఘటనతో నగరం మొత్తం విషాదంలో మునిగిపోయింది.
విద్యుత్ తీగలు రహదారులపై తక్కువ ఎత్తులో ఉండటం, భద్రతా చర్యలు తీసుకోకపోవడం వల్లే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మొన్నటి ఘటనలో రథాన్ని లాగుతున్న జీపు ఆగిపోవడంతో భక్తులు చేతులతో తోస్తూ ముందుకు తీసుకెళ్లారు. కానీ దాదాపు 50 అడుగుల దూరంలో వేలాడుతున్న విద్యుత్ తీగ రథానికి తగిలి షార్ట్‌సర్క్యూట్ కావడంతో ఒక్కసారిగా షాక్ తగిలి తొమ్మిది మంది కుప్పకూలారు. ఐదుగురు అక్కడికక్కడే మృతి చెందగా, నలుగురిని ఆస్పత్రికి తరలించినా పరిస్థితి విషమంగానే ఉందని వైద్యులు తెలిపారు.
ఇక నిన్న చోటు చేసుకున్న రెండు ఘటనల్లో ముగ్గురు ప్రాణాలు కోల్పోవడం మరింత ఆందోళన కలిగిస్తోంది. పాతబస్తీలో గణేశ్ విగ్రహం తరలింపులో విద్యుత్ తీగలను కర్రతో పైకెత్తే ప్రయత్నంలోనే షాక్ తగిలి మృతి సంభవించింది. అదే సమయంలో అంబర్‌పేట్ ఘటన కూడా సమాజంలో తీవ్ర ఆవేదన కలిగించింది. వరుసగా చోటుచేసుకుంటున్న ఈ విద్యుదాఘాత ఘటనలపై అధికారులు అప్రమత్తమవుతున్నారు. విగ్రహాల రవాణా, ఉరేగింపుల్లో విద్యుత్ శాఖ, పోలీసు శాఖ, మునిసిపల్ శాఖ సమన్వయంతో ముందుగానే భద్రతా చర్యలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు.

# ముంబై ని ముంచెత్తిన వరద!



సత్యమేవ జయతే – ముంబై ముంబై : దేశ ఆర్థిక రాజధాని ముంబై నగరం గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో అస్తవ్యస్తమైంది. అనేక ప్రాంతాలు నీట మునిగి జనజీవనం స్తంభించింది. మరోవైపు భారత వాతావరణ శాఖ ఇవాళ రెడ్ అలర్ట్ జారీ చేయగా.. బృహన్‌ముంబై మున్సిపల్ కార్పొరేషన్ అప్రమత్తమైంది.మంగళ వారం నగరంలోని అన్ని పాఠశాలలు, కళాశాలలకు సెలవు ప్రకటించింది.
ఎడతెరిపిలేని వానల కారణంగా ముంబైలోని పలు లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. రోడ్లపై భారీగా నీరు నిలిచిపోవడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. కొన్నిచోట్ల చెట్లు కూలిపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. విమానాశ్రయానికి వెళ్లే మార్గాల్లో నీరు చేరడం తో ప్రయాణికులు ముందు గానే బయలుదేరాలని ఇండిగో ఎయిర్‌లైన్స్ సూచించింది.
ఈ వర్షాల కారణంగా రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు ఏడుగురు మరణించినట్లు ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. ముంబైలో జరిగిన మూడు వేర్వేరు విషాద ఘటనలు తీవ్ర ఆవేదనకు గురిచేశాయి. గోద్రెజ్ బాగ్ అపార్ట్‌మెంట్‌లో గోడ కూలి సతీష్ టిర్కే (35) అనే వాచ్‌మన్ మృతి చెందాడు.
వాల్మీకి నగర్‌లో ఓ వ్యక్తి డ్రైనేజీలో కొట్టుకుపోగా, అతని కోసం ఎన్డీఆర్ఎఫ్ బృందాలు గాలిస్తున్నాయి. మరో విషాద ఘటనలో

పాఠశాల నుంచి కుమారుడిని తీసుకుని వస్తున్న యులోజియస్ సెల్వరాజ్ అనే మహిళ, ఆమె ఏడేళ్ల కుమారుడు ఆంటోనీ బెస్ట్ బస్సు ఢీకొని ప్రాణాలు కోల్పోయారు.
రికార్డు స్థాయి వర్షపాతం ముంబైలో కేవలం 81 గంటల వ్యవధిలోనే 550 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. ఇది దాదాపు ఆగస్టు నెల సగటు వర్షపాతంతో సమానం కావడం గమనార్హం. నగరానికి తాగునీరు అందించే ఏడు సరస్సుల లో ఒకటైన విరార్ సరస్సు నిండి పొంగిపొర్లుతుంది. రత్నగిరి, రాయగడ్, హింగోలి జిల్లాల్లో కూడా భారీ వర్షాలు కురుస్తు న్నాయని, అధికారులు అప్రమత్తంగా ఉండాలని సీఎం ఫడ్నవీస్ ఆదేశించారు.

## జిన్నారం మండల నూతన ఎస్సై హనుమంత్ నీ ఘనంగా సన్మానించిన జిన్నారం యువజన సంఘాల నాయకులు

### శాంతి భద్రతల పరిరక్షణలో యువజన సంఘాల ద్వారా సంపూర్ణ సహకారం అందిస్తాం

సత్యమేవ జయతే న్యూస్/ జిన్నారం సంగారెడ్డి జిల్లా న్యూస్ ఆగస్టు 19 సంగారెడ్డి జిల్లా స్టాఫ్ రిపోర్టర్:సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల కేంద్రంలో ఇటీవల జిన్నారం పోలీస్ స్టేషన్లో నూతనంగా సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గా బాధ్యతలు చేపట్టిన హనుమంత్ నీ జిన్నారం గ్రామ యువజన సంఘాల నాయకులు దళితరత్న డా.ఏర్పుల శ్రీనివాస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్, గొర్ల శ్రీనివాస్ యాదవ్ పటాన్చెరు తాలూకా కన్వీనర్ యువజన సంఘాల సమితి, బహుజన ఉద్యమ నాయకుడు మాజీ ఎంపిటిసి పుట్టి భాస్కర్, చైతన్య యువజన సంఘం నాయకులు ముని నర్సింలు, పొట్టి భాస్కర్, యువజన నాయకుడు ఎనగండ్ల నరేందర్, ప్రముఖ జానపద కళాకారుడు ఏర్పుల వినేష్, పాత్రికేయులు చంద్రారెడ్డి, సుధా,లు శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది, ఈ సందర్భంగా జిన్నారం గ్రామ యువజన నాయకులు మాట్లాడుతూ జిన్నారం మండలంలో ప్రజాశాంతిని నెలకొల్పుటకు



పోలీసు శాఖ నుండి తీసుకునే చర్యల దృశ్య, ప్రజారక్షణ కొరకు తలపెట్టి సామాజిక సాంస్కృతిక కార్యక్రమాలకు యువజన సంఘాలు మద్దతు తెలుపుతామన్నారు, అనంతరం నూతన ఎస్సై హనుమంతు మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో స్థానిక యువజన నాయకులు స్వచ్ఛంద సంస్థలు ముందుకొచ్చి చట్టాల పైన అవగాహన పెంపొందించుకొని నేర రహిత సమాజాన్ని నిర్మించుటకు కంకణ బదులు కావాలని పోలీసులకు సహకరించాలని ఈ సందర్భంగా కోరడం జరి

# సైకోల ఏడుపులే ఏపీ రాజధానికి దీవెనలు!!

సత్యమేవ జయతే – ఆంధ్రప్రదేశ్ ఆంధ్రప్రదేశ్ : ఆంధ్రప్రదేశ్ రాజధానిపై సొంత ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. దానికి తగ్గట్లుగా నిర్మాణాలు జరుగుతున్నాయి. నిధుల సమస్య లేకుండా చంద్రబాబు చూశారు. కాంట్రాక్టర్లు వేగంగా పనులు చేసేలా ఎకో సిస్టమ్‌ను రెడీ చేశారు. అన్ని విధాలుగా పనులు జరుగుతున్నాయి. ప్రైవేటు పెట్టుబడుల కోసం పెద్ద ఎత్తున ప్రయత్నాలు చేస్తున్నారు. ఇదంతా ఓ వైపు మరో వైపు ఓ ముఠా.. హైదరాబాద్‌లో, విదేశాల్లో మకాం పెట్టి సోషల్ మీడియా సైకోల్ని అమరావతి మీద ఫేక్ ప్రచారాలకు వాడేస్తున్నారు. అమరావతిపై తప్పుడు ప్రచారం చేస్తే వీళ్లకేం వస్తుంది ?. ఆంధ్రప్రదేశ్ పై కుట్రలు చేస్తే వీళ్లకేం వస్తుంది ?.
వర్షాలు పడితే చాలు.. అమరావతి మునిగిపోయిందహో అని వచ్చేస్తున్నారు సైకోబిడ్డలు. వీరి బాధేంటో ఎవరికీ అర్థం కాదు. మునిగిపోతే ఎందుకు ఇంత సంతోషపడుతున్నారో అర్థం కాదు. పోనీ మునిగిపోయిందా అంటే%ౌ% ఉండదు. అక్కడికి పది కిలోమీటర్ల దూరంలో ఏదైనా వాగు పొంగితే ఆ ఫోటోలు వీడియోలు ఎత్తుకొచ్చేస్తారు. వారు పెట్టిన ఫోటోలు..వీడియోల్లో పనులు జరుగుతున్న ప్రాంతమే ఉండదు. ఐకానిక్ టవర్లు కట్టడానికి పునాదులు తీస్తే ఆ పునాదుల్లో నీరు చేరితే.. అదే మునిగిపోయిందంటారు. వాళ్లు ఇల్లు కట్టేటప్పుడు పునాదులు తీసినప్పుడు వర్షం పడితే.. నీళ్లు చేరక ఏం చేరుతాయి ?. ఎంత పెద్ద వర్షం పడినా అమరావతిలో ఒక్క రోజు కూడా పనులు ఆగలేదు. శరవేగంగా జరుగుతున్నాయి. క్షేత్ర స్థాయిలో చూసేవారికి తెలుసు. అమరావతిలో నివసించేవారు ఒక్కరు కూడా తమ ప్రాంతంలో నీళ్లు నిలబడిపోయాయని ఫోటోలు పెట్టరు. బయట వాళ్లకే ఫేక్ ఫోటోలతో ఏడ్చేస్తున్నారు.
– కాలపరీక్షకు నిలిచిన అమరావతిపై ఇన్ని ఏడుపులెందుకు ?
అమరావతి కాలపరీక్షకు నిలిచిన రాజధాని. దేవతల రాజధాని పేరు పెట్టుకున్న అమరావతిని ఓ సైకో పాలన ఐదేళ్లు శిథిలంగా మార్చింది. శ్మశానం అని పిలిచేదాకా చేశారు. అంతేనా కుల ముద్ర వేశారు.. వారున్నంత కాలం అమరావతిపై ఎంత కుట్ర చేయాలో అంత కుట్ర చేశారు. ఇప్పుడు కూడా అదే చేస్తున్నారు. అమరావతికి పెట్టుబడులు రాకుండా తప్పుడు ప్రచారాలతో హోరెత్తిస్తున్నారు. ఇలా చేయడం వల్ల ఎవరికి లాభం కలుగుతుంది. ఇంకా పూర్తి స్థాయిలో నిర్మాణం కాని రాజధానిపై ఎందుకు తప్పుడు ప్రచారాలు చేయాలనుకుంటున్నారు%ౌ%?. అమరావతి ఇప్పటికే సైకోల బారిన నుంచి బయటపడి మళ్లీ పరుగందుకుంటోంది. ఇప్పుడు పిల్ల సైకోలు గుంపులు గుంపులుగా మీద పడిపోతున్నారు.
– ఇలా వదిలేయడం కూడా మంచిది కాదు !
సోషల్ మీడియా అకౌంట్ ఉందని.. రాజ్యాంగం భావప్రకటనా స్వేచ్ఛ ఇచ్చిందని ఇష్టం వచ్చినట్లుగా తప్పుడు ప్రచారాలు చేసే వారిని ఉపేక్షించడం సమాజానికి హానికరం అవుతుంది. ముఖ్యంగా కుల ద్వేషం చిమ్మేవారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందే. సమాజంలో అశాంతిని రెచ్చగొట్టేందుకు పూర్తిగా ఫేక్ న్యూస్ మీద ఆధారపడేవారితో సమాజానికి తీవ్ర నష్టం ఉంటుంది. వారందరికీ తగిన బుద్ధి చెప్పాల్సి ఉంటుంది. ఇలాంటి వారి ఏడుపులే అమరావతికి దీవెనలవుతాయి. రాష్ట్రానికి , ప్రజలకు అభివృద్ధి రథ చక్రంగా మారుతుంది. ఒక్కటి మాత్రం నిజం .. వీరంతా ఇంతగా ఏడుస్తున్నారంటే.. ఖచ్చితంగా అమరావతి పురోగతిలో ఉందని అర్థం చేసుకోవచ్చు.

# బీఆర్ఎస్ మద్దతు బీజేపీ అడగలేదా ?



సత్యమేవ జయతే – హైదరాబాద్ హైదరాబాద్ : ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో మద్దతు ఇవ్వాలని జగన్ కు రాజ్ నాథ్ సింగ్ ఫోన్ చేశారని వైసీపీ వర్గాలు ప్రకటించుకున్నాయి. బీజేపీ వైపు నుంచి మాత్రం ఎలాంటి ప్రకటన లేదు. లోక్ సభలో నలుగురు, రాజ్యసభలో ఐదుగురు సభ్యులు వైసీపీకి ఉన్నారు. మరి బీజేపీ ఇప్పుడు.. భారత రాష్ట్ర సమితిని సంప్రదించలేదా అన్న ప్రశ్నలు వస్తున్నాయి. ఇండియా కూటమితో సంబంధం లేని పార్టీలు, బీజేపీకి పరోక్షంగా అయినా మద్దతు పలుకుతున్న పార్టీలకు మరో దారి లేదు. అడిగినా అడగకపోయినా బీజేపీకి మద్దతివ్వాల్సిందే.
అయితే కనీసం అడిగారు కాబట్టి మద్దతిస్తున్నాం అని చెప్పుకోవడానికైనా ఇలా కాల్ వచ్చింది అని చెప్పుకోవచ్చని అనుకుంటున్నారు. కానీ బీఆర్ఎస్ వైపు నుంచి అలా ఫోన్ చేశారన్న లీక్ కూడా రాలేదు. నిజానికి భారత రాష్ట్ర సమితికి లోక్ సభలో ఎంపీలు లేరు. కానీ రాజ్యసభలో నలుగురు ఉన్నారు. నాలుగు ఓట్లు కీలకం కాకపోవచ్చు కానీ.. ఓ పార్టీ ఇతర కూటమి వైపు పోకుండా ఉండాలని బీజేపీ చూసుకుంటుంది. ఇప్పటి వరకూ భారత రాష్ట్ర సమితి ఉపరాష్ట్రపతి ఎన్నికపై ఎలాంటి ప్రకటన చేయలేదు.
ప్రస్తుతం బీఆర్ఎస్ కు జాతీయ స్థాయిలో ఓ స్ట్రాటజీ తీసుకునే పరిస్థితి లేదు. పూర్తిగా తెలంగాణకే పరిమితవ్వాలని నిర్ణయించుకుంది. ఇప్పుడు బీజేపీని వ్యతిరేకించి..కాంగ్రెస్ ను సపోర్టు చేయలేరు. కాంగ్రెస్ ను వ్యతిరేకించి బీజేపీని సపోర్టు చేయలేరు. అందుకే ఉపరాష్ట్రపతి ఎన్నిక ఏకగ్రీవం కావాలని కోరుకుంటారు. ఒక వేళ ఎన్నిక జరిగితే.. రెండు పార్టీలకు దూరం అని .. ఎన్నికల్లో పాల్గొనకుండా ఉండే అవకాశం ఉంది.

## నందమూరి కుటుంబంలో తీవ్ర విషాదం.. హైదరాబాద్ కు బయల్దేరుతున్న చంద్రబాబు

**- ఎన్టీఆర్ కుమారుడు జయకృష్ణ భార్య పద్మజ కన్నుమూత**

**- హైదరాబాద్ ఫిలింనగర్ నివాసంలో తుది శ్వాస**

**- దగ్గుబాటి వెంకటేశ్వరరావుకు స్వయానా సోదరి**

**- దిగ్భ్రాంతిని వ్యక్తం చేసిన సీఎం చంద్రబాబు, కుటుంబ సభ్యులు**

**- జయకృష్ణ నివాసానికి చేరుకుంటున్న నందమూరి కుటుంబం**

సత్యమేవ జయతే – హైదరాబాద్ హైదరాబాద్ : నందమూరి కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. దివంగత ముఖ్యమంత్రి, విశ్వవిఖ్యాత నటుడు ఎన్.టి.రామారావు తనయుడు నందమూరి జయకృష్ణ సతీమణి పద్మజ ఈ ఉదయం మృతి చెందారు. హైదరాబాద్‌లోని ఫిలింనగర్‌లో ఉన్న వారి నివాసంలో ఆమె తుది శ్వాస విడిచినట్లు కుటుంబ వర్గాలు వెల్లడించాయి. రాజమండ్రి ఎంపీ, బీజేపీ నాయకురాలు దగ్గుబాటి పురందేశ్వరి భర్త, మాజీ మంత్రి దగ్గుబాటి వెంకటేశ్వరరావుకు పద్మజ స్వయానా సోదరి. పద్మజ మరణ వార్త తెలియగానే నందమూరి, దగ్గుబాటి కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది.
పద్మజ మరణవార్త తెలుసుకున్న ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఆయన కుటుంబ సభ్యులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. జయకృష్ణ కుటుంబాన్ని పరామర్శించేందుకు, పద్మజ భౌతిక కాయానికి నివాళులు అర్పించేందుకు వారు అమరావతి నుంచి హైదరాబాద్ బయలుదేరనున్నారు.
మరోవైపు, నందమూరి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు ఒక్కొక్కరుగా ఫిలింనగర్‌లోని జయకృష్ణ నివాసానికి చేరుకుని పద్మజ భౌతికకాయానికి నివాళి అర్పిస్తున్నారు. ఆమె మృతితో నందమూరి కుటుంబంలో విషాద వాతావరణం నెలకొంది.

# కడెం ప్రాజెక్టు ని సందర్శించిన జిల్లా ఇన్చార్జ్ మంత్రి వర్యులు జూపల్లి కృష్ణా రావు గారు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ గారు ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్

సత్యమేవ జయతే – నిర్మల్ నిర్మల్ : నిర్మల్ జిల్లా కడెం ప్రాజెక్ట్ ని భారీ వర్షాల నేపథ్యంలో అధికారులతో కలిసి సందర్శించారు.వరద ఉధృతిని దృష్టిలో పెట్టుకుని, అధికారులను అప్రమత్తం చేసి, గేట్లకు అవసరమైన జాగ్రత్తల తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చారు. ప్రజలెవరూ గేట్లు ఎత్తే సమయం లో ప్రాజెక్ట్ పరిసరాల్లో ఉండడం మంచిది కాదన్నారు. రైతులు ఎవరు ఆందోళన చెందవద్దు.. ప్రభుత్వం మీకు అన్ని విధాలా అండగా ఉంటుందని అన్నారు.వారి వెంట పలువురు నిర్మల్ జిల్లా అధికారులు,ప్రజా ప్రతినిధులు నాయకులు ఉన్నారు.

# ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం వేడుకలు




సత్యమేవ జయతే – సంగారెడ్డి సంగారెడ్డి : ఈ సందర్భంగా ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను టి.జి.ఐ.ఐ.సి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రావిణ్య, ఎస్పీ పరతోష్ పంకజ్ప్రారంభించారు... అనంతరం ఈ ఫోటో ఎగ్జిబిషన్ ను వీక్షించారు...ఈ సందర్భంగాటి.జి.ఐ.ఐ.సి చైర్మెన్ నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ ఫోటోగ్రఫీ జర్నలిజం ద్వారా ప్రజల్లో చైతన్యం పెరుగుతోంది. ఒక ఫోటో మనసులను కదిలించే శక్తిని కలిగి ఉంటుంది. విపత్తుల సమయంలో బాధితుల పరిస్థితిని ప్రతిబింబించే చిత్రాలు ప్రజలలో స్పందన కలిగించి సహాయం అందించేందుకు ప్రేరేపిస్తాయి. ఫోటోగ్రఫీ కేవలం కళ మాత్రమే కాదు, అది సమాజానికి అద్దం. ప్రతి జ్ఞాపకాన్ని శాశ్వతం చేసే శక్తి ఫోటోకే ఉంది అని పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య మాట్లాడుతూపగతంతో పోల్చితే ఫోటోగ్రఫీలో అనేక మార్పులు వచ్చాయన్నారు.కొత్త టెక్నాలజీ, ఫ్యాషన్ ప్రతిబింబం, జీవితకాల జ్ఞాపకాల అద్దంపఫోటోగ్రఫీ అన్నారు.ఒక ఫోటో అనేది కేవలం చిత్రం మాత్రమే కాదు, అది సమాజంలోని అనేక కోణాలనుమనముందుంచుతుందనిఅన్నారు .ఒకే ఫ్రేమ్‌లో భావాలను వ్యక్తపరచగల శక్తి ఫోటోగ్రఫీ కేహాఉంది అని అన్నారు...ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ , టీఎన్జిఓ జిల్లా అధ్యక్షులు జావిద్ అలీ, టి జి ఓ జిల్లా అధ్యక్షులు వైద్యనాథ్ ,యువజన సంఘాల రాష్ట్ర అధ్యక్షుడు కూన వేణు,టి యు డబ్లు జెపరాష్ట్ర ఉపాధ్యక్షులు ఫైజల్ ,టి యు డబ్లు జె జిల్లా అధ్యక్షులు యాదగిరి, తెలంగాణ అంబేద్కర్ సేవాసమితి రాష్ట్ర అధ్యక్షుడు కొండాపురం జగన్, జిల్లా ఫోటోగ్రఫీ అసోసియేషన్ అధ్యక్షులు ఆరీఫ్,జనరల్ సెక్రెటర్ సత్యం,
జ్ఞాన తెలంగాణ సంగారెడ్డి జిల్లా ప్రతినిధి కందుకూరి కృష్ణ వివిధ జర్నలిస్ట్ సంఘాల ప్రతినిధులు, పాత్రికేయులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## విశ్వభారత్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా శివ వుల్కందకార్.

సత్యమేవ జయతే – హైదరాబాద్ హైదరాబాద్ : విశ్వభారత్ పార్టీ తెలంగాణ అధ్యక్షుడిగా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన శివ వుల్కందకార్ సోమవారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో విశ్వభారత్ పార్టీ వ్యవస్థాపకురాలు గౌ.శ్రీమతి.శ్రీ.యస్.రమాదేవి గారి సమక్షంలో జరిగిన సమావేశంలో పార్టీ జాతీయ స్థాయి నేతలు మరియు రాష్ట్ర స్థాయి నాయకుల సమావేశంలో పార్టీ వ్యవస్థాపకురాలు గౌ.శ్రీమతి.శ్రీ.యస్.రమాదేవి గారి చేతుల మీదగా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా నియామక పత్రాన్ని అందజేశారు.తదనంతరం యస్.రమాదేవి గారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర లో ప్రజ సమస్యల పరిష్కారానికి మరియు కార్మిక,కర్షక,ఉద్యోగ,విద్యార్థి,యువత,మహిళా నిరుద్యోగుల సమస్యలపై శాంతియుత పోరాట ఉద్యమాలు,పోరాటాలు చేయాలని రాష్ట్ర ప్రజలకు అండగా ఉండాలని ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజ సేవకుల ఎన్నిక ఏప్పుడు,ఏక్కడ ఎలాంటి అవకాశం వచ్చినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా వుండాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షడిగా ఎన్నికైన శివ వుల్కందకార్ మట్లడుతు తెలంగాణ రాష్ట్రం లో పార్టీ ని క్షేత్రాస్తాయి నుండి పటిష్టమైన నాయకత్వం నిర్మాణం కోసం నిరంతరం కృషి చేస్తానని అన్నారు మరియు ప్రజలు పార్టీ ని హక్కున చేర్చుకునే విధంగా కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు.పాలకుల దోపిడీ, దౌర్జన్యాలు,అక్రమాలు,అరాచకాలు పై రాష్ట్ర ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలపై మడమ తిప్పని మాట తప్పని శాంతియుత పోరాటాలు,ఉద్యమాలు చేస్తు తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షల మేరకు పని చేస్తానని అన్నారు.ప్రజ సేవా చేయడానికి ప్రార్టీ నాకు ఇచ్చిన గొప్ప అవకాశం అన్నారు.నాకు ఈ అవకాశం ఇచ్చిన పార్టీ వ్యవస్థాపకురాలు,జాతీయ అధ్యక్షురాలు గౌ.శ్రీమతి శ్రీ యస్. రమాదేవి గారికి మరియు జాతీయ,రాష్ట్ర నాయకులకు పార్టీ కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## దేశంలోనే తొలిసారిగా ఎనర్జీ ఆడిట్ నిర్వహించిన ఆలయంగా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం చరిత్ర సృష్టించింది..

సత్యమేవ జయతే – యాదగిరిగుట్ట యాదగిరిగుట్ట : స్వామివారి అన్నప్రసాదాల నాణ్యత,భక్తులకు కల్పిస్తున్న ఆధునిక సౌకర్యాలు,సంతృప్తికరమైన దర్శన ఏర్పాట్లు,శుభ్రత,పర్యావరణ పరిరక్షణ,పారదర్శక పరిపాలన వంటి అంశాలలో అత్యుత్తమ ప్రమాణాలు పాటించడమే కాకుండా,సమగ్ర నిర్వహణలోనూ ఈ ఆలయం ఆదర్శంగా నిలిచింది..
ఈ కృషికి గుర్తింపుగా ఆలయానికి మూడు ఐఎస్ఓ సర్టిఫికెట్లు (ఐఎస్ఓ 9001, %×ూా% 22000 మొదలైనవి) మరియు గుడ్ గవర్నెన్స్ సర్టిఫికేషన్లు లభించడం గర్వకారణం..
ఇలాంటి విశిష్టతను సాధించినందుకు ఆలయ అధికారులు,సిబ్బంది అందరికీ హృదయపూర్వక అభినందనలు..

## ఎమ్మెల్యే రేపటి జడ్చర్ల నియోజకవర్గ పర్యటన వివరాలు.

– రాజాపూర్ మండలంలో రూ.1 కోటి 59.5 లక్షలతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయనున్న ఎమ్మెల్యే.సత్యమేవ జయతే – జడ్చర్ల జడ్చర్ల : 1)10:30%ూవీ% – రాజాపూర్ మండల కేంద్రంలోని జెకె ప్యాలెస్ లో నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు.
2)12:30%ూవీ% – రాజాపూర్ మండల కేంద్రంలో 30 లక్షల నిధులతో నూతనంగా వేస్తున్న సిసి రోడ్ పనులకు శంకుస్థాపన చేయనున్నారు.
3)1%ూవీ% – మల్లేపల్లి గ్రామంలో 32 లక్షలతో సిసి రోడ్ పనులకు శంకుస్థాపన, పాఠశాల కాంపౌండ్ మరియు అంగన్వాడి భవన నిర్మాణానికి భూమి పూజ చేయనున్నారు..
4)1:30%ూవీ% – కుచర్కల్ గ్రామంలో 60 లక్షల నిధులతో నూతనంగా వేస్తున్న సిసి రోడ్ పనులకు శంకుస్థాపన చేయనున్నారు.
5)2%ూవీ%– చెన్నవెల్లి గ్రామంలో 15 లక్షల నిధులతో నూతనంగా వేస్తున్న సిసి రోడ్ పనులకు భూమి పూజ చేయనున్నారు.
6)2:30%ూవీ%– తిరుమలపూర్ గ్రామంలో 22.5 లక్షల నిధులతో నూతనంగా వేస్తున్న సిసి రోడ్ పనులకు శంకుస్థాపన చేయనున్నారు

## పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ గారి సందేశం.



– ప్రియమైన పటాన్ చెరు నియోజకవర్గ ప్రజలారా !
సత్యమేవ జయతే – పటాన్ చెరు పటాన్ చెరు : 1) ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాల కారణంగా అందరూ అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేస్తున్నాను.
2)విద్యుత్తు స్తంభాలను ఎట్టి పరిస్థితుల్లో ముట్టుకోకూడదు .
3)అత్యవసర పరిస్థితులు తలెత్తినప్పుడు వెంటనే పోలీసు, రెవెన్యూ, పంచాయతీ కార్యదర్శులను సంప్రదించి సహాయం పొందగలరు.
4)మీ ప్రాణ భద్రతకే మా ప్రాధాన్యం. కాబట్టి ప్రతీ ఒక్కరూ జాగ్రత్తగా ఉ ఒడండి.
5)పెంకుటిల్లు ,లోతట్టు ప్రాంతాల్లో నివసించే పిల్లలు, వృద్ధులను ,అందరినీ సంబంధిత అధికారులు సురక్షిత ప్రాంతాలకు తరలించాలి .
6)అధికారులు ప్రజలకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నాను

ఇట్లు
మీ కాట శ్రీనివాస్ గౌడ్
పటాన్ చెరు నియోజకవర్గ ఇన్చార్జి

## సాంప్రదాయ వైభవంగా జడ్చర్లలో బోనాలు %-% ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ప్రత్యేక పూజలు

సత్యమేవ జయతే – జడ్చర్ల జడ్చర్ల : పాత బజార్, బూరెడ్డిపల్లి, 10వ వార్డ్ పోచమ్మ దేవాలయాల్లో పూజలు చేసిన ఎమ్మెల్యే
జడ్చర్ల నియోజకవర్గ కేంద్రంలో భక్తి శ్రద్ధలతో నిర్వహించిన బోనాల ఉత్సవాల్లో జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి గారు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు పాత బజార్ ఊరకుంట పోచమ్మ తల్లి దేవాలయం, బూరెడ్డిపల్లి పోచమ్మ దేవాలయం, 10వ వార్డ్ పోచమ్మ తల్లి దేవాలయంల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి దేవతలను దర్శించుకున్నారు.
బోనాల వేడుకలు సాంప్రదాయ వైభవంగా, అంగరంగ వైభవంగా జరగడం పట్ల ఎమ్మెల్యే గారు ఆనందం వ్యక్తం చేశారు.
"బోనాలు తెలంగాణ ఆచార వ్యవహారాలకు ప్రతీక. తల్లి ఆశీస్సులతో ప్రజలందరికీ సుఖశాంతులు కలగాలి, గ్రామాల అభివృద్ధి మరింతగా కొనసాగాలి" అని ఆయన అన్నారు.
బోనాల ఉత్సవాల్లో మున్సిపల్ చైర్మన్ కోనేటి పుష్పలత నర్సింహులు గారు,స్థానిక కౌన్సిలర్లు,ప్రజా ప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మార్వాడీల నోట్లు కావాలా...ప్రజల ఓట్లు కావాలా

**- స్థానికుల వ్యాపారాల రక్షణకు చట్టం తేవాలి**

**- తెలంగాణేతరులు ఇక్కడ భూమి కొనడానికి వీల్లేదు**

**- మార్వాడీ సమస్య - పరిష్కారాలు' సదస్సులో వక్తల డిమాండ్**

**- గుజరాత్, రాజస్థాన్ వ్యాపారుల దుకాణాల్లో కొనుగోళ్లు చేయవద్దని తీర్మానం**

సత్యమేవ జయతే – హైదరాబాద్ హైదరాబాద్ : మార్వాడీ కమ్యూనిటీ ప్రతినిధులు తెలంగాణ అస్తిత్వాన్ని, సంస్కృతిని కించపరిచేలా మాట్లాడటం తగదని ప్రముఖ సామాజికవేత్త ప్రొఫెసర్ హరగోపాల్ పేర్కొన్నారు. వాళ్ల పెద్ద పెట్టుబడుల ధాటికి తట్టుకోలేక రాష్ట్రవ్యాప్తంగా చిరు వ్యాపారుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమంలో 'మా వ్యాపారాలు మాకే' అన్న నినాదం రాలేదని, ఆలస్యంగానైనా దీని మీద చర్చ మొదలవడం అవసరమని చెప్పారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో 'మార్వాడీ సమస్య – పరిష్కారాలు' అంశంపై జరిగిన సదస్సులో హరగోపాల్ మాట్లాడారు.
తెలంగాణలోని స్థానిక చిరు వ్యాపారులు, చేతివృత్తుల వారికి భరోసా కల్పించేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక విధానాన్ని తీసుకురావాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. మార్వాడీలు తెలంగాణ పల్లెల్లోకి చొరబడి తమ ఉపాధిని ధ్వంసం చేస్తున్నారని ఆర్యవైశ్య, విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ సంఘాల ప్రతినిధులు సదస్సులో ఆందోళన వ్యక్తం చేశారు. మార్వాడీల నోట్లు కావాలా? తెలంగాణ ప్రజల ఓట్లు కావాలా? రాజకీయ నాయకులు తేల్చుకోవాలని డిమాండ్ చేశారు.
మార్వాడీల వల్ల తెలంగాణ జీడీపీ పెరిగిందని బండి సంజయ్ అంటున్నారని, జీఎస్టీ ఎగవేసే వాళ్లతో జీడీపీ ఎలా పెరిగిందో చెప్పాలని ఆర్యవైశ్య మహాసభ ప్రతినిధి సముద్రాల శ్రీకాంత్ ప్రశ్నించారు. తెలంగాణ పండగల స్ఫూర్తిని మార్వాడీలు దెబ్బతీస్తున్నారని ఆర్యవైశ్య చైతన్య పోరాట సమితి అధ్యక్షుడు ప్రేమ్ గాంధీ మండిపడ్డారు. ఆహార ఉత్పత్తులు, సరుకుల కల్తీ దందాలో 97 శాతం మార్వాడీలే ఉన్నారని ఆరోపించారు. ఆభరణాల తయారీలో మార్వాడీలు మోసపూరితంగా వ్యవహరిస్తారని తెలంగాణ విశ్వకర్మ ప్రతినిధి పరిపూర్ణాచారి ఆరోపించారు. ఐదు లక్షల కన్నా తక్కువ జనాభా ఉన్న పట్టణాల్లో తెలంగాణేతర వ్యక్తుల వ్యాపారాలను అనుమతించకుండా ప్రభుత్వం నిబంధనలు తీసుకురావాలని పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ రాఘవాచారి డిమాండ్ చేశారు.
మార్వాడీలు ఇచ్చే చందాల కోసమే రాజకీయ పార్టీల నేతలు వాళ్ల దారుణాలపై పల్లెత్తు మాట అనడం లేదని ప్రముఖ కవి నందిని సిధారెడ్డి విమర్శించారు. కాగా, తెలంగాణలో స్థానికుల వ్యాపారాల రక్షణ కోసం, తెలంగాణేతరులు ఇక్కడ భూములు కొనకుండా ప్రభుత్వం చట్టాలు తేవాలని సదస్సులో తీర్మానించారు. రాష్ట్రంలో నెలకొల్పే ప్రతి సంస్థలో స్థానికులకే 80శాతం ఉద్యోగాలు ఇచ్చేలా నిబంధన తీసుకురావాలని డిమాండ్ చేశారు. గుజరాత్, రాజస్థాన్ వ్యాపారుల వద్ద కొనుగోళ్లు చేయవద్దని పిలుపునిచ్చారు.

## పండుగలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని

**- వినాయక విగ్రహాల ప్రతిష్టాపన మండపాల నిర్వహకులతో**

**- శంషాబాద్ డిసిపి రాజేష్,**




సత్యమేవ జయతే – రాజేంద్రనగర్ రాజేంద్రనగర్ : పండుగలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని శంషాబాద్ డిసిపి రాజేష్ తెలిపారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ పురపాలక పరిధిలో మంగళవారం వినాయక విగ్రహాల ప్రతిష్టాపన మండపాల నిర్వహకులతో శంషాబాద్ డిసిపి ఆఫీసులో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిసిపి రాజేష్ మాట్లాడుతూ పండుగలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలన్నారు. డి సి పి కార్యాలయంలో అడిషనల్ డిసిపి కె పూర్ణచంద్రరావు శంషాబాద్ డివిజన్ ఏసిపి శ్రీకాంత్ గౌడ్, ఆర్ జి ఐ ఏ ఇన్స్పెక్టర్ బాలరాజు, ఆర్ జి ఐ ఏ సబ్ ఇన్స్పెక్టర్లు, మున్సిపల్ కమిషనర్, ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్, తదితరులు పాల్గొన్నారు. మండపాల నిర్వహకులకు డిసిపి పలు సూచనలు చేశారు. అదేవిధంగా నిర్వాహకుల సమస్యలను కూడా తెలుసుకున్నారు. గణేపయ్య నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని అందరు కూడా ఐక్యతగా ఉండి ఆధ్యాత్మిక భావంతో భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా చూడాల్సిన అవసరం ఉందన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల నుంచి నిమజ్జనం వరకు చేయవలసిన పనులకు సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు

## సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేసేవారిపై చర్యలకు అసెంబ్లీ సమావేశాల్లో ప్రత్యేక చట్టం

**వాస్తవాలను తెలియజేసేందుకు ప్రత్యేకంగా ఒక ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీ ఏర్పాటు చేస్తాం**

**అవాస్తవాలను వాస్తవాలుగా చిత్రీకరిస్తూ ప్రజలను అభత్రావాభానికి గురి చేస్తున్నారు**

**ఎపి బ్రాండ్ ను దెబ్బతీసే రీతిలో సోషల్ మీడియాలో లేనిపోని ఆరోపణలు చేస్తున్నారు**

**సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేస్తే తట్టుకోలేక లేనిపోని ఆరోపణలు**

**శ్రీకాంత్ పెరోల్ రద్దు చేసి తిరిగి జైలులో పెట్టాం**

**దానిపై విచారణ జరుగుతోంది**

**రాష్ట్ర హెూంశాఖామంత్రి వంగలపూడి అనిత.**

సత్యమేవ జయతే – అమరావతి అమరావతి : సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తూ ప్రజలను తప్పుదారి పట్టించి అభద్రతా భావానికి గురిచేసే వారిపై ఇకపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోనుందని దీనిపై వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో ప్రత్యేక చట్టాన్ని కూడా తీసుకురానున్నట్టు రాష్ట్ర హెూం మరియు విపత్తుల నిర్వహణ శాఖామంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు.మంగళవారం రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక సోషల్ మీడియాలో విషం చిమ్ముతూ వాస్తవాలను అవాస్తవాలుగా చిత్రీకరించి ప్రజలను తప్పుదోవ పట్టించడమే గాక అభద్రతా భావానికి గురి చేస్తున్నారని ఇకపై అలాంటి దుష్ప్రచారాలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకునే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టనుందని స్పష్టం చేశారు.అంతేగాక ప్రత్యేకంగా ఒక ప్యాక్ట్ ఫైండింగ్ కమిటీని కూడా ప్రభుత్వం ఏర్పాటు చేసి వాస్తవాలేమిటో ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేయడం జరుగుతుందని అన్నారు.అమరావతి మునిగిపోయిందని విజయవాడ ప్రకాశం బ్యారేజి గేట్లు పనిచేయడం లేదని పలు అసత్య ప్రచారాలను సోషల్ మీడియాలో ఇష్టారీతిన ప్రసారం చేస్తూ ప్రభుత్వంపై మూకుమ్మడి దాడి చేస్తున్నారని ఇకపై అలాంటి తప్పుడు వార్తల ప్రసారాలను సమర్ధవంతంగా తిప్పకొట్టడం తోపాటు అందుకు కారకులపై చట్టప్రకారం చర్యలు తీసుకోనున్నట్టు మంత్రి అనిత స్పష్టం చేశారు.
కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలన్నీ విజయవంగా అమలు చేయడంతో ప్రతిపక్షపార్టీ తట్టులేక పోతోందని అందుకే సోషల్ మీడియా వేదికగా దుష్ప్రచారాన్ని చేస్తోందని హెూం మంత్రి అనిత విమర్శించారు.ఇది ఆపార్టీకి వారసత్వంగా వచ్చిన సమస్యగా ఉందని ఆమె ఎద్దేవా చేశారు.ఒక్క ఆగష్టు నెలలోనే తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ,నేతన్నలకు,నాయి బ్రాహ్మణులకు 200 వరకూ ఉచిత విద్యుత్,స్త్రీశక్తి పథకం కింద మహిళలందరికీ ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పించడం జరిగిందని అన్నారు. నాలుగు రోజుల్లో సుమారు 20 లక్షల మందికి పైగా మహిళలు ఉచిత బస్సుల్లో ప్రయాణించి సుమారు 20 కోట్ల రూ.ల వరకూ లబ్ది పొందారని తెలిపారు.అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుంటే ఎపి బ్రాండ్ ఇమేజ్ ను దెబ్బతీసే విధంగా ప్రతిపక్ష వైసిపి వారి అనుబంధ మీడియా సోషల్ మీడియా ద్వారా తప్పుడు ప్రచారం చేస్తున్నారని మంత్రి అనిత పేర్కొన్నారు.ఎపి బ్రాండ్ ఇమేజ్ గురించి మాట్లాడాలంటే ముందుగా గుర్తువచ్చేది సియం చంద్రబాబు నాయుడేనని అలాంటి ప్రభుత్వంపై లేనిపోని ఆరోపణలు చేయడమేమిటన్నారు. అమరావతిపై లేనిపోని రాతలు రాసేవారిపై కేసులు పెడతామని ఆనాడు రఘురామ కృష్ణ రాజుపై కాదు ఈనాడు మీరు పెడుతున్న తప్పుడు పోస్టులపై రాజద్రోహం కేసులు పెట్టాలని అన్నారు.ఇకపై ఇలాంటి తప్పుడు పోస్టులు పెట్టవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సియం స్పష్టం చేశారని మంత్రి అనిత పునరుద్ఘాటించారు.అసాంఘిక శక్తులను ఎలా అరికట్టాలో చంద్రబాబుకు బాగా తెలుసని అలాంటి శక్తులపై ఉక్కుపాదం మోపుతామని శాంతిభద్రతల విషయంలో రాజీలేదు హెూం మంత్రి అనిత స్పష్టం చేశారు.
శ్రీకాంత్ అనే వ్యక్తి పెరోల్ రద్దు చేశాం–ప్రస్తుతం జీవితఖైదు అనుభవిస్తున్నాడు:మంత్రి అనిత
పెరోల్ రావడం వెనుక ఏముంది ఎవరున్నారనే దానిపై పూర్తిగా విచారణ జరుపుతున్నామని ఈసంఘటనలో ఎవరున్నా వారిపై చట్టప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని హెూంమంత్రి అనిత స్పష్టం చేశారు.శ్రీకాంత్ విషయంలో ఎస్కార్ట్ సిబ్బందిపై కూడా తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు.క్రిమినల్ రికార్డు ఉన్న వ్యక్తికి పెరోల్ వచ్చిందని జైలు అధికారి చెప్పారని వెంటనే అతని పెరోల్ రద్దు చేసి తిరిగి జైలుకు పంపామని అన్నారు.ఈఘటనలో పోలీస్ అధికారులు ఎవరున్నా వారిపై కూడా విచారణ అనంతరం తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.అరుణ అనే మహిళ దిశా ఫౌండేషన్ కు సెల్ఫ్ డిక్లేర్డ్ సెక్రటరీ అని ఆమె నుంచి హెూంశాఖ పేషీకి ఫోన్ వచ్చిందని దానిపై కూడా దర్యాప్తు చేస్తున్నామని ఆమె గురించి ఆమె వెనుకున్న వారి గురించి ఆరా తీస్తున్నాని తెలిపారు.

## చెకప్ కోసం తీసుకెళితే తప్పించుకుని పారిపోయిన ఖైదీ.. గాంధీ ఆసుపత్రిలో ఘటన

సత్యమేవ జయతే – సికింద్రాబాద్ సికింద్రాబాద్ : దోపిడీ కేసులో అరెస్టు చేసిన నిందితుడిని వైద్య పరీక్షల కోసం పోలీసులు ఆసుపత్రికి తీసుకెళ్లగా.. టాయిలెట్ కి వెళ్లి వస్తానని చెప్పి పరారయ్యాడు. సికింద్రాబాద్ లోని గాంధీ ఆసుపత్రిలో జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రెండు రోజుల క్రితం సోహైల్ అనే వ్యక్తిని ఓ దోపిడీ కేసులో అరెస్టు చేశారు. చర్లపల్లి జైలుకు తరలించే క్రమంలో నిబంధనల మేరకు వైద్య పరీక్షలు నిర్వహించేందుకు గాంధీ ఆసుపత్రికి తీసుకొచ్చారు.
ఈ క్రమంలో టాయిలెట్ కని చెప్పి వెళ్లిన సోహైల్.. వెంటిలేటర్ నుంచి దూకి పారిపోయాడు. దీంతో మరో కేసు నమోదు చేసిన పోలీసులు.. సోహైల్ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. కాగా, దోపిడీతో పాటు పలు ఇతర కేసుల్లోనూ సోహైల్ నిందితుడని అధికారులు తెలిపారు.

## రైతు నుంచి రూ. 50,000 లంచం తీసుకున్న తహసీల్దార్, సర్వేయర్

సత్యమేవ జయతే – రంగారెడ్డి రంగారెడ్డి : రంగారెడ్డి జిల్లా ఆమన్గల్ తహసీల్దార్ కార్యాలయంలో ఏసీబీ అధికారుల దాడులు
రైతు పాసు బుక్కులో జెండర్ కరెక్షన్ కోసం డబ్బులు డిమాండ్ చేసిన తహసీల్దార్ సీహెచ్ లలిత, సర్వేర్ రవి రైతు నుంచి గతంలోనే రూ. 50,000 లంచం తీసుకున్న తహసీల్దార్, సర్వేయర్
మళ్లీ లక్ష రూపాయలు కావాలని రైతు వద్ద డిమాండ్ చేసిన తహసీల్దార్, సర్వేయర్ ఏసీబీని ఆశ్రయించిన బాధితుడు లంచం డిమాండ్ నిర్ధారణ కావడంతో ఇద్దరిని అదుపులోకి తీసుకున్న ఏసీబీ అధికారులు.

## కడెం ప్రాజెక్టు ని సందర్శించిన జిల్లా ఇన్చార్జ్ మంత్రి వర్యులు జూపల్లి కృష్ణా రావు గారు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ గారు ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ గారు

సత్యమేవ జయతే – నిర్మల్ నిర్మల్ : నిర్మల్ జిల్లా కడెం ప్రాజెక్ట్ ని భారీ వర్షాల నేపథ్యంలో అధికారులతో కలిసి సందర్శించారు.
వరద ఉధృతిని దృష్టిలో పెట్టుకుని, అధికారులను అప్రమత్తం చేసి, గేట్లకు అవసరమైన జాగ్రత్తల తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చారు. ప్రజలెవరూ గేట్లు ఎత్తే సమయం లో ప్రాజెక్ట్ పరిసరాల్లో ఉ ఒడడం మంచిది కాదన్నారు. రైతులు ఎవరు ఆందోళన చెందవద్దు.. ప్రభుత్వం మీకు అన్ని విధాలా అండగా ఉంటుందని అన్నారు.వారి వెంట పలువురు నిర్మల్ జిల్లా అధికారులు,ప్రజా ప్రతినిధులు నాయకులు ఉన్నారు.

# ఎల్కూర్ మహేష్ మాదిగ పై కత్తితో దాడి చేసిహత్యాయత్నం చేసిన వ్యక్తిని వెంటనే అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలి

**- మాచర్ల ప్రకాష్‌భీమ్ ఆర్మీ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఇన్చార్జ్**

**- అల్లంపూర్ నియోజకవర్గం కో ఆర్డినేటర్ ఎక్లాస్ పురం పుట్ట ప్రసాద్**

సత్యమేవ జయతే - జోగులాంబ గద్వాల జోగులాంబ గద్వాల : మల్దకల్ మండలం ఎల్కూర్ గ్రామంలో నిన్న సోమవారం సాయంత్రం మహేష్ మాదిగ పై అదే గ్రామానికి చెందిన బోయ నీలి బిసన్న అనే వ్యక్తి పాత కక్షల ను మనసులో పెట్టుకొని మహేష్ మాదిగ పై కత్తితో దాడి చేసి హత్యాయత్నం చేసిన వ్యక్తిని వెంటనే అరెస్టు చేసే రిమాండ్ చేయాలని భీమ్ ఆర్మీ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఇన్చార్జ్ మాచర్ల ప్రకాష్ అన్నారు దళితుడిపై జరిగిన సంఘటనను తీవ్రంగా ఖండించారు కుల వివక్షతో ప్రాణాలు తీసేలా కత్తితో దాడి చేయడం అంటే చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడమే అవుతుందని అన్నారు. జరిగిన సంఘటనపై పోలీసులు పూర్తిస్థాయిలో విచారణ జరిపి నిందితులపైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి,నిందితులను వెంటనే అరెస్ట్ చేసి రిమాండ్ చేయాలని భీమ్ ఆర్మీ నుండిహోహోడిమాండ్ చేశారు, ఇలాంటివి దళితులపై జరగకుండా కఠినమైన చర్యలు పోలీసు అధికారులు తీసుకోవాలని అన్నారు, దళితులు ఐక్యమత్యం లేకపోవడం వలనే ఇతర వర్గాలతో కుల వివక్షకు గురై దాడులకు గురవుతున్నారని, దళితులు ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా అట్టడుగున ఉన్నందుకే దాడులకు గురవుతున్నారని అన్నారు, పిడికిలి బిగించి , సంఘటితశక్తిగా మారాలని అన్నారు, దళితులు రాజకీయంగా సామాజికంగా ఆర్థికంగా ఎదిగేందుకు ఐక్యమత్యం కావాలని అన్నారు, దళితుల మీద జరిగే నేరాల మీద భీమ్ ఆర్మీ పోరాడుతుందని అన్నారు, కఠిన చర్యలు తీసుకోకపోతే వెంటనే చట్టపరమైన చర్యలకు పోరాడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మహేష్, యువరాజు, దేవరాజు,గబ్రేల్, యెహాన్, తదితరులు పాల్గొన్నారు.

# పేరు ప్రముఖం... ప్లేట్లో పురుగుల ఆహారం...

**మద్రాస్ హొటల్లో దోశలో బొద్దింక .. ప్రశ్నించిన వినియోదారులపై వాగ్వాదం.. పట్టించుకోని ఆహార తనిఖీ మున్సిపల్ అధికారులు. మున్సిపల్ కమిషనర్ తనిఖీ చేయాలి...**

సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా ప్రతినిధి : వికారాబాద్ జిల్లా వికారాబాద్ మున్సిపల్ కేంద్రంలోని బీజేఆర్ చౌరస్తా లో ఉన్న మద్రాస్ హొటల్లో దోశలో బొద్దింక దర్శనం. ఆహార భోజనానికి హొటళ్లకు వెళ్లిన కొందరు.. పురుగుల భోజనం తింటున్నారు. కుళ్ళిన , పుచ్చిన, ఎండిన కూరగాయలనే వండేస్తున్నారు. వంట ప్రదేశం ఎంత అపరిశుభ్రంగా ఉంటుందో ఒక్కసారి చూస్తే హొటల్లో భోజనానికి మనం వేముఖత తెలుపుతాం. వికారాబాద్ లో ఇలానే జరిగింది ఈ ఘటన మంగళవారం నాడు వికారాబాద్ జిల్లా కేంద్రంలో పేరొందిన మద్రాస్ హొటల్ లో జరిగింది. పూర్తి వివరాల్లోకి వెళితే చినుకులు పడుతున్న చలికి ఏదైనా ఒకటి గరం గరం తినాలనే ఆలోచనతో కొంతమంది స్నేహితులు కలిసి మద్రాస్ హొటల్ కు బయలుదేరారు. అందరు కూర్చొని కొద్దిసేపు కబుర్లు చెబుతూ మసాలా దోశలు ఆర్డర్ ఇచ్చారు. స్నేహితుల ముచ్చట్లు ముగించక ముందే ఇచ్చిన దోష ఆర్డర్ టేబుల్ పైకి రానే వచ్చింది. గరంగరం తిందామనే ఆలోచనతో అందంగా చుట్టుకొచ్చిన దోశను తిందామనే విప్పి చూడగా ఆ దోషలో నలుపు రంగుతో కూడిన కోరమేను పోలిన బొద్దింక ఒకటి కనిపించింది అంతలోనే మిగతా స్నేహితుల ఎవరు కూడా ఆ దోషాలను తినకండి అని ఒకరికి ఒకరు సమాధానం చెప్పుకుంటూ లేచి బయటికి వెళ్లారు. కౌంటర్ దగ్గర హొటల్ యజమాని కనిపించగా సార్ దోశలో బొద్దింక వచ్చింది అని యజమానితో చెప్పగా ఆ అవును వస్తది మీకు ఇష్టమైతే తినండి లేదంటే డబ్బులు కట్టి వెళ్ళండి అని దురుసుగా సమాధానం ఇచ్చాడు. తిందామని వెళ్లిన ఆ స్నేహితులకు ఆ హొటల్లో నిరాశే ఎదురయింది. చేసేది ఏమీ లేక ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాక బిల్ కట్టేసి బయటికి వచ్చారు. అంతలోనే అక్కడ కొంతమంది పాత్రికేయులు కనిపియ్యగా వారితో హొటల్లో జరిగిన తతంగమంతా వివరించారు. వికారాబాద్ లో కొంతమంది భోజన హొటల్స్ నిర్వాహకులు భోజనాల ఏర్పాటు సందర్భంగా సరైన జాగ్రత్తలు పాటించడం లేదని పట్టణవాసులు వాపోతున్నారు. హొటలలో పురుగులు రావడం పరిపాటిగా మారింది. భోజనంలో పురుగులు రాగా ప్రశ్నించిన వినియోగదారులపై హొటల్ యాజమాన్యం వాగ్వాదానికి దిగడం జరిగింది.

పురుగుల భోజనం... ప్రశ్నిస్తే వాగ్వాదం.

రుచి శుభ్రంగా ఉన్న భోజనం చేద్దామని హొటల్ కు వెళ్లిన వినియోదారులకు మసాలా దోశలో బొద్దింకలు కనిపిస్తున్నాయి. ఎంతో ఇష్టంగా నచ్చిన ఆహారం చేద్దామని డబ్బులు పెట్టి మరీ ప్రైవేట్ హొటళ్లకు వెళ్లిన వినియోదారులకు భోజనం మధ్యలోనే వాంతులు సైతం చేసుకుంటున్నారు. మంగళవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని బిజేఆర్ చౌరస్తాలో ఉన్న పేరు పొందిన మద్రాస్ హొటల్లో దోశలో బద్దింక వచ్చిన ఘటన చోటు చేసుకుంది. భోజనంలో పురుగులు రావడం ఏంటని ప్రశ్నించారు. దీంతో హొటల్ యాజమానులు తప్పును కప్పిపుచ్చు కుంటూ సదారు వినియోదారులపై వాగ్వాదం చేశారు.

# తెలంగాణలో మరో రెండు విమానాశ్రయాలు!

సత్యమేవ జయతే - హైదరాబాద్

హైదరాబాద్ : తెలంగాణలో విమానయాన రంగం కొత్త ఊపు అందుకోబోతోంది. వరంగల్, ఆదిలాబాద్‌లలో నిలిచిపోయిన విమానాశ్రయ ప్రణాళికలు ఇప్పుడు మళ్లీ కదలికలు మొదలుపెట్టాయి. ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ) ఈ రెండు నగరాల్లో బ్రౌన్‌ఫీల్డ్ విమానాశ్రయాలను వచ్చే రెండేళ్లలో అందుబాటులోకి తేవాలని నిర్ణయించింది.

ఇప్పటికే వరంగల్ మామునూరు ఎయిర్‌పోర్ట్ కోసం అవసరమైన భూసేకరణ దాదాపు పూర్తయింది. 253 ఎకరాల భూమికి రూ.205 కోట్లు విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం, ఈ ప్రాజెక్టు పట్ల తన కట్టుబాటును స్పష్టంగా చూపించింది. మామునూరు ఎయిర్‌పోర్ట్ అభివృద్ధి మొదట చిన్న విమానాలకే పరిమితం చేయాలనుకున్నారు. కానీ రాష్ట్ర విజ్ఞప్తి మేరకు ఏఏఐ పెద్ద విమానాలు, కార్గో ఫ్లైట్లకూ సదుపాయాలు కల్పించాలని నిర్ణయించింది. అంటే ఏ320, బోయింగ్ 737 లాంటి వాణిజ్య విమానాల రాకపోకలకు కూడా ఈ ఎయిర్‌పోర్ట్ సిద్ధమవుతుందన్నమాట.

ఈ ఏడాది చివర్లోనే పనులు ప్రారంభించేలా సన్నాహాలు జరుగుతున్నాయి. వరంగల్ అభివృద్ధికి ఇది కీలకమైన అడుగుగా భావిస్తున్నారు. ఇక ఆదిలాబాద్‌లో ఇప్పటికే 362 ఎకరాల వాయుసేన స్థలం ఉంది. దానిని వినియోగించుకుంటూ మిగతా భూసేకరణ కూడా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనుంది. ఏఏఐ వచ్చే రెండు సంవత్సరాల్లో ఈ ఎయిర్‌పోర్టును కూడా పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకుంది.

తెలంగాణ ప్రభుత్వం 2027 జూన్ నాటికే పనులు పూర్తయ్యేలా



కసరత్తు చేస్తుండగా, కేంద్రం డిసెంబర్ వరకు గడువు పెట్టినట్లు సమాచారం. రెండు ప్రాజెక్టులు పూర్తైతే తెలంగాణలో వాయు ప్రయాణం మరింత విస్తరించనుంది. వరంగల్ విమానాశ్రయానికి ప్రత్యేకమైన చారిత్రక ప్రాధాన్యం ఉంది. నిజాం కాలంలోనే ఇక్కడి నుంచి విమానాలు ఎగిరాయి. భారత్ చైనా యుద్ధ సమయంలో కీలకమైన సేవలు అందించాయి.

కానీ గత మూడు దశాబ్దాలుగా ఈ ఎయిర్‌పోర్ట్ మూతపడే ఉంది. ఇప్పుడు మళ్లీ పునరుద్ధరించాలనే ప్రయత్నం విజయవంతమైతే, వరంగల్ వాసుల కల నిజమవుతుంది. హైదరాబాద్ తర్వాత రాష్ట్రంలో రెండో అతిపెద్ద నగరంగా అభివృద్ధి చెందుతున్న వరంగల్‌కి ఈ ప్రాజెక్టు కొత్త ఊపును తీసుకురానుంది. ఈ రెండు విమానాశ్రయాలు అందుబాటులోకి వస్తే, తెలంగాణలో పర్యాటకానికి, వాణిజ్యానికి, పరిశ్రమలకు పెరుగుదల ఖాయం.

ప్రత్యేకంగా వరంగల్‌లో ఐటీ, ఎడ్యుకేషన్, హ్యాండ్లూమ్ రంగాల అభివృద్ధికి ఇది తోడ్పడుతుంది. ఆదిలాబాద్‌లో ఖనిజ, అటవీ సంపద ఆధారిత వ్యాపారాలకు కొత్త అవకాశాలు లభిస్తాయి. మొత్తానికి ఈ రెండు ప్రాజెక్టులు తెలంగాణ రవాణా రంగానికే కాకుండా, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు కూడా కొత్త రెక్కలు ఇస్తాయని చెప్పొచ్చు.

## ఐజ పట్టణంలో ప్రపంచ ఘనంగా ఫోటోగ్రఫీ దినోత్సవం

**- ముఖ్య అతిథులు: అఖిలపక్ష కమిటీ నాయకులు నాగరదొడ్డి వెంకట రాములు, దండోరా ఆంజనేయులు, పులికల్ భీమన్న**



సత్యమేవ జయతే - జోగులాంబ గద్వాలజోగులాంబ గద్వాల : జోగులాంబ గద్వాల జిల్లా, ఐజ మున్సిపాలిటీ కేంద్రంలో తెలంగాణ చౌరస్తా నందు లక్ష్మీ ఫోటో స్టూడియో దగ్గర ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని ఐజ మండలములోని ఫోటోగ్రఫీ దినోత్సవం జరుపుకున్నారు.

ఈ సందర్భంగా ఫోటోగ్రఫీని కనుగొన్న లూయిస్ డాగురే గారి చిత్రపటానికి పూలమాలతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఫోటోగ్రఫీ ప్రపంచంలో ఎంత కీలకమైనదో గుర్తు చేశారు. అలాగే ఫోటో అనేది ప్రతి మనిషికి తీపి గుర్తుగా గత కాలపు గుర్తులును స్మరించుకొనుటకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఎంతో ఆనందంగా ఉంటుందని గుర్తు చేసుకున్నారు. ఫోటోగ్రఫీకి ఉన్నటువంటి నైపుణ్యతకు జాతీయ అంతర్జాతీయ గుర్తింపు కూడా లభించింది అన్నారు. ఫోటోగ్రఫీలో ఎంతోమంది పెద్దపెద్ద అవార్డులు అందుకున్న వారు ఉన్నారన్నారు. కనుక ఫోటోగ్రఫీలో పనిచేస్తున్నటువంటి వారు కెమెరాను వాడుతున్నటువంటి వారు వాటి యొక్క నెలకువలు గల నైపుణ్యంతో ఫోటోను తీయాల్సిన అవసరం ఎంత ఉందని గుర్తు చేశారు. అలాగే ఫోటోగ్రాఫర్లకు ప్రత్యేకంగా ఒక భవనం లేదు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని తెలియజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో సీనియర్ ఫోటోగ్రాఫర్లు రామకృష్ణ, భాష,, మల్లికార్జున్, మాజీ అధ్యక్షుడు గోవిందు నాయుడు, మాజీ ఉపాధ్యక్షుడు నాగరాజు గౌడు, మాజీ జనరల్ సెక్రెటరీ తిరుమల్, సభ్యులు మమ్మద్, పరమేష్ నాయుడు, అశోక్ గౌడ్, మోహన్, నరేష్, శ్రీకాంత్ రెడ్డి, హరిప్రసాద్, విజయ్ కుమార్ గౌడ్, ఖదీర్ భాష, రాంబాబు గౌడు, రవి, వెంకటేష్, రాజేంద్ర గౌడు తదితరులు పాల్గొన్నారు.

## కొవ్వు కరిగేందుకు చిట్కాలు

మన శరీరంలో పేరుకుపోయిన కొవ్వును కరిగించుకునేందుకు మొదటగా అందరూ ఎంచుకునే మార్గం రన్నింగ్. లేదంటే జిమ్‌లో కసరత్తులు చేయడం. అయితే మనకు బాగా తెలిసిన ఇవి మాత్రమే కాదు, మరికొన్ని చిట్కాలు మన శరీరాన్ని ప్రతిరోజూ కొవ్వును కరిగించే యంత్రంగా మారుస్తాయి. అవేంటంటే..

**7-9 గంటల నిద్ర:** సరిపడా నిద్రలేకపోవడం వల్ల మన జీవక్రియ 20-30శాతానికి తగ్గిపోతుంది. దాంతోపాటు కొవ్వును నిల్వచేసే హార్మోన్లు పెరిగిపోతాయి. అందుకే కండరాలు బలంగా మారేందుకు, కొవ్వు పేరుకుపోకుండా ఉండేందుకు ప్రతిరోజు 7 నుంచి 9 గంటల నిద్ర తప్పనిసరి.

**8వేల అడుగులు:** ప్రతిరోజు 8000 అడుగులు ప్రశాంతంగా నడవడం వల్ల ఒత్తిడి లేకుండానే కొవ్వు కరుగుతుంది. అంటే ఈ నడకలో మరీ వేగం అక్కర్లేదన్నమాట.

**3-4 సార్లు వెయిట్ ట్రైనింగ్:** కండరాలు బలంగా ఉండేందుకు వారంలో 3-4సార్లు వెయిట్ ట్రైనింగ్ చేయడం వల్ల మనం విశ్రాంతి తీసుకుంటున్నప్పుడు కూడా కేలరీలు ఖర్చవుతాయి. ఇది జీవక్రియకు ప్రయోజనాన్ని చేకూరుస్తుంది.

**ప్రొటీన్ ఫుడ్:** మనం ప్రతిరోజు ప్రొటీన్లు అధికంగా ఉండే భోజనాన్ని తీసుకోవాలి.ప్రొటీన్లలో30శాతం కేలరీలుజీవక్రియలోనే ఖర్చవుతా యి. ఇవ్వి కొవ్వును కరిగించేందుకు ఉపయోగకరంగా ఉంటాయి.

**నీళ్లు తాగండి:** భోజనం చేసేముందు నీళ్లు తాగడం వల్ల జీవక్రియ 30శాతం పెరుగుతుంది.

# పీహెచ్‌డీ డాక్టరేట్ పట్టా అందుకున్న కిషోర్





సత్యమేవ జయతే-కొండాపూర్ కొండాపూర్ మండలం సైదాపూర్ గ్రామనికి చెందిన మంగళారం కిషోర్ ప్రఖ్యాత గాంచిన ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి పీహెచ్‌డీ డాక్టరేట్ పట్టా అందుకున్నారు. డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ లో %-% 2024 లో డాక్టరేట్ ను ప్రకటించింది. మంగళవారం ఉస్మానియా యూనివర్సిటీ 84వ వార్షికోత్సవం సందర్భంగాఠాగూర్ ఆడిటోరియంలో నిర్వహించిన కాన్వకేషన్ డే కార్యక్రమంలో ఓయూ చాన్సలర్, రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ఇస్రో చైర్మన్ డాక్టర్ నారాయణ్, ఓయూ వైస్ చాన్సలర్ కుమార్ మొగుళం చేతుల మీదుగా కిషోర్ డాక్టరేట్ పట్టా అందుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ కిషోర్ మాట్లాడుతూ చిన్ననాటి నుంచి నన్ను చదువుకోడానికి మా తండ్రి, నా అన్నల ప్రోత్సహిస్తూ వచ్చారు. వాళ్ల ప్రోత్సాహం వల్ల ఈరోజు నేను పి హెచ్ డి కంప్లీట్ చేసి డాక్టర్ రేట్ పొందుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. నా యొక్క ఎదుగుదలకు సహకరించిన అందరికీ రుణపడి ఉంటానని అన్నారు. గ్రామస్తులు డాక్టర్ కిషోర్ ను అభినందించారు.

## ప్రజా సమస్యలకు పరిష్కారమే ఎక్కడ..!

## గ్రామ సభలు నిర్వహించక.. సమస్యలతో గ్రామాలు...



సత్యమేవ జయతే- కొండాపూర్ ప్రజా సమస్యలు రోజు రోజుకు పెరగడంమే తప్ప పరిష్కారం కావడం లేదని సామాజిక కార్యకర్త రామ్ చందర్ ఓ ప్రకటనలో తెలిపారు.అనంతరం కొండాపూర్ మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలను మంగళవారం పరిశీలించడం జరిగిందని పరిశీలనలో భాగంగా సామాజిక కార్యకర్త రామ్ చందర్ మాట్లాడుతూ.. తెలంగాణలోని అనేక గ్రామాలకు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించక 19 నెలలు గడిచిపోతున్నప్పటికీ, గ్రామాలకు ప్రజాప్రతినిధులు లేక గ్రామాలు సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయి. ప్రధానంగా మానవునికి నిత్యజీవితంలో అవసరమయ్యే సురక్షిత త్రాగునీరు అందడం లేదని,గ్రామల పరిసరాలలో సరియైన పరిశుభ్రత లేక ప్రజలు డెంగ్యూ,మలేరియా, టైఫాయిడ్,డయేరియా వంటి రోగాలతో బాధపడుతూ,కొందరు మృత్యువాత పడుతున్నారు. ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించకుండా నిమ్మకునిరురేతింనట్లు వ్యవహరిస్తుందని,ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతుందని విమర్శించారు.స్పెషలాఫీసర్ పాలనలో గ్రామాల్లో నెలల వారిగా గ్రామసభలు రిజిస్టర్ల నివేదికకు మాత్రమే పరిమితమయ్యాయని,అధికారులు ఆయారామ్! గయారామ్! అనే విధంగా వ్యవహరిస్తున్నారని, తద్వారానే గ్రామీణ ప్రాంతాలు తిరోగమనం దిశగా వెళ్ళిపోతున్నాయని మండిపడ్డారు.వెంటనే గ్రామీణ ప్రాంతాల్లో నెల,నెల క్రమం తప్పకుండా గ్రామసభలు నిర్వహించి ప్రజల సమస్యలు పరిష్కరించే విధంగా చూడాలన్నారు.గ్రామ సభలు నిర్వహించని యెడల,ప్రజా సమస్యలు పరిష్కరించకుంటే ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాని హెచ్చరించారు.

## మహిళలకు గుడ్‌న్యూస్.. తులంపై భారీగా తగ్గిన బంగారం ధర..

గత కొన్ని రోజులుగా బంగారం ధరలు తగ్గుతూనే ఉన్నాయి. ముఖ్యంగా బంగారంపై టారిఫ్‌లు ఉండవన్న ప్రకటన ఊరనిచ్చింది. మరోవైపు, ఆర్బీఐ జోక్యంతో రూపాయి బలపడి బంగారం దిగుమతులు చవకగా మారాయి. దీంతో దేశీయంగా ధరలు స్వల్పంగా తగ్గాయి. మరికొన్ని ..

బంగారం ధరలు దిగి వస్తున్నాయి. గత కొన్ని రోజులుగా పరుగులు పెడుతున్న పసిడి ధరలకు.. గత ఐదారు రోజుల నుంచి క్రమంగా దిగి వస్తోంది. ఎంత తగ్గిన ప్రస్తుతం తులం బంగారం కోనాలంటే లక్ష రూపాయలు పెట్టుకోవాల్సిందే. ఒకప్పుడు 90 వేల వరకు ఉన్న బంగారం ధర.. ప్రస్తుతం లక్ష రూపాయలు దాటేసింది. అయితే నిన్నటితో పోల్చుకుంటే తాజాగా ఆగస్ట్ 20వ తేదీని తులం బంగారం ధరపై రూ.430 వరకు దిగి వచ్చింది. ప్రస్తుతం దేశీయంగా 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర 1,00,740 రూపాయలు ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర 92,340 ఉంది. ఇక 18 గ్రాముల బంగారం ధర 75,550 రూపాయలు ఉంది. ఇక వెండి విషయానికొస్తే దీని ధర కూడా అతి స్వల్పంగా తగ్గింది. ప్రస్తుతం కిలో సిల్వర్ ధర 1,15,900 రూపాయల వద్ద కొనసాగుతోంది. ఇక దేశంలోని ప్రధాన నగరాల్లో తులం ధర ఎంత ఉందో తెలుసుకుందాం.ఈ ధరలు ఉదయం 6 గంటలకు నమోదైనవి మాత్రమే. గోల్డ్‌కు సంబంధించిన వెబ్‌సైట్ల ద్వారా అందిన సమాచారం ప్రకారమే ధరలను అందిస్తున్నాము. రోజులో పెరగవచ్చు.. తగ్గవచ్చు.. లేదా స్థిరంగా కొనసాగవచ్చు.

1. హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 1,00,740 రూపాయలు ఉండగా, 22 క్యారెట్ల ధర 92,340 రూపాయలు ఉంది.
2. ముంబైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 1,00,740 రూపాయలు ఉండగా, 22 క్యారెట్ల ధర 92,340 రూపాయలు ఉంది.
3. ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 10,0,890 రూపాయలు ఉండగా, 22 క్యారెట్ల ధర 92,490 రూపాయలు ఉంది.
4. విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 10,0,740 రూపాయలు ఉండగా, 22 క్యారెట్ల ధర 92,340 రూపాయలు ఉంది.

# ఈ ఒక్క హోమంతో శత్రువులపై సులభంగా విజయం సాధించొచ్చు... దుష్ట శక్తుల పీడ కూడా తొలగిపోతుంది...!

హిందూ మతంలో హోమానికి ఎంతో విశిష్టత ఉంది. హోమానికి మతపరమైన సంబంధమే కాదు.. శాస్త్రీయ పరంగా కూడా సంబంధం ఉంది. పురాణాల కాలం నుంచి నేటి ఆధునిక యుగం వరకు హోమాలు నిర్వహిస్తూ వస్తున్నారు. జాతకాలను నమ్మేవారు.. ప్రతికూల ప్రభావాలు తొలగిపోవాలని కోరుకునేవారంతా, సకాలంలో వర్షాలు కురవాలని హోమాలను నిర్వహిస్తుంటారు. హోమాలలో సుదర్శన హోమానికి ఎంతో ప్రత్యేకత ఉంది. ఈ సుదర్శన హోమం అనేది అగ్నితో కూడిన హిందూ ఆచారం. ఈ హోమంలో పాల్గొన్న వారికి ప్రతికూల ప్రభావం నుంచి విముక్తి లభించడమే కాదు.. శత్రువులపైనా విజయం సాధిస్తారని, దుష్ట శక్తుల పీడ నుంచి విరగడవుతుందని పండితులు చెబుతారు.

అంతేకాదు ఈ హోమం వల్ల మన శరీరం శుద్ధీకరణ జరిగి, శక్తిని, ఆరోగ్యాన్ని పునరుద్ధరించడంలో సహాయపడుతుంది. ఇది మన విజయాన్ని ప్రోత్సహిస్తుంది. ఈ సుదర్శన హోమం మూలం సుదర్శన చక్రానికి రుణపడి ఉంది. అమెజాన్ మొబైల్ ధమాకా ఎ ఇంతకు ముందెప్పుడూ లేనంత తగ్గింపు ధరలతో స్మార్ట్ ఫోన్లు!

పురాణాల ప్రకారం లోకానికి సంరక్షకుడైన విష్ణుమూర్తి చేతిలోని ప్రధాన మానసిక ఆయుధాలలో సుదర్శన చక్రం ఒకటి. లోకంలో ఎదురయ్యే ప్రతికూలతలను తన సుదర్శన చక్రంతో విష్ణువు ముక్కలు చేస్తాడని పెద్దలు చెబుతారు. హిందూ గ్రంథాల ప్రకారం, సుదర్శన చక్రం సూర్య భగవానుడి నుంచి ఉద్భవించింది. ఈ ఆయుధానికి 108 రంపం అంచులు ఉన్నాయని పురాణాల్లో పేర్కొనబడింది. అందుకే సుదర్శన చక్రాన్ని కోటి సూర్యప్రభల శక్తిని కలిగి ఉన్న శక్తింతమైన ఆయుధంగా పేర్కొంటారు.

**సుదర్శన హోమం ఎవరు చేయాలి?**

ఈ సుదర్శన హోమం పురుషులు, స్త్రీలు ఎవరైనా చేయొచ్చు.
ఈ హోమం వల్ల దుష్ట శక్తుల పీడ తొలగిపోతుంది.
బలమైన శత్రువులపై విజయం సాధించొచ్చు.
ఆరోగ్య సమస్యల నుంచి బయటపడొచ్చు.
'ఓం నమో భగవతే మహా సుదర్శనాయ దీప్త్రే జ్వాలాపరీతాయ సర్వదిగ్క్షోభనకారాయ బ్రాహ్మణేపర జ్యోతిషే హమ్ పహత్ స్వాహా

**సుదర్శన హోమం వల్ల కలిగే ప్రయోజనాలు..**

ఈ హోమం వల్ల ఐశ్వర్యం, శ్రేయస్సు పొందొచ్చు.
ఇది మనలోని హానికరమైన, విషపూరితమైన శక్తులను శుద్ధి చేయడంలో సహాయపడుతుంది. సుదర్శన హోమం చేయడం వల్ల మీరు కోరిన కోరికలన్నీ నెరవేరుతాయి. ఈ హోమం వల్ల దీర్ఘకాలిక సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది.

**సుదర్శన హోమం ఎప్పుడు, ఎక్కడ చేయాలి?**

ఈ సుదర్శన హోమాన్ని ఏకాదశి, ద్వాదశి, పూర్ణిమ రోజున చేయొచ్చు. వారంలోని ఏడు రోజులలో బుధవారం, శనివారాలలో చేయడం వల్ల సుదర్శన హోమం ప్రయోజనాలు పుష్కలంగా లభిస్తాయి. ఈ హోమాన్ని శ్రీ మహా విష్ణు దేవాలయంలో పూజారి ఆధ్వర్యంలో జరగాలి. ఒకవేళ మీ ఇంట్లో జరపాలంటే పండితులను సంప్రదించాలి.

**ఎలా చేయాలంటే..**

సుదర్శన మంత్ర జపం పఠనంతో ఈ హోమం ప్రారంభమవుతుంది.
సుదర్శనాయ నామంతో ప్రారంభమై నారాయణ కృపవ్యూహ తేజశ్చక్రాయ నామంతో ముగిసే సుదర్శన అష్టోత్తరం పారాయణ జరుగుతుంది.
హోమంలో పాల్గొన్న పూజారి మిమ్మల్ని ఆశీర్వదించడానికి దేవతల్ని పిలిచేందుకు సుదర్శన హోమ మహా సంకల్పాన్ని తీసుకుంటాడు.
పూజారి కుంభం, వరుణుడు, లక్ష్మీదేవి, నారాయణుడు, సుదర్శన దేవతలతో సహా అన్ని దేవతలను ఆవాహన చేసి షోడశోపచార ఆరాధన చేస్తారు.
ఆ తర్వాత 108 సార్లు ఆహుతితో చేసిన శ్రీ సుదర్శన షడక్షరితో హోమం ప్రారంభిస్తారు. అన్ని ఆహుతుల తర్వాత హోమం ముగింపు, పూర్ణాహుతి జరుగుతుంది. హోమంలోని భస్మాన్ని నుదుటిపైన ధరించడంతో హోమం ముగుస్తుంది.

**ఈ హోమానికి కావాల్సిన సామాగ్రి..**

సుదర్శన హోమానికి ప్రధానంగా కావాల్సింది సుదర్శన యంత్రం. దీన్ని సుదర్శన మంత్ర జపంతో పూజిస్తారు. హోమం కోసం వెన్న, మూలికలు, కొన్ని చెట్ల కర్రలతో సహా హోమ సామాగ్రి అవసరం. వీటిని శక్తివంతమైన మంత్రోచ్చారణలతో పాటు అగ్నిలో సమర్పించాలి. వీటితో పాటు సుదర్శన భగవానుడికి నైవేద్యాలలో పండ్లు, పువ్వులు, అగర్ బత్తీలు, నైవేద్యం ప్రసాదంగా పెట్టాలి. సుదర్శన యజమాని అయిన విష్ణువు పూజలో తులసి ఆకులు ఉండేలా చూసుకోవాలి. ఈ హోమానికి అయ్యే ఖర్చు అర్చకులు, ఇతర వస్తువులతో పాటు కలిపి మొత్తం రూ.10 వేల వరకు అవుతుంది. ఆయా ఆలయాలను బట్టి అదనపు రుసుం కూడా ఉండొచ్చు.



# అమరనాథ్ గుహల్లో ఇప్పటికీ వీడని మిస్టరీలెన్నో...!



**హిమ గిరుల్లో సంవత్సరంలో కేవలం రెండు మాసాలు మాత్రమే దర్శనమిచ్చే అమరనాథ హిమ లింగం సహజంగా వెలుస్తుందా.. అది సాక్షాత్ శివయ్య స్వరూపమేనా? కైలాస నాథుడు కొలువయ్యాడని నమ్మే అమరనాథ్ యాత్ర గురించి ఇప్పటికీ వీడని మిస్టరీలెన్నో ఉన్నాయి.. ఆ విశేషాలేంటో ఇప్పుడు తెలుసుకుందాం...**

హిందూ మతాన్ని విశ్వసించే వారంతా పరమేశ్వరుడిని ఎంతో భక్తి శ్రద్ధలతో పూజిస్తారు. శివయ్యను కొలిచే వారిలో ప్రతి ఒక్కరూ తమ జీవితంలో కనీసం ఒక్కసారైనా అమరనాథ్ యాత్ర చేయాలని.. జమ్మూ కాశ్మీర్ హిమాలయాల్లోని అమరనాథ్ గుహల్లో మంచు రూపంలో కొలువైన కైలాసనాథుడిని దర్శించుకోవాలని శివ భక్తులు తమ ప్రాణాలను పణంగా పెట్టి మరీ వెళ్తారు. ఈ నేపథ్యంలో ఏప్రిల్ 17వ తేదీ నుంచి రిజిస్ట్రేషన్లు ప్రారంభమయ్యాయి. అమరనాథ్ యాత్రకు వెళ్లాలనే ఆసక్తి ఉన్నవారు అమరనాథ్ బోర్డ్ అధికారిక వెబ్‌సైట్‌లో లేదా దేశవ్యాప్తంగా ఉండే పలు బ్యాంకు శాఖల్లో తగిన రుసుము చెల్లించి తమ వివరాలను నమోదు చేసుకోవాలి. దక్షిణ కాశ్మీర్‌లోని హిమాలయాల్లో 3,880 మీటర్ల ఎత్తులో ఉండే అమరనాథ్ క్షేత్రాన్ని దర్శించుకునేందుకు ఈ ఏడాది జులై 1వ తేదీ నుంచి యాత్ర ప్రారంభం కానుంది. ఆగస్టు 31వ తేదీన ఈ యాత్ర ముగియనుంది. అంటే మొత్తం 62 రోజుల పాటు ఈ అమరనాథ్ యాత్ర కొనసాగింది. ఇదిలా ఉండగా అమరనాథ్ యాత్ర గురించి ఇప్పటికీ అంతుచిక్కని రహస్యాలెన్నో అలానే ఉండిపోయాయి. ఎంత టెక్నాలజీ పెరిగినా.. వాటి గురించి తెలుసుకునేందుకు ఎంత ప్రయత్నించినా ఎవ్వరికీ సాధ్యపడలే. ఈ సందర్భంగా అమరనాథ్ యాత్ర గురించి కొన్ని ఆసక్తికరమైన విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం...

**అప్పటి పావురాలు ఇప్పటికీ సజీవంగా..**

హిందూ పురాణాల ప్రకారం, కైలాసనాథుడు అమరనాథ్ గుహలోనే పార్వతీ దేవికి 'అమరత్వం' మంత్రాన్ని వివరించాడు. పరమేశ్వరుడు పార్వతీదేవికి అమరత్వం గురించి వివరించే సమయంలో ఆ గుహలో రెండు పావురాలు కూడా ఆ మంత్రాన్ని విన్నాయి. అందుకే ఈ జంట పావురాలు ఇప్పటికీ అదే గుహలో సజీవంగా ఉన్నాయి. శివయ్య చెప్పే 'అమరత్వం' రహస్యం విన్న వారికి మరణం అనేది ఎప్పటికీ సంభవించదు. పరమేశ్వరుడు మూడో కన్ను తెరవడం వల్ల ఏర్పడిన అగ్ని వల్ల ఈ గుహ ఏర్పడిందని పురాణాల ద్వారా తెలుస్తోంది. ఇక్కడ ఉండే శివలింగం సహజంగానే పెరుగుతుంది. అందుకే ఈ లింగాన్ని 'స్వయంభూ లింగం' అని అంటారు. పరమేశ్వరుడు భూమి, నీరు, గాలి, నిప్పు, ఆకాశం అనే పంచ భూతాలను ఇక్కడే వదిలిపెట్టారని, అందుకే ఈ ప్రాంతాన్ని 'పంచతరణి' అని కూడా పిలుస్తారని స్థల పురాణంలో ప్రస్తావించబడింది. పరమశివుడు అమరనాథ్ గుహలో జలరూపంలో దర్శనమిస్తాడని భక్తులు నమ్ముతారు. ఈ హిమ లింగాన్ని దర్శించుకునేందుకు ప్రతి సంవత్సరం వేలాది మంది భక్తులు విచ్చేస్తారు.

**ఇప్పటికీ మిస్టరీనే..**

అమరనాథ్ గుహకు చేరుకునే ఆరు కిలోమీటర్ల దూరంలో ఐదు ప్రాంతాలను పంచభూతాల పేర్లతో పిలుస్తారు. అమరనాథ్ వద్ద ప్రవేశించే పంచ(ఐదు) నదులు... శివయ్య జటాజూటం నుంచి ప్రవహించాయని నమ్ముతారు. అమరనాథ్ గుహలోని శివ లింగం దగ్గర నుంచి ఎప్పుడూ నీరు ప్రవహిస్తూనే ఉంటుంది. ఈ నీరు ఎక్కడి నుంచి ప్రారంభమవుతుంది... ఎలా వస్తుందనేది ఇప్పటికీ మిస్టరీగానే మిగిలిపోయింది. ఈ అమరనాథ్ గుహ సుమారు 5 వేల సంవ్సరాల కంటే పురాతనమైనది.

**ఎలా చేరుకోవాలంటే..**

అమరనాథ్ గుహ సాగర మట్టానికి సుమారు 3,800 మీటర్ల ఎత్తులో ఉంటుంది. జమ్మూ నగరానికి 178 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. రైలు లేదా బస్సుల్లో వచ్చేవారు జమ్మూలో దిగి బస్సు లేదా క్యాబ్ ద్వారా 373 కిలోమీటర్ల దూరంలో ఉన్న బల్తాల్ లేదా 260 కిలోమీటర్ల దూరంలో ఉన్న పహల్గామ్‌కు చేరుకోవాలి. బల్తాల్ నుంచి అమరనాథ్ చేరుకునేందుకు ఒకట్రెండు రోజులు ట్రెక్కింగ్ చేయాల్సి ఉంటుంది. పహల్గామ్ వెళ్లాలంటే దాదాపు 36 నుంచి 48 కిలోమీటర్ల వరకు ట్రెక్కింగ్ చేయాలి. ఈ మార్గంలో ట్రెక్కింగుకు సుమారు 3 నుంచి 5 రోజుల సమయం పడుతుంది.

# అక్కడ కొలువైన అమ్మవారికి శిరస్సు ఉండదు.. ఎందుకో తెలుసా...

**సాధారణంగా మనం ఏ గుడికి వెళ్లినా దేవుడి విగ్రహాలు దర్శనమిస్తుంటాయి. ఆ విగ్రహానికి శిరస్సు నుంచి పాదాల వరకు పూర్తి రూపం కనిపిస్తుంది. కానీ విశాఖ జిల్లాలోని ఆ గుడిలో మాత్రం అమ్మవారికి శిరస్సు ఉండదు.. ఇంతకీ అక్కడ అమ్మవారికి శిరస్సు ఎందుకు ఉండదు.. అందుకు గల కారణాలేంటో ఇప్పుడు తెలుసుకుందాం... మనలో ఎవరైనా గుడికి వెళ్తే ఎవరైనా కొబ్బరికాయ కొట్టడం, పండ్లను, పువ్వులను, చీరలను, పట్టు బట్టలను, నైవేద్యాల వంటి వాటిని సమర్పించడం చూస్తూ ఉంటాం. అలాగే ప్రతి ఆలయంలోనూ విగ్రహానికి శిరస్సు నుంచి పాదాల వరకు పూర్తి రూపం ఉంటుంది. కానీ ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖ జిల్లాలో మాత్రం కొలువైన అమ్మవారి విగ్రహానికి శిరస్సు అనేదే ఉండదు. ఆ స్థానంలో ఓంకారం అనే రూపంలో దర్శనమిస్తుంది. విచిత్రం ఏంటంటే.. ఈ ఆలయంలో కొలువైన అమ్మవారి పాదాల దగ్గర శిరస్సు ఉంటుంది.**

ఈ అమ్మవారికి కేవలం బిందెడు పసుపు నీళ్లను సమర్పించుకుంటే చాలు.. భక్తుల కోరికలన్నీ తీర్చేస్తుందని చాలా మంది నమ్ముతారు. ఈ సందర్భంగా అంతటి విశిష్టత ఉన్న శ్రీ ఎరుకుమాంబ ఆలయం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎక్కడుంది.. ఈ అమ్మవారి ప్రత్యేకతలేంటి.. ఇక్కడ అమ్మవారి శిరస్సు ఎందుకని పాదాల దగ్గర ఉంటుంది.. ఈ అమ్మవారికి పసుపు నీళ్లను మాత్రమే ఎందుకు సమర్పిస్తారనే పూర్తి విశేషాలను ఇప్పుడు తెలుసుకుందాం...


హిందూ పురాణాల ప్రకారం, అమ్మలగన్న అమ్మ ఆది పరాశక్తిగా పరిగణిస్తారు. అమ్మవారికి అనేక రూపాలున్నాయి. అమ్మవారు ఒక్కో గ్రామంలో ఒక్కో రూపంలో కొలువై ఉంటారు. అంతేకాదు అమ్మవారు కొన్ని ప్రాంతాల్లో స్వయంభువుగా వెలిసి భక్తుల కోరికలను తీరుస్తూ మనకు దర్శన భాగ్యం కలిగిస్తారు. అలాంటి అమ్మవారిలో ఒకరే విశాఖపట్నం జిల్లా అక్కయ్యపాలెం సమీపంలోని దొండపర్తిలో వెలసిన శ్రీ ఎరుకుమాంబ అమ్మవారు. ఈ అమ్మవారు మూడో శతాబ్దంలో వెలిసినట్లు పెద్దలు చెబుతారు. కేవలం విశాఖ వాసులకే కాకుండా ఉత్తరాంధ్రలోనే ఈ అమ్మవారిని సత్యం చెప్పే తల్లిగా శ్రీ ఎరుకుమాంబను కొలుస్తారు.

**మే నెలలో పుట్టిన వ్యక్తులు మొండిగా ఉంటారా?**

**వీరి లక్షణాలు ఎంత విభిన్నంగా ఉంటాయో చూడండి...**

**గౌరీ స్వరూపంగా..**

ఇక్కడ కొలువై ఉన్న అమ్మవారి వెనుక భాగంలో శ్రీ చక్రం ఉందని భక్తులు చెబుతారు. ఈ అమ్మవారిని గౌరీ స్వరూపంగా భావిస్తారు. ఒకప్పుడు రైల్వేస్టేషన్ పక్కనే ఉన్న వైర్‌లెస్ కాలనీలో ఎరుకుమాంబ అమ్మవారు పూజలందుకునే వారని స్థానికులు చెబుతున్నారు. అయితే రైల్వేస్టేషన్ నిర్మాణ సమయంలో ఆ గ్రామాన్ని వదిలి అందరూ వెళ్లిపోయారు. ఆ సమయంలో అమ్మవారిని గ్రామస్తులందరూ అక్కడే వదిలేసి వచ్చారు. అయితే భక్తులు ఎక్కడ ఉంటారో.. తాను అక్కడే ఉంటానని అమ్మవారికి కొందరికి కలలో కనిపించి చెప్పారని స్థానికులు చెబుతుంటారు.



**శిరస్సు ఎందుకు ఉండదంటే..**

స్థానికులు తెలిపిన వివరాలు, స్థల పురాణం ప్రకారం.. గౌరీ స్వరూపమైన ఈ అమ్మవారి విగ్రహాన్ని ఎద్దులబండి మీద ఉంచి తీసుకొస్తున్నప్పుడు.. అది ఆగిన చోట అమ్మవారికి ఆలయం కట్టాలని అప్పటి పెద్దలు నిర్ణయించుకున్నారట. ఆ సమయంలోనే అమ్మవారి విగ్రహం నుంచి శిరస్సు వేరు పడిందట. అలా వేరు పడిన శిరస్సు అతికించేందుకు ప్రయత్నించినా అస్సలు సాధ్యపడలేదట. ఆ సమయంలో భక్తులు అమ్మవారిని వేడుకొంటుండగా.. తన కాళ్ల దగ్గరే శిరస్సు పెట్టి.. కంఠం దగ్గర పసుపు నీళ్లు పోస్తే చాలు చల్లని దీవెనలు అందిస్తానని ఎరుకుమాంబ అమ్మవారు భక్తులకు చెప్పారట. అప్పటి నుంచి ఆ గుడికి వెళ్లిన ప్రతి ఒక్కరూ బిందెడు నీళ్లను సమర్పించుకుంటూ తమ మొక్కులు తీర్చుకుంటున్నారు.

కలియుగంలో ప్రజల సంక్షేమాన్ని కోరుతూ వెలసిన దేవతల్లో ఎరుకుమాంబ ఒకరు. ఈ అమ్మవారికి బుధవారం రోజున పవిత్రమైన పసుపు నీళ్లను ఎవరైతే సమర్పిస్తారో.. వారి కోరిన కోరికలన్నీ కచ్చితంగా తీరుతాయని నమ్ముతారు. అందుకే ఉత్తరాంధ్రతో పాటు ఇతర ప్రాంతాల నుంచి కూడా ఇక్కడ కొలువై ఉన్న అమ్మవారికి స్నానోత్సవ వేడుకలలో హాజరై అమ్మవారి ఆశీస్సులు పొందుతారు. అంతేకాదు వివాహ సమస్యలతో ఇబ్బంది పడే వారు కళ్యాణ యోగం పొందుతారని చాలా మంది నమ్ముతారు.

# గుడిలో తీర్థం ఎలా తీసుకోవాలి...

**తీర్థాన్ని తీసుకునేటప్పుడు ఎలాంటి నియమాలను పాటించాలంటే... తీర్థం తీసుకునే పద్ధతులు..**
**తీర్థాన్ని తీసుకున్నాక తలకు చేత్తో రాయకండి.. తీర్థం తీసుకునే వేళ ఈ తప్పులు చేయకండి..**



హిందూ మత విశ్వాసాల ప్రకారం, భగవంతుడిని ఆరాధించడం పూర్తయిన తర్వాత తీర్థం తీసుకోవడాన్ని పుణ్య కార్యంగా భావిస్తారు. అందుకే ఏ గుడికి వెళ్లినా ప్రతి ఒక్కరూ పండితుల నుంచి పవిత్ర జలాన్నీ స్వీకరిస్తారు. ఈ తీర్థాన్ని హస్త గోకర్ణ ముద్ర వేసి తీసుకుంటూ ఉంటారు. ఈ ముద్రలో బోటనవేలు చూపుడువేలిని నియంత్రిస్తుంది. చివరి మూడు వేళ్లు మాత్రమే ముందుకు సాగుతాయి. ఈ ముద్రలో భక్తులందరూ భగవంతుని పవిత్ర జలాన్ని తీసుకుని నోటిలో వేసుకోవాలి. తీర్థం తీసుకునేటప్పుడు కొద్దిగానే తీసుకోవాలి. ఈ సందర్భంగా తీర్థాన్ని ఇలాగే ఎందుకు తీసుకోవాలి.. ఆలయంలో తీర్థం తీసుకునే విధానాలు.. తీర్థానికి ఉన్న ప్రాముఖ్యతలేంటో ఇప్పుడు తెలుసుకుందాం...

**తీర్థాన్ని ఎన్నిసార్లు తీసుకోవాలి..**

హిందూ గ్రంథాల ప్రకారం, ఇంట్లో అయినా, ఆలయంలో అయినా పూజ చేసిన తర్వాతే తీర్థాన్ని తీసుకోవాలి. ఇంట్లో అన్నం తినే అవకాశం లేనివారు మూడుసార్లు తీర్థం చేసుకోవాలి. అదే గుడికి వెళ్లినప్పుడు ఒకసారి మాత్రమే తీర్థాన్ని తీసుకోవాలి. ఏకాదశి రోజున ఉపవాసం ఉండే భక్తులందరూ, ఉపవాసం తర్వాతి రోజు సూర్యోదయం వేళ మరోసారి తీర్థం తీసుకోవాలి. అప్పుడే మీ ఉపవాసం ముగింపును సూచిస్తుంది. మీ ఇంట్లో సత్యనారాయణ వ్రతం జరుగుతున్న సమయంలో, ఉదయం పూజ చేసిన వెంటనే పవిత్ర జలాన్ని తీసుకోరాదు. అయితే మహాపూజ లేదా శ్రాద్ధం తర్వాత, సత్యనారాయణ కథ వినడానికి ముందు తీర్థ జలాన్ని తీసుకోవాలి. తీర్థాలలో నాలుగు రకాలుంటాయి. అందులో మొదటి జల తీర్థం.. రెండోది కషాయ తీర్థం.. మూడోది పంచామృత తీర్థం, నాలుగో పానక తీర్థం.. వీటితో పాటు తులసి తీర్థం, బిల్వ తీర్థం, పచ్చకర్పూర తీర్థాలను ప్రత్యేక సందర్భాల్లో పంచుతారు. వీటిని సేవించడం వల్ల మానసిక ప్రశాంతత ఏర్పడుతుంది. జల తీర్థం తీసుకుంటే అకస్మాత్తుగా మరణం సంభవించకుండా, అనారోగ్య సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. అంతేకాదు సకల పాపాలన్నీ తొలగిపోతాయి. మీ వ్యక్తిగత జీవితంలో శుభ ఫలితాలొస్తాయి. కషాయ తీర్థాన్ని ఎక్కువగా రాత్రి పూజ పూజ చేసిన తర్వాత భక్తులకు పంచుతారు. ఈ తీర్థాన్ని స్వీకరించిన వారికి ఆరోగ్య పరంగా ఎలాంటి సమస్యలు ఉండవు. పంచామృత అభిషేకం చేసిన తీర్థం స్వీకరించడం వల్ల మనం చేసే ప్రయత్నాలన్నీ విజయవంతంగా పూర్తవుతాయి. చివరగా పానక తీర్థం స్వీకరించడం వల్ల అన్ని రంగాల్లో విజయం సాధిస్తారు. ఈ తీర్థాన్ని నరసింహ స్వామి ఆలయాల్లో ఎక్కువగా పంచుతారు.

మనలో చాలా మంది కుడి చేత్తో తీర్థం తీసుకున్న వెంటనే.. ఆ చేతిని తలపై రాసుకుంటూ ఉంటారు. అయితే అలా ఎట్టి పరిస్థితుల్లో చేయకూడదు. ఎందుకంటే తలపై బ్రహ్మదేవుడు ఉంటాడు. మన ఎంగిలి చేతిని బ్రహ్మకు అర్పించిన వారవుతాం. అలాగే తీర్థం తాగేటప్పుడు శబ్దం రాకుండా చూసుకోవాలి.

సత్యమేవ జయతే





# నూటొక్క సొరంగాల అద్భుతం

ఒకవైపు నల్లమల కొండల అందాలు.. ఇంకోవైపు ఆహ్లాదకరమైన వాతావరణం. ఈ పైపై అందాలను సవాలు చేస్తూ వెలిసిన భారీ బిలం. అందులోనే ఆలయాలు. అందులోనే కోనేరులు. అంతుచిక్కని రహస్యాలు. గుంటూరు జిల్లా పిడుగురాళ్ల సమీపంలో ఉన్న గుత్తికొండ బిలం విశేషాలివి.గుత్తికొండ బిలం ప్రకృతి అదుతేం. 101 సొరంగాలతో ఉంటుంది. ఇవి యుగాల కిందట ఏర్పడినవని చెబుతారు. వీటిలో నూటొక్క కొలనులు ఉన్నాయంటారు. గుర్తించినవి మాత్రం ఆరేడే! చీకటి గుహలో ఉన్నా.. కొలనుల్లోని నీరు స్వఛరేగా ఉండటం విశేషం. కొలను అడుగు భాగం కనిపించేంత పారదర్శకంగా నీళ్లుంటాయి. చీకటి మల్లయ్య స్వామి గుడి బిలంలోనే ఉంటుంది. కొలనులో స్నానం ఆచరించి మల్లయ్యస్వామిని దర్శించుకుంటారు భక్తులు. ఆధ్యాత్మిక యాత్ర మాత్రమే కాదు ఇది. విచిత్రమైన బిలం.. అందులో సొరంగాలు.. పర్యాటకులను ఆశ్చర్యపరుస్తాయి. కొన్ని సొరంగాలు శ్రీశైలం, అమరావతి, తిరుపతి, అహోబిలం, చేజర్లకు దారితీస్తాయని చెబుతారు. శాలివాహన రాజుల కాలంలో గుత్తికొండ బిలం బాగా వెలుగులోకి వచ్చింది. ఈ క్షేత్రాన్ని దక్షిణకాశీగా పిలిచేవారు. కొండపై అమ్మవారి ఆలయంతో పాటు భరతమాత గుడి ఉంది. పల్నాటి యుద్ధం తర్వాత బ్రహ్మనాయుడు ఈ బిలంలోనే తపస్సు చేసి దేవుడిలో ఐక్యమయ్యాడని స్థానిక కథనం. బిలంలోని ఓ సొరంగానికి బ్రహ్మనాయుడి పేరు పెట్టారు. ఆషాఢ మాసంలో వచ్చే తొలి ఏకాదశి, శివరాత్రి సందరరేగా గుత్తికొండకు భక్తులు భారీగా తరలి వస్తారు.

చేరుకునేదిలా..

గుంటూరు నుంచి పిడుగురాళ్లకు వెళ్లాలి. అక్కడి నుంచి జానపాడు, జూలకల్లు మీదుగా గుత్తికొండ బిలం (20 కి.మీ.) చేరుకోవాలి.

# సముద్రమట్టం.. సమాన ప్రాంతం



చుట్టూ సముద్రం.. కనుచూపు మేర నీరు.. మేఘాలను తాకే అలలు.. అందమైన ద్వీపం. ఇన్ని ఆనందాల నడుమ కొన్ని అనివార్యాలు కూడా ఉంటాయి. కిరిబటి సముద్ర తీర ప్రాంతంలో ఉన్న ఒక పట్టణం. పసిఫిక్ మహా సముద్రానికి మధ్యలో 33 సముద్ర దీవులు, పగడపు దిబ్బలు కలిగిన అదుతే దీవి.ఆకాశం నుంచి మొదలు నేలపై ఉన్న సముద్రపు నీళ్లు కూడా నీలిరంగు వర?ంలో ఉంటాయి. మధ్యన ఆకుపచ్చ అందాలతో చెట్లు ఏదో పెయింటింగ్ వేసినంత అదుతేంగా దర్శనమిస్తాయి. 2100 నుంచి ఈ ప్రాంతంలో మనుషుల సంచరిస్తున్నాయి. ఇక్కడ ప్రాణుల మనుగడ సాగుతుందని తెలుస్తుంది. సముద్రపు అంచున గోడలా ఉన్న ఈ నగరం సముద్ర అలల తాకిడికి శిథిలావస్థకు చేరుకున్నది. దాంతో అక్కడ నివాసం ఉండే జనాలు వివిధ ప్రాంతాలకు వలస వెళ్లిపోయారు. ఇప్పుడు అక్కడ చూడడానికి ఏమీ లేకున్నా బాగుంటుంది. ప్రకృతి విపత్తుల వల్ల ఆ ప్రాంతం అంతా జలమయం అయి ఛిన్నాభిన్నం అయిపోయింది. అక్కడ ప్రజల శ్రమ ఫలితంగా ఆ ప్రాంతం మళ్లీ పూర్వ స్థితికి వచ్చింది. ప్రపంచంలో సూర్యుణి? మొదట ఇక్కడి వాళ్లు మాత్రమే చూడగలరు. కిరిబటి ప్రపంచంలోనే ఒక వింతైన సముద్ర దీవి. ఇప్పుడా ప్రాంతం అంతా టువాలుగా మారిపోయింది. అక్కడి ప్రభుత్వం ప్రజలకు ధైర్యాన్నిస్తూ పర్యాటకాన్ని, ఉపాధిని పెంచుతున్నది. న్యూజిలాండ్, ఆస్ట్రేలియా వంటి దేశాలతో కలిసి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నది. ఇవన్నీ పక్కన పెడితే ఈ ప్రాంతం సముద్ర మట్టానికి సమానంగా ఉంటుంది.


# పశ్చిమ కనుమల్లో ఆకుపచ్చ స్వర్గం

అడవి.. మానవ మూలాల్ని మరిచి పోకుండా దాచుకున్న మార్మిక ప్రపంచం. అందులోకి అడుగు పెడితే.. మానవుల నుంచి మనుషులుగా మారాక.. మరిచిపోయిన ఆ ఆదిమ బంధం మళ్లీ గుర్తుకొస్తుంది. కేరళలోని వయనాడ్‌లో నాలుగు రోజులు అరణ్యవాసం చేస్తే.. ఆ అద్భుత అనుభవం మన సొంతమవుతుంది. అడవుల్లోని ఆకుపచ్చ పరవశం, ప్రకృతి సౌందర్యం, జల గలగలలు, పక్షుల కిలకిలలు.. మలబార్ రుచులు.. మైమరపిస్తాయి. పర్యాటక ప్రియుల కోసం.. వయనాడ్ టూరిజం ఆర్గనైజేషన్ ఏటా మాన్‌సూన్ కార్నివాల్ స్ప్లాష్‌ను నిర్వహిస్తోంది. 'ఆంధ్రజ్యోతి'తో పాటు పలు పత్రికల ప్రతినిధులను అందుకు ఆహ్వానించింది. ఈ బృందం వయనాడ్ ప్రాంతంలోని పలు పర్యాటక ప్రదేశాలను తిలకించింది.. నగరంలో బతుకుతుంటే అడవిలో బతుకుతున్నట్లే ఉంటుంది. అదే, నిజమైన అడవిలోకి వెళితే మనలోకి మనం ప్రయాణించిన అనుభూతి కలుగుతుంది. రెండు చోట్లా మనిషి ఏకాకే..! కిక్కిరిసిన జనారణ్యంలోని ఒంటరితనానికీ, ఆకుపచ్చ అరణ్యంలోని ఏకాంతానికీ – బతకడానికీ, జీవించడానికీ ఉన్నంత వ్యత్యాసం కనిపిస్తుంది. ఒకటి.. మనల్ని మనకు కాకుండా చేస్తే, మరొకటి.. మనల్ని మనకు మళ్లీ తిరిగి అప్పగిస్తుంది. అడవి.. ఒక అరోమా థెరపీ! మానసిక ఒత్తిళ్లను కడిగేసి.. కొత్త జీవశక్తిని నింపే ప్రకృతి చికిత్స. ఉత్తర కేరళలోని పశ్చిమ కనుమల్లో పరుచుకున్న ఆకుపచ్చ స్వర్గం 'వయనాడ్' అడవుల్లో విహరించినప్పుడు కలిగిన మధురానుభూతి ఇది. తిరువనంతపురం, అలప్పీ, కొట్టాయం, ఎర్నాకుళం వంటి దక్షిణ కేరళ ప్రాంతాలకు తెలుగువాళ్లు ఎక్కువగా వెళుతుంటారు కానీ, ఉత్తర కేరళను తక్కువ మందే సందర్శిస్తుంటారు. కర్ణాటక, తమిళనాడులకు దగ్గరగా ఉంటుంది కాబట్టి.. ఆ రాష్ట్రాలకు పర్యాటకుల తాకిడి ఎక్కువ. వయనాడ్, కోజికోడ్, మలప్పురం వంటివన్నీ ఉత్తర భాగంలోని పర్యటక ప్రదేశాలు. వీటిలో వయనాడ్ ఎంతో ప్రత్యేకమైనది. ఎటుచూసినా దట్టమైన అడవులు, కొండలు, లోయలు, నదులు, జలపాతాలు, వన్యప్రాణులు, కాఫీ, తేయాకు, మసాలా దినుసుల తోటలు, వక్క చెట్లు, ఆయుర్వేద పంచకర్మ చికిత్స కేంద్రాలు, విలాసవంతమైన రిసార్టులు.. కనువిందు చేస్తాయి. కోజికోడ్ నుంచి 76 కి.మీ. వెళితే.. ఈ ప్రాంతం వస్తుంది. కాలికట్ ఎయిర్‌పోర్టు నుంచి మూడున్నర గంటలు ప్రయాణిస్తే.. ఇక్కడికి చేరుకోవచ్చు. వయనాడ్ పర్వతాలు తమిళనాడులోని మధుమలై, కర్ణాటకలోని బందీపూర్‌ల మీదుగా విస్తరించాయి. మైసూర్, కూర్గ్, ఊటి, బెంగళూరులకు వెళ్లినప్పుడు.. వయనాడ్‌ను సందర్శించవచ్చు.


**యడక్కల్ కేవ్..** ప్రపంచ వారసత్వ సంపదల్లో ఒకటి. వయనాడ్ జిల్లాలోని కల్‌పెట్టా నుంచి పాతిక కిలోమీటర్ల దూరం. సముద్ర మట్టానికి 1200 మీటర్ల ఎత్తులో ఉంటుందీ గుహ. కొండ మీద నాలుగు పెద్ద గుండ్లతో గూడులా ఏర్పడిన ప్రకృతి మాయాజాలం. క్రీ.పూ.ఆరువేల ఏళ్ల క్రితం గిరిజనులకు ఆవాసంగా ఉండేదని చరిత్రకారులు చెబుతున్నారు. గుహ లోపలున్న రాళ్లపై చెక్కిన కుడ్యచిత్రాలు ఇప్పటికీ చెక్కుచెదరలేదు. జంతువులు, పక్షులు, చక్రాల బండ్లు, అంకెలు, అక్షరాలను రాళ్లపై పొదిగారు. తలపై కిరీటం పెట్టుకున్న ఆదివాసీ నాయకుడి చిత్రం ఉంది. ఈ గుహను 1890లో మలబార్ జిల్లాలో పనిచేసిన పోలీసు అధికారి ఎఫ్.ఫాసెట్ కనుక్కున్నారు. అప్పట్లో ఆయన ఇండియన్ యాంటిక్వరీ అనే జర్నల్‌లో పరిశోధనాత్మక కథనం రాయడంతో వెలుగులోకి వచ్చింది. పర్వతారోహకులు, చరిత్ర ఔత్సాహికులకు ఎంతో నచ్చే ప్రదేశం ఇది. అయితే గుహపైకి చేరుకోవాలంటే కాస్త ప్రయాస పడాలి. గుహపైకి వెళ్లిన తరువాత కింద కనిపించే కొండలు, పచ్చదనం మన అలసటను మాయం చేస్తాయి.


**వైతిరి..** ఇదొక పట్టణం. కొండలు, అడవులు, జలపాతాలు, రిసార్టులకు పెట్టింది పేరు. వైతిరి నుంచి మూడు కిలోమీటర్లు వెళితే.. పోకొట్ అనే నాచురల్ లేక్‌కు చేరుకోవచ్చు. ప్రశాంతమైన వాతావరణం ఉంటుందిక్కడ. బోటు ఎక్కి సరస్సులో విహరించవచ్చు. సమీపంలోని ఆక్వేరియంలో రకరకాల చేపలు చూడ ముచ్చటగా ఉంటాయి. పిల్లలు ఆడుకోవడానికి ప్రత్యేక పార్క్ కూడా ఉంది. ఇక్కడి నుంచి సోచిపారా జలపాతానికీ చేరుకోవచ్చు. వైతిరి విలేజ్ స్టార్ హోటల్‌లో విడిది చేస్తే.. చుట్టుపక్కలున్న ప్రదేశాలన్నీ చుట్టేయొచ్చు. మూడు కిలోమీటర్ల నుంచి వంద కిలోమీటర్ల పరిధిలో కనీసం ఇరవై పర్యటక ప్రదేశాలను చూడొచ్చు. వైతిరి పట్టణం వయనాడ్ పర్యటనకు కేంద్రబిందువు.

**బాణాసుర డ్యామ్...** వయనాడ్ జిల్లాలోని కల్‌పెట్టాకు 21 కి.మీ. దూరంలోని బాణాసుర డ్యామ్‌కు అనేక ప్రత్యేకతలు ఉన్నాయి. దీన్ని 1979లో కబినీ నది మీద నిర్మించారు. కేరళను పాలించిన మహాబలి కొడుకు బాణాసుర పేరునే డ్యామ్‌కు పెట్టారు. పచ్చని కొండల మధ్యన చీలిన పాయల్లో ఒదిగి ఉంటుందీ డ్యామ్. మట్టితో కట్టిన అతి పెద్ద డ్యామ్ ఇదే. ఆసియాలో రెండోది. డ్యామ్‌ను తిలకించిన తరువాత శ్రీ అయ్యప్ప మందిర్, శ్రీ నాథ్ మందిర్, నిరూర్ శివ మందిర్ వంటి ఆలయాలను దర్శించవచ్చు. కల్‌పెట్టా మీదుగా వెళ్లే వాళ్లు.. ఎనిమిది కిలోమీటర్ల దూరంలోని చెంబ్రాపీక్‌కు కూడా వెళ్లొచ్చు. మెప్పడి పట్టణం నుంచి వెళితే చాలా దగ్గర. వయనాడ్ జిల్లాలోనే అత్యంత ఎత్తయిన ప్రదేశం చెంబ్రా. సముద్ర మట్టానికి సుమారు 2,100 మీటర్ల ఎత్తులో ఉంటుంది. పర్వతారోహకులు ఉత్సాహంతో వస్తుంటారిక్కడికి. మెప్పడికి సమీపంలోని మరొక పర్యాటక ప్రదేశం.. సోచిపార జలపాతం. మూడు పాయలుగా అలరించే జలపాతం పర్యాటక అనుభూతిని రెట్టింపు చేస్తుంది.



# మలంగి.. మనసాగదండి! వారాంతంలో..





తెలంగాణకు దక్షిణాన ఉన్న నల్లమల అడవులు ఎంతటి అందమైనవో.. ఉత్తరాన విస్తరించిన కెరమెరి కొండలూ అంతే సుందరమైనవి. ఆదిలాబాద్–కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాల్లో విస్తరించిన గిరులు నిండా తరులతో అలరిస్తాయి. ఈ గుట్టల్లో ఓ భాగం మలంగి గిరులు. ఆసిఫాబాద్ జిల్లా జైనూరు మండల పరిధిలో విస్తరించి ఉన్న మలంగి కొండలు.. పచ్చదనంతో, నీటి చెలమలతో వేసవిలోనూ వ'సంతసాన్ని' కలిగిస్తాయి.

మలంగి లోయ గిరిజనుల ఆధ్యాత్మిక కేంద్రం. దశాబ్దాల కిందట ఫూలాజీ బాబా ఏళ్లకేళ్లు తపస్సు చేసిన ప్రాంతమిది. బాబా సిద్ధి పొందిన ప్రదేశానికి నేటికీ భక్తులు వస్తుంటారు. పట్నాపూర్ నుంచి మలంగి వరకు లోయమార్గంలో సాగే నాలుగు కిలోమీటర్ల ప్రయాణం ఓ అద్భుతం. రెండు గుట్టలు ఎక్కి దిగడంతో కలిగే అలసట.. అక్కడక్కడా తారసపడే జలపాతాలను చూడటంతో మాయం అవుతుంది. అందమైన నాలుగు జలపాతాలు 10 నుంచి 15 అడుగుల ఎత్తు నుంచి దూకుతూ చేసే నాట్యం నయన మనోహరంగా ఉంటుంది. ఈ కొండల నడుమ నేలంతా ఈనిందా అన్నట్టుగా పచ్చని పంటలు కనిపిస్తాయి.కాశీకుండం..లోయలో నడవలేని వాళ్లు రోడ్డు మార్గంలో మలంగి క్షేత్రానికి చేరుకోవచ్చు. దారంతా ఎగుడు దిగుడులతో ఉన్నా.. కొండల మధ్య పాములా వంకర్లు తిరుగుతూ గమ్యానికి దారితీస్తుంది. ఈ మార్గంలోనే పలకరిస్తుంది మలంగి వాగు. మండు వేసవిలోనూ నిండుగా ప్రవహిస్తూ ఆశ్చర్యం కలిగిస్తుంది. వాగుపై ఉన్న మడుగు జలక్రీడలకు వేదికగా నిలుస్తుంది.

అక్కడక్కడా ఉండే ద్వీపాలపై ఫూలాజీ బాబాకు సంబంధించిన పవిత్ర స్థలాలు దర్శనమిస్తాయి. ఇక్కడికి సమీపంలోనే బాబా ప్రార్థనా మందిరం ఉంటుంది. ఇంకాస్త ముందుకు వెళ్తే పట్నాపూర్ నుంచి వచ్చే కాలినడక మార్గం కలిసే చోటు వస్తుంది. ఇక్కడ వాగు మలుపును గంగా సంగమ స్థలంగా భావిస్తారు గిరిజనులు. సమీపంలో ఉండే కుండాన్ని కాశీకుండంగా భావించి పవిత్ర స్నానాలు ఆచరిస్తారు. తర్పణాలు విడుస్తుంటారు. భక్తితో బాబాను ఆరాధిస్తూనే.. ప్రకృతిలోని ప్రశాంతతను ఆస్వాదిస్తారు. మధురమైన జ్ఞాపకాలతో తిరుగు ప్రయాణం అవుతారు.

పట్నాపూర్ మలంగి క్షేత్రం దర్శించడానికి హైదరాబాద్ నుంచి ఆదిలాబాద్ వెళ్లే మార్గంలో ప్రయాణించి గుడిహత్నూరుకు చేరుకోవాలి. అక్కడి నుంచి ఉట్నూరు (38 కి.మీ) వెళ్లి.. హస్నాపూర్ మీదుగా పట్నాపూర్ (25 కి.మీ.) చేరుకోవచ్చు. బస్సులు, ప్రైవేట్ వాహనాలు అందుబాటులో ఉంటాయి. బాబా ఆశ్రమం నుంచి మలంగి క్షేత్ర పరిసరాలన్నీ చుట్టి రావొచ్చు. బాబా జయంతికి..ఫూలాజీ బాబా తపస్సు ఆచరించిన ప్రాంతం కావడంతో.. మలంగి లోయను పవిత్రంగా భావిస్తారు గిరిజనులు. మలంగి వాగు ఆవలి ఒడ్డున బాబా తపస్సిద్ధి పొందిన ప్రదేశం ఉంటుంది. ఏటా బాబా జయంతి (ఆగస్టు 30), గురు పౌర్ణమి, మహాశివరాత్రి సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు ఇక్కడికి తరలి వస్తారు.

## కొత్తగా: కునుకులో

# కదలిక లేదిక



దూర ప్రయాణాల్లో కునుకమ్మ ఇట్టే దరి చేరుతుంది. అలా నిద్రలోకి జారుకోగానే.. తల పక్కకు ఒరుగుతుంది.. చప్పున మెలకువ వచ్చేస్తుంది. పోనీ కాసేపు భుజం వాలుద్దామనుకుంటే.. పక్కసీట్లో అపరిచితుడు కన్నెర్ర చేస్తుంటాడు. ఆ సీట్లో స్నేహితుడున్నా.. ఇంట్లోవాళ్లున్నా.. కస్సుబుస్సులు తప్పవు. ప్రయాణం పూర్తయ్యే సరికి చాలీచాలని నిద్రతో తలపట్టేసినట్టు అవుతుంది. ఈ సమస్యకు పరిష్కారం హెడ్‌రెస్ట్ కవర్. కారులో, బస్సులో, విమానంలో దీన్ని వాడుకోవచ్చు. సీటుకు దీనిని అమర్చి అందులో తల దూర్చితే సరి. తల ఏ పక్కకు ఒరిగినా.. పట్టు జారకుండా చేస్తుంది. దీంతో ఏ కదలిక లేకుండా కునుకు తీసేయొచ్చు. కళ్లపై వెలుతురు పడకుండా కవర్ చేసుకోవచ్చు కూడా. ఆన్‌లైన్ మార్కెట్‌లో ఇవి దొరుకుతున్నాయి. ధర రూ.500 నుంచి మొదలవుతోంది.

# వీనాధరి అనే ఒక యువతి కథ

**పట్టువదలని విక్రమార్కుడు చెట్టు వద్దకు తిరిగి వెళ్లి, చెట్టుపైనుంచి శవాన్ని దించి భుజాన వేసుకుని, ఎప్పటిలాగే మౌనంగా శ్మశానం కేసి నడవ సాగాడు. అప్పుడు శవంలోని బేతాళుడు, "రాజా, చేపట్టిన కార్యం సాధించి తీరాలన్న పట్టుదలతో, అర్ధరాత్రి వేల ఈ స్మశానంలో నువ్వు పడుతున్న శ్రమ చూస్తుంటే, నాకు నిన్ను గురించి ఒక శంక కలుగుతున్నది. అదేమంటే - అసలు నువ్వు సాధించదలచిన కార్యం ఏమిటి? అది నీ శక్తి సామర్థ్యాలకు, ప్రతిభకు, కీర్తి ప్రతిష్ఠలు తెచ్చేదా? లేక నలుగురిలో నిన్ను అవమానమూ, అపహాస్యాలపాలు చేసేదా? ఎందుకంటే, ఎవరూ తమ స్థాయికి మించిన పనులకు పూసుకోరాదని అనుభవజ్ఞులు చెబుతుంటారు. వారి మాటల్లోని వాస్తవాన్ని నిరూపించేందుకు ఉదాహరణగా, వీనాధరి అనే ఒక యువతి కథ చెబుతాను, శ్రమ తెలియకుండా, విను," అంటూ ఇలా చెప్పా సాగాడు.**



చంద్రశిలా రాజ్యలో రాజయ్యా అనే పేదరైతు ఉండేవాడు. అతడి భార్య కామాక్షి. వాళ్లకు చాలా కాలం గడిచేక, ఒక ఆడపిల్ల పుట్టింది. ఆ శిశువును చూసి అందరూ అద్భుతం చెందారు. ఆ శిశువు కనుముక్కు తీరుతోపాటు శరీరం మేలిని బంగారంతో తులతూగేలా వుంది. అటువంటి అందాలరాశి తన కుమార్తె అయినందుకు రాజయ్య సంతోషించి, ఆమెకు వీణాధరి అని పేరు పెట్టుకున్నాడు.

లా నెలలు, సంవత్సరాలూ గడిచి పోతూ, వీణాధరి పెరిగి పెద్దదవుతున్న కొద్దీ, ఆమె సౌందర్యం మరింత వికసించ సాగింది. అమ్మలక్కలు ఆమెతో, "నీ అద్భుత సౌందర్యం చూసి, ఏ రాజకుమారుడో నిన్ను వివాహమాడుతాడు!" అని హాస్యమాడుతూ వుండేవారు.

ఈ విధంగా వీణాధరి మనస్సులో తన వంటి అందగత్తెకు సరిజోడు ఏ రాజకుమారుడో తప్ప సామాన్యుడు కాదనే అభిప్రాయం బలంగా ముద్రపడిపోయింది.

రాజయ్య మిత్రుడు చంద్రయ్యకు సివుడనే కొడుకున్నాడు. వీణాధరి పుట్టినప్పతినించి చద్రయ్య, రాజయ్యతో, "నీ కూతుర్ని నా కోడలుగా చేసుకుంటాను!" అంటూ ఉండేవాడు.

వీణాధరి, శివుడు యుక్తివయస్కులయ్యారు. ఒకనాడు, వీనాధరితో, "వీణా! నా మనసులోని మాట చెబుతున్నాను. నువ్వంటే నాకు ప్రాణం. నువ్వు ఒప్పుకుంటే మన పల్లి జరిగేలా చేస్తాను," అన్నాడు. అందుకు వెంటనే వీణాధరి, " నిన్ను పెల్లాడాలన్న కోరిక నాకేమాత్రం లేదు." అన్నది.

ఆ మాటకు శివుడు నొచ్చుకుని, "ఇందులో బలవంతం ఏమి లేదు. నేను మాత్రం నిన్ను తప్ప ఎవ్వరిని పెళ్ళాడను." అన్నాడు.

ఆ జవాబుకు వీణాధరి మౌనంగా ఊరుకున్నది. తనవంటి సామాన్యురాలు రాకుమారుడిని వివాహమాడి రాణివాసం చేయడానికి అసాధారణమైన సౌందర్యమే కాక, మంచి వేషభాషలు, నడవడిక కూడా అవసరం అని, ఆమె ఆలోచించింది.

ఇందుకుగాను, కొంత కాలం మహారాణికి పరిచారికగా వుంది, అనుభవం గడించడం అవసరం అనుకుంది.

వీణాధరి స్నేహితురాలిన పద్మదీపిక అనే యువతి, మహారాణి చంద్రావతి వద్ద పరిచారికగా పనిచేస్తున్నది. ఆమె ద్వారా, వీణాధరి మాహారాణి వద్ద పరిచారికగా ఆశ్రయం సంపాదించింది.

2ఒక సారి మహారాణి వద్దకు ఒక చిత్రకారుడు వచ్చి, "మహారాణి! నేనొక చిర్తపటం తయారుచేసి, తమకు కానుకగా తెచ్చాను" అన్నాడు

వీణాధరి ఆ చిత్రపటాన్ని అందుకుని, మహారాణికి ఇచ్చింది.

ఆ చిత్రపటంలో అస్తమిస్తున్న సూర్యుడు అద్భుతంగా చిత్రిన్చాబడ్డాడు. ఆ చిత్రంలోని రంగులు మేలవిమ్పుకు ముగ్దురాలైన చంద్రావతి, చిత్రకారుడికి వేయి వరహాలు బహుమతిగా ఇచ్చింది. తర్వాత ఆమె వీనాధరిని దగ్గరికి పిలిచి, "ఎలా వుంది చిత్రపటం?" అని అడిగింది.



అందుకు వీణాధరి, "రోజు చూసే సూర్యుడే గదా! అందులో విసేశామేమున్నది. ఏమైనా, దీనికి వేయి వరహాల బహుమతి చాలా ఎక్కువనుకుంటాను." అని జవాబిచ్చింది.

ఆ మాటకు మహారాణి నవ్వి, "వీణా, భగవంతుడు నీకు అందమైన రూపం ఇచ్చాదేగాని, కళాహృదయం ఇవ్వలేదు. సరే ఇచ్చే బహుమానం మా స్థాయికి తగినట్లున్దాలన్న సంగతి నువ్వేరగావా?" అన్నది.

ఒక రోజు మహారాణి, మహారాజూ తమ మందిరంలో కూర్చుని వుండగా, వీణాధరి వింజామర వీస్తున్నది. అప్పుడు ఒక గూఢచారి అక్కడికి వచ్చి, "మహారాజా! వైదేహిరాజు మన రాజ్యంపై దాడి చేయడానికి సైన్యాన్ని సమాయుత్త పరిచాడు. ఆది ఏ క్షణాన అయినా జరగవచ్చు" అని చెప్పి వెళ్ళిపోయాడు.

యుద్ధవార్త వినగానే వీణాధరి భయంతో పంపిస్తూ, వింజామార వీచడం మరిచిపోయింది.

మహారాణి మాత్రం నిశ్చలంగా ఏదో ఆలోచిస్తూ ఉండిపోయింది.

మహారాజు, ఆమెతో, "శక్తిసింహుడు దాడి చేయవచ్చు గాని, అది అకస్మాత్తుగా మాత్రం కాదు. అతడు దాటవలసిన స్వర్ణముఖి నడీ తీరాన మన సైన్యం తగు జాగ్రత్తలోనే వుంది!" అని వీణాధరి కేసి తల తిప్పి చూసి, "అంతః పురంలోని వాళ్ళే యుద్ధవార్త విని ఇంతగా భయపడిపోతే, ఇక సామాన్యులు మాటేమిటి? ధైర్యంగా వుండడం నేర్చుకో." అన్నాడు.

ఒక నాడు రాణి చంద్రావతి వనవిహారానికి బయలుదేరింది. ఆమెతో పాటు పరిచారికలందరూ బయలుదేరారు. అయితే, వీణాధరి మాత్రం శిరోవేదన నెపం పెట్టి తప్పించుకున్నది. అందుకు కారణం - మహారాణి లేనప్పుడు, ఆమె నగలు అలంకరించుకుని, అద్దంలో చూసుకోవాలన్న కోరిక, వీనాదరికి చాలా కాలంగా వున్నది.

మహారాణి వనవిహారానికి వెళ్ళగానే వీణాధరి, ఆమె పట్టువస్త్రాలు, నగలు ధరించి, అద్దం ముంది నిలబడింది.

అంతలో ఒక యువకుడు, అక్కడికి వచ్చాడు. అతడు వీణాధరి సౌందర్యానికి అబ్బురపాటు చెంది, "సుందరీ! ఎవరు నువ్వు?" అని ప్రశ్నించాడు.

సాధారణమైన దుస్తులు ధరించివున్న, ఆ యువకుణ్ణి చూసి వీణాధరి, అతణ్ణి ఆటపట్టిన్చాలనుకుని, "నేను శక్తిపురి రాజ్య యువరాణిని. ఈ రాజ్యం మహారాణి ఆహ్వానం పంపగా విందుకు వచ్చాను" అన్నది హుందాగా. అందుకు యువకుడు, "నేను రాజ్యం యువరాజు విజయదీపుడిని. విద్యాభ్యాసం ముగించుకుని, ఇప్పుడే గురుకులం నుంచి వస్తున్నాను. నీ సౌందర్యం నన్ను దిగ్భ్రాంతుదిని చేసింది. నీకు సమ్మతమైతే, పెద్దల అంగీకారంతో మన వివాహము జరిగేలా చూస్తాను," అన్నాడు.

# మిత్ర లాభం

ఒకరోజు కాకి, ఎలుక, తాబేలు ఆడుకుంటూ ఉండగా.. అక్కడికి ఓ లేడి పరుగున వచ్చింది. దాన్ని చూసి ఎలుక కలుగులోకి, తాబేలు చెరువులోకి, కాకి చెట్టుపైకి వెళ్ళిపోయాయి. ప్రమాదం లేదని నిర్ధారించుకున్నాక తిరిగి వచ్చాయి. 'నువ్వు ఎవరివి? ఇక్కడికి ఎందుకొచ్చావు?' అంటూ ఆ లేడిని అడిగింది మంథరుడు అనే పేరు కలిగిన ఆ తాబేలు. 'నా పేరు చిత్రాంగుడు. నన్నొక వేటగాడు తరిమితే ఇలా వచ్చాను.' అని చెప్పి, తననూ బృందంలో చేర్చుకోమని అడిగింది. లేడి సాధు స్వభావి కాబట్టి దాని స్నేహం ఒప్పుకో



తగ్గదేనంటూ.. 'మాలో ఒకడిగా ఇక్కడే ఉండవచ్చు' అని అంగీకరించింది తాబేలు.

అప్పటి నుంచీ ఆ నలుగురూ స్నేహితులుగా ఉండసాగారు. ఓనాడు బయటికి వెళ్ళిన చిత్రాంగుడు తిరిగి రాలేదు. మంథరుడు ఆందోళన పడసాగాడు. కాకి చిత్రాంగుడి జాడ కోసం వెతుకుతూ వెళ్ళింది. దానికి ఓ చోట వేటగాడి వలలో చిక్కుకున్న లేడి కనిపించింది. ఆ లేడి కాకితో 'ఈ వేటగాడు రాకముందే నేను బయట పడాలి. నువ్వు త్వరగా వెళ్ళి ఎలుకను తీసుకురా. తను ఈ వలను కొరికి నన్ను విడిపించగలదు' అంది. కాకి వెంటనే ఎగిరివెళ్ళి మిగతా మిత్రులతో ఈ సంగతి చెప్పింది. ఎలుకను తీసుకొని వచ్చింది. ఆ ఎలుక చకచకా ఆ వలని ముక్కలుగా కొరికేసింది. చిత్రాంగుడు వల నుండి బయటపడ్డాడు. ముగ్గురూ కలిసి తామున్న చోటికి బయల్దేరి వస్తుండగా, ఎలుక ఆ లేడిని 'నువ్వెంతో తెలివైన వాడివి. ఆపదలో ఎలా చిక్కుకున్నావు?' అని అడిగింది. 'తెలివైనవాడైనా తెలివి తక్కువ వాడైనా ఎప్పుడు ఏ కర్మ అనుభవించాలో అది అనుభవించక తప్పదు. కానీ సమయానికి మీరు వచ్చి రక్షించారు. మీలాంటి స్నేహితులు ఉండటం నా అదృష్టం' అని చెప్పింది లేడి.

# తెలివి గల కుందేలు, సింహం కథ

ఒక అడవిలో బలమైన సింహం మృగరాజు ఉండేది. దాని ఇష్టం వొచ్చినట్టు వేటాడుతూ జంతువుల్ని తినసాగింది. ఆకలి తో సంబంధం లేకుండా వినోదానికి కూడా వేటాడి, జంతువుల్ని పెద్ద ఎత్తున తినేస్తోంది. జంతువులు ఇది భరించలేక వాటిలో అవే బాగా చర్చించుకుని, అవన్నీ కలిసి కట్టుగా వొచ్చి సింహాన్ని కలిసాయి. "ఏమిటి మూకుమ్మడిగా వొచ్చారు?" గర్జించింది సింహం.

"ఏమీ లేదు మహారాజా ! మీతో ఒక విషయం విన్నవించుకుందామని వచ్చాము. మా సంగతి మీకు తెలిసిందే కదా, మీకు ఎప్పటికైనా ఆహారం కావాల్సిన వాళ్ళం. మీ వేట ప్రతినిత్యం మమ్మల్ని భయభ్రాంతుల్ని చేస్తోంది. అందుకని, మేము ఒక నిర్ణయానికి వొచ్చాము. రోజుకొకరుగా మాలో మే మే మీ ముందుకి వొస్తాము. మీరు వేటాడక్కర్లేదు. ఒక్కరిని తిని తృప్తిపడండి. అనవసరంగా ఎక్కువ జంతువుల్ని చంపకుండా."

ఏమనుకుందో గానీ, సింహం ఈ ఒప్పందానికి సరేనంది. "కానీ ఎప్పుడైనా జంతువుని పంపించక పోతే, నేను మీ అందరిని చంపేస్తాను !" అని బెదిరించింది.

ఒకరోజు కుందేలు వొంతు వొచ్చింది. కుందేలు వలవల ఏడ్చింది. ఎలాగైనా చావు తప్పదు, తెలివిగా ఆలోచించి ఈ ప్రమాదం అందరికీ తప్పిస్తే ఎంత బాగుంటుంది, అని ఆలోచిస్తూ నెమ్మదిగా నడక మొదలెట్టింది. అనుకోకుండా కుందేలు ఒక బావి లోకి తొంగి చూసింది. దాని ప్రతిబింబం నీటిలో కనిపించింది. దాన్ని చూస్తుండగా ఒక మంచి ఉపాయం తట్టింది.

కావాలని అక్కడా ఇక్కడా కూర్చుంటూ, ఆలస్యంగా సింహం గుహని చేరింది. అప్పటికే ఆకలితో నక నక లాడుతున్న సింహం కోపంగా, "నువ్వా? నా ఆకలికి నువ్వేమి సరిపోతావ్? పైగా ఇంత ఆలశ్యమా?" అంటూ గర్జించింది. "రాజా! నాతప్పేమీ లేదు ఇందులో. మీ ఆహారంగా నాలుగు కుందేలని పంపించారు మా వాళ్ళు కానీ దారిలో మరో సింహం ఎదురుపడి ,నేనే ఈ అడవికి మృగరాజుని . మరొకళ్ళు ఉండడానికి వీలు లేదని గట్టిగా అదిలించింది. ఎలాగో నేను తప్పించుకుని , మీ దగ్గరికి వొచ్చాను."

అసలే ఆకలితో మండిపోతున్న సింహం గర్జిస్తూ, "ఈ వనంలో నాకు పోటీయా? ఎవరది? ముందు వాడ్ని చంపి గానీ శాంతించను పదా! వాడు ఎక్కడ దాక్కున్నాడో చూపించు, వాడిని నాశనం చేస్తా," అంటూ బయల్దేరింది. "చిత్తం మహా రాజా! ఆ సింహం ఒక కోట లో ఉంది. దయచేయండి నా తో. ఈ రోజు వాడికి మీ చేతిలో చావు తప్పదు ," అన్నట్టు ముందు వేగంగా నడుస్తూ, ఒక బావి దగ్గిర ఆగి, అందులోకి చూడమని సైగ చేసింది.

అది గట్టిగా గర్జిస్తూ నీటిలో తన నీడని చూసి, తన శత్రువే అనుకుని, ఒక్క దూకులో బావి లో పడి, మునిగి చచ్చిపోయింది. ఆ రోజునించీ సింహం బెడద అందరికీ తప్పినందుకు కుందేలు ని ఎంతో అభినందించాయి జంతువులన్నీ.

**నీతి: ఈ తెలివితో అపాయాన్ని తప్పించుకోవచ్చు .**

